RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 10 సంచిక : 263 బుధవారం 23 - 04 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## టేకాఫ్ సమయంలో విమానంలో మంటలు..



- ప్రమాద సమయంలో విమానంలో దాదాపు 294 మంది ఉన్నట్లు తెలుస్తోంది.
- ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలూ కాకుండా అంతా సురక్షితంగా బయటకొచ్చారు.
- డెల్టా బృందాలు మా కస్టమర్లను వీలైనంత త్వరగా వారి తుది గమ్యస్థానానికి చేరుస్తాయని ఎయిర్‌లైన్స్ వెల్లడించింది.

# హైదరాబాద్ మెట్రో రైలుకు బెట్టింగ్ యాప్స్ సెగ..

- హైదరాబాద్ మెట్రో రైళ్లలో బెట్టింగ్ యాప్స్ ప్రచారం ఆరోపణలు
- హైకోర్టులో మెట్రో సంస్థపై ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు
- న్యాయవాది నాగూర్‌బాబు పిటిషన్
- ప్రతివాదులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఈడీలను చేర్చిన న్యాయవాది



అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ల సెగ తాజాగా హైదరాబాద్ మెట్రో రైలు సంస్థను కూడా తాకింది. మెట్రో రైళ్లలోనూ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన ప్రచారాలు నిర్వహించారంటూ ఆరోపిస్తూ తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. న్యాయవాది నాగూర్‌బాబు ఈ పిల్‌ను దాఖలు చేశారు. ప్రజా రవాణా వ్యవస్థగా అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన మెట్రో రైలు సంస్థ, చట్టవిరుద్ధమైన బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించడంపై చర్యలు తీసుకోవాలని పిటిషనర్ న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. ఈ వ్యాజ్యంలో కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), డీజీపీ, హైదరాబాద్ మెట్రో రైలు మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) సహా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)ని కూడా ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం, తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది. బెట్టింగ్ యాప్‌ల బారిన పడి తెలుగు రాష్ట్రాల్లో ఎంతో మంది యువత ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో ఈ వ్యవహారం తీవ్రత సంతరించుకుంది. ఇప్పటికే ఈ కేసులో భాగంగా పలువురు సినీ ప్రముఖులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌లు, యూట్యూబర్‌లపై పోలీసులు కేసులు నమోదు చేసి, కొందరికి నోటీసులు జారీ చేయగా, మరికొందరిని విచారించిన విషయం తెలిసిందే. తాజాగా మెట్రో రైలు సంస్థపై పిల్ దాఖలు కావడం గమనార్హం.

మిగతా..2లో

## వైఎస్సార్సీపీ ఆత్మవిమర్శ చేసుకోవాలి



- టీడీపీ ప్రభుత్వంలో ఏ అధికారి ఇబ్బంది పడలేదు
- తప్పుడు పనులు చేయడం వల్ల అధికారులు ఇబ్బంది పడుతున్నారన్న హోంమంత్రి
- అడ్డగోలుగా నిబంధనలు ఉల్లంఘిస్తే ఎవరైనా పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం
- తెలుగుదేశం ప్రభుత్వం తప్పుచేయలేదనడానికి ఇదే నిదర్శనమని వ్యాఖ్యానించారు.

## అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత పర్యటన



- ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు వాణిజ్యం, రక్షణపై దృష్టి
- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పంద చర్చల విధివిధానాలు ఖరారు
- జైపూర్‌లో వాన్స్ ప్రసంగం
- ఇరుదేశాల వృద్ధికి ట్రంప్ ప్రాధాన్యత ఇస్తున్నారని వెల్లడి

## జమ్ముకశ్మీర్‌లో

# పర్యటకులపై ఉగ్రదాడి

## ముగ్గురు మృతి- పలువురికి గాయాలు

- జమ్ముకశ్మీర్‌లో పర్యటకులపై కాల్పులకు తెగబడిన ఉగ్రవాదులు
- గాయపడ్డ వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు ప్రకటించారు.
- జమ్ముకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ ఈ దాడిని ఖండించారు.
- భవిష్యత్తులో దాడులను నివారించడానికి చర్యలు తీసుకోవాలి.



జమ్ముకశ్మీర్ : జమ్ముకశ్మీర్ అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్‌లో పర్యటకులపై ఉగ్రవాదులు కాల్పులకు పాల్పడటం వల్ల ముగ్గురు మృతి చెందారు. పలువురు గాయపడ్డారు.

మిగతా..2లో

## జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడిపై

# ప్రధాని మోదీ ఆరా..

## అమిత్‌షాకు కీలక ఆదేశాలు..



జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులు దొంగ దెబ్బ తీశారు. ప్రముఖ టూరిస్ట్ స్పాట్ పహల్‌గామ్‌లో పర్యాటకులను టార్గెట్ చేస్తూ కాల్పులు జరిపారు.

మిగతా..2లో

- గాయపడ్డ వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు.
- దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
- సౌదీ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు ఫోన్ చేశారు.
- ఖండించడానికి కూడా మాటలు సరిపోవటం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# అసైన్డ్ భూములను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

- సంవత్సరాల తరబడి లక్షలలో పేరుకుపోయిన భూ సమస్యలకు పరిష్కారం
- ప్రజల చెంతకు ప్రభుత్వం... భూ భారతి తో సమస్యలకు పరిష్కారం...
- పైలట్ ప్రాజెక్ట్ గా మండలానికి ఒక గ్రామం ఎంపిక...
- భూమికి భద్రత కల్పించనున్న భూ భారతి
- శిథిలావస్థలకు చేరుకున్న తహసిల్దార్ కార్యాలయాల నివేదికలు ఇవ్వండి
- ప్రజా ప్రతినిధుల కోరిక మేరకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లు
- వలిగొండ లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 22 :** ప్రభుత్వ అసైన్డ్ భూములను ఆక్రమించిన వారు ఎవరైనా విడిచి పెట్టేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.మంగళవారం వలిగొండ మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఆవరణలో, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూ భారతి(ఆర్ ఓ ఆర్)చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షత వహించగా, ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లు పాల్గొన్నారు. ముఖ్య అతిథి గా మంత్రి శ్రీనివాసరెడ్డి పాల్గొని.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వర్గస్థులైన రోమన్ క్యాథలిక్ మత గురువు పోప్ ఫ్రాన్సిస్ కు నివాళులు అర్పించారు. తదనంతరం భూ భారతి కరపత్రాలను ఆవిష్కరించారు.సభ ప్రాంగణానికి ముందు గా భూభారతి (ఆర్ ఓ ఆర్ )చట్టంపై, కలెక్టర్ హనుమంతరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేసి ,చట్టంలోని ప్రతి ఒక్క అంశాన్ని సమగ్రంగా వివరించారు.సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, కబ్జాకు గురైన ప్రభుత్వ రెవెన్యూ ,ఫారెస్ట్ , భూదాన్, వక్ఫ్, దేవాదాయ భూములపై పోర్టల్ ద్వారా ఫిర్యాదులు అందించ వచ్చని ,ఆక్రమించిన వారు ఎవరైనా విడిచి పెట్టే ప్రసక్తి లేదని కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు.ఎన్నో ఏళ్లుగా లక్షలలో పేరుకుపోయిన భూ సమస్యలకు పరిష్కారం లభించనున్నదని మంత్రి వెల్లడించారు.భూ భారతి చట్టాన్ని పటిష్టంగా అమలు పరిచేందుకు తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ మినహాయించ గా మిగిలిన 32 జిల్లాలలో 4 జిల్లాలను పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసామని, ఆయా జిల్లాలలో జిల్లాకు ఒక మండలము ఎంపిక చేసి భూ భారతి (రికార్డ్స్ ఆఫ్ రైట్స్) చట్టం అమలు చేస్తున్నామన్నారు.2025, మే 1వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా మిగతా 28 జిల్లాలోనూ జిల్లాకు ఒక మండలము ఎంపిక చేసి భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు పరుస్తామన్నారు.గతంలో సాదా బైనామా ధరణిలో అవకాశం లేకపోవడంతో కోర్ట్ కూడా ఏమీ చేయలేక పోయిందని అన్నారు. ధరణి క్రింద స్వీకరించిన పరిష్కారం కాని 9.26 లక్షల దరఖాస్తులను భూభారతి లో పరిష్కరిస్తామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేదలకు 10 లక్షల వరకు వైద్య సదుపాయాలు, 200 వాట్స్ ఉచిత విద్యుత్, 500 రూ లకే వంటగ్యాస్ సిలిండర్, ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం తో పాటు 6 వేల కోట్లు వెచ్చించి ధనికులతో సమానంగా నిరుపేదలు కూడా సన్నబియ్యం తో కడుపునిండా భోజనం చేయాలని గొప్ప ఉద్దేశ్యం తో సన్నాలు పండించిన రైతులకు బోనస్ గా 500 రూ.లు బోనస్ ఇవ్వడం జరిగిందన్నారు. రైతును రాజు చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. శిథిలావస్థకు చేరుకున్న తహశీల్దార్ కార్యాలయాల నివేదిక ఇవ్వాలన్నారు. అలాగే ప్రజాప్రతినిధులు కోరిక మేరకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తానన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ...ధరణి లో అప్పీల్ వ్యవస్థ లేదని, నేరుగా కోర్ట్ కు మాత్రమే వెళ్ళవలసి వచ్చేదన్నారు. భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని, చట్టం అమలు పరిచేందుకు తహసీల్దార్ లు రెవెన్యూ సిబ్బందితో గ్రామాలకు వస్తారని, దరఖాస్తు స్వీకరించడమే కాకుండా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారని, లేని పక్షంలో ఆర్డీఓ కు అప్పీల్ చేసుకోవచ్చునని, అప్పటికీ పరిష్కారం కాకపోతే కలెక్టర్ ను కలవాల్సి ఉంటుందన్నారు. సమస్య జటిలం అయితే ఆపై ట్రిబ్యునల్ పరిష్కరిస్తుందన్నారు. ఇకపై భూముల సర్వే నెంబర్లు నమోదు చేయడమే కాకుండా, సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయించి మ్యాపుల తో సహా భూ రికార్డులలో నమోదు చేస్తూ, కంప్యూటరీకరణ చేస్తామని,భూ భద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్రపరుస్తామన్నారు. భూ సమస్యలు ఇకపై ఉండవన్నారు.అనంతరం మంత్రికి శాలువా లను కప్పి చిత్రపటాలను అందించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ)వీరారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆవేజ్ చిస్తీ, భువనగిరి, వలిగొండ మార్కెట్ చైర్మన్ లు రేఖ బాబురావు, బీమా నాయక్, ఆర్డీఓ లు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మూడేళ్లలో అధికారంలోకి వచ్చి చర్యలు తీసుకుంటామన్న కేటీఆర్

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన మహిళలు బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల నిర్వహణకు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, లగచర్ల భూసేకరణ వివాదంలో మహిళలపై పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు. బాధ్యులైన పోలీసు అధికారులను వెంటనే విధుల్లోంచి తొలగించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై తాము జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్సీ), జాతీయ మహిళా కమిషన్‌లను ఆశ్రయించినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వ వైఖరిని, పోలీసుల తీరును ఎన్‌హెచ్ఆర్సీ తీవ్రంగా తప్పుబట్టిందని కేటీఆర్ గుర్తు చేశారు. మానవ హక్కుల కమిషన్ నివేదిక తర్వాత అయినా రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోని పక్షంలో సుప్రీం కోర్టును ఆశ్రయిస్తామని అన్నారు. ఎన్‌హెచ్ఆర్సీ సూచించిన విధంగా ఆరు వారాల్లోగా చర్యలు తీసుకోకుంటే రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి పాత్ర ఉందని భావించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. లగచర్లలో భూసేకరణపై హైకోర్టు స్టే విధించినప్పటికీ భూసేకరణ ప్రక్రియ కొనసాగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కేటీఆర్ అన్నారు. దీనిని వెంటనే నిలిపివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## టేకాఫ్ సమయంలో విమానంలో మంటలు.

అమెరికాలో విమాన ప్రయాణికులకు పెను ప్రామదం తప్పింది. ఓర్లాండో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో డెల్టా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానంలో అకస్మాత్తుగా అగ్నిప్రమాదం సంభవించింది. అప్రమత్తమైన అధికారులు సకాలంలో స్పందించారు. విమానంలోని ప్రయాణికులను అత్యవసర స్లైడ్‌ల సాయంతో బయటకు తీసుకొచ్చారు. ప్రమాద సమయంలో విమానంలో దాదాపు 294 మంది ఉన్నట్లు తెలుస్తోంది. వారంతా ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. డెల్టా ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఫ్లైట్ 1213, సోమవారం ఉదయం 11:15 గంటల సమయంలో ఓర్లాండో ఎయిర్‌పోర్ట్ నుంచి హార్ట్స్‌ఫీల్డ్-జాక్సన్ అట్లాంటా అంతర్జాతీయ విమానాశ్రయానికి బయల్దేరింది. 282 మంది ప్రయాణికులు, 10 మంది విమాన సిబ్బంది, ఇద్దరు పైలట్లతో విమానం టేకాఫ్ కోసం రన్‌వేపై సిద్ధంగా ఉంది. కాసేపట్లో టేకాఫ్ అవుతుంది అనగా విమానం ఇంజిన్ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన అధికారులు ఎమర్జెన్సీ స్లైడ్స్ నుంచి ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలూ కాకుండా అంతా సురక్షితంగా బయటకొచ్చారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. తమ ప్రయాణీకులు తమకు ఎంతగానో సహకరించారని.. ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నామని ఎయిర్‌లైన్స్ అధికారులు చెప్పారు. అంతేకాదు ప్రయాణీకులకు ఎదురైన ఈ అనుభవానికి క్షమాపణలు కోరుతున్నామని తెలిపారు. ప్రయాణీకుల భద్రత కంటే తమకు మరేమీ ముఖ్యం కాదని.. డెల్టా బృందాలు మా కస్టమర్లను వీలైనంత త్వరగా వారి తుది గమ్యస్థానానికి చేరుస్తాయని ఎయిర్‌లైన్స్ వెల్లడించింది. మంటల్లో చిక్కుకున్న విమానాన్ని పరిశీలిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడిపై ప్రధాని మోదీ ఆరా.. అమిత్‌షాకు కీలక ఆదేశాలు..

ఉగ్రవాదుల కాల్పుల్లో ఐదుగురు చనిపోగా 10 మందికి పైగా గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. సంఘటనా స్థలానికి భారీగా భద్రతా బలగాలు చేరుకుని.. కూంబింగ్ నిర్వహిస్తున్నాయి..

### అమిత్ షాకు ప్రధాని మోదీ ఫోన్..

ఈ ఘటనపై కేంద్రం సీరియస్ అయ్యింది. సౌదీ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు ఫోన్ చేశారు. ఉగ్రదాడిపై ఆరా తీశారు. దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అమిత్‌షాను పహల్‌గామ్‌కు వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ ఉగ్రదాడి ఘటనపై హోంశాఖ అత్యున్నత స్థాయి సమీక్ష సమావేశానికి పిలుపునిచ్చింది..

### ఒమర్ అబ్దుల్లా ఆగ్రహం..

పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఖండించారు. దాడికి పాల్పడిన నేరస్థులు.. క్రూరులు.. అంటూ పేర్కొన్నారు. ఖండించడానికి కూడా మాటలు సరిపోవంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. కాల్పులు జరిపిన ఉగ్రవాదుల కోసం ఆ ప్రాంతాన్ని భద్రతా బలగాలు జల్లెడపడుతున్నాయి. పహల్‌గామ్‌లో అమర్‌నాథ్ యాత్రికుల బేస్ క్యాంప్ ఉంటుంది. ఇప్పటికే అమర్‌నాథ్ యాత్ర కోసం రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యింది. ఇదే సమయంలో ఉగ్రవాదులు కాల్పులు జరపడం తీవ్ర కలకలం రేపింది. ఉగ్రవాదుల కాల్పుల్లో గాయపడ్డ ఓ మహిళా టూరిస్ట్ సమాచారం ఇవ్వడంతో కాల్పుల ఘటన గురించి అధికారులకు సమాచారం అందింది. ఉగ్రవాదుల కాల్పుల్లో పర్యాటకులతో పాటు స్థానికులకు కూడా గాయాలైనట్టు తెలుస్తోంది,. జమ్ముకశ్మీర్ లోని కొన్ని ప్రాంతాల్లో అసలు ఉగ్రవాదుల జాడ ఉండదు.. పహల్‌గామ్ కూడా అందులో ఒకటి.. ఇక్కడికి దేశ విదేశాల నుంచి టూరిస్టులు తరలివస్తుంటారు.. మార్చిలో భారీగా మంచు కురియడంతో ఆ ప్రాంతానికి భారీగా టూరిస్టులు తరలివచ్చారు. ట్రెక్కింగ్ వెళ్లిన టూరిస్టులను టార్గెట్ చేస్తూ ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ముగ్గురు ఉగ్రవాదులు కాల్పులు జరిపినట్టు ప్రత్యక్షసాక్షులు వెల్లడించారు. ఈ దాడి వెనుక లష్కర్ ఉగ్రవాదుల హస్తమున్నట్టు అనుమానిస్తున్నారు. బైసరీన్ వ్యాలీని చూసేందుకు వచ్చిన వాళ్లను టెర్రరిస్టులు టార్గెట్ చేశారు. ఏడుగురు ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్టు తెలుస్తోంది. ఉగ్రవాదుల కాల్పుల్లో గుజరాత్ , మహారాష్ట్ర , కర్నాటక , తమిళనాడు, ఒడిశాకు చెందిన పర్యాటకులకు గాయాలయ్యాయి.

## 'మీరు అందించిన సాయం చూస్తుంటే గుండె బరువెక్కుతోంది'..

హైదరాబాద్ : బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం లగచర్ల మహిళలు విరాళం ప్రకటించారు. మంగళవారం ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసి రూ.లక్ష అందించారు. విరాళం చూసి గుండెనిండా సంతోషంగా అనిపించిందని కేటీఆర్ ఎమోషనల్ అయ్యారు. కష్టాల్లో ఉన్నప్పుడు అండగా ఉన్న బీఆర్ఎస్‌కు.. ఉడతాభక్తిగా లగచర్ల గిరిజన మహిళలు సహాయం చేశారని అన్నారు. లగచర్ల గిరిజనులను పోలీసుల చేత ప్రభుత్వం ఎంతో హింసించిందని అన్నారు. ఆ ఘటనను ఎవరు మర్చిపోయినా.. బీఆర్ఎస్ మర్చిపోదని.. అధికారంలోకి వచ్చిన వెంటనే బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

### : ఆ జిల్లాలకు బిగ్ రెయిన్ అలర్ట్

మరోవైపు, బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం నేపథ్యంలో ఈనెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలకేంద్రంలో నిర్వహించ తలపెట్టిన రజతోత్సవ సభకు సర్వం సిద్ధం చేస్తోంది. సభ నిర్వహణకు మరో ఐదు రోజుల సమయం మాత్రమే ఉండడంతో ఏర్పాట్లలో ఆ పార్టీ అధినాయకత్వం బిజీబిజీగా ఉంది. బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయాక నిర్వహిస్తున్న తొలి బహిరంగ సభ కావడంతో ఇటు పార్టీ శ్రేణులతో పాటు అటు ప్రజానీకంలోనూ ఆసక్తి నెలకొంది. స్థాయి వ్యక్తితోనే నాకు పోటీ.. కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు ఈ సభను బీఆర్ఎస్ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. స్వయంగా పార్టీ అధినేత కేసీఆరే సభా ఏర్పాట్లను పర్యవేక్షిస్తుండటం గమనార్హం. సభా స్థలి ఎంపిక, వాహనాల కూర్పు, జన సమీకరణ విధానం ఇలా అన్నింటిపై కేసీఆర్ ఆలోచనలు ఇమిడి ఉన్నట్లుగా పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ సభకు లక్షలాదిగా జనాలను తరలించాలనే లక్ష్యంతో ఆ పార్టీ నాయకత్వం పావులు కదుపుతోంది.

## మోదీ పర్యటనకు భారీ ఏర్పాట్లు

మే 2న అమరావతిలో జరిగే ప్రధానమంత్రి మోదీ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. విమానాశ్రయం నుంచి సభ ప్రాంగణం వరకు రహదారి అభివృద్ధితో పాటు భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు.

### సభా ప్రాంగణానికొచ్చే రోడ్లకు మెరుగులు

అమరావతి, : ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎక్కడా పొరపాట్లకు తావు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. మే 2వ తేదీన రాజధాని అమరావతి శంకుస్థాపన కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన పర్యటన ఏర్పాట్ల నిమిత్తం ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సోమవారం విజయవాడలోని జల వనరుల శాఖ రైతు శిక్షణా కేంద్రంలో సమావేశమైంది. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. ప్రధాని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి వచ్చే వారందరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ముఖ్యంగా ఆహారం, తాగునీరు వంటి వసతుల కల్పనలో ఏ మాత్రం రాజీపడరాదని అధికారులకు స్పష్టం చేశారు. ప్రధాని సభా ప్రాంగణానికి చేరుకునే రహదారులను మెరుగుపరచాలని సూచించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ... ప్రధాని పర్యటన రోజు ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా చూడాలని పోలీసుల అధికారులను ఆదేశించారు. గ్రామీణ రహదారులు అయినందున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గతంలో చిలకలూరిపేట, విశాఖపట్నంలో ప్రధాని పర్యటన సందర్భంగా జరిగిన చిన్న చిన్న పొరపాట్లు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. మోదీ సభను విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. షెడ్యూల్ ప్రకారం ప్రధాని మోదీ మే 2వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని సీఎస్ విజయానంద్ తెలిపారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో రాష్ట్ర సచివాలయం సమీపంలోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారని, అక్కడి నుంచి రోడ్డు షో ద్వారా సచివాలయం వెనుక వైపు గల ప్రధాన వేదిక వద్దకు చేరుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి విధులు కేటాయించిన అధికారులు తమ బృందాలతో కలసి అప్పగించిన పనులు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ఏర్పాట్లలో ఇతర ఏ విధమైన సమస్యలున్నా నోడల్ అధికారి వీరపాండ్యన్‌తో సమన్వయం చేసుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రధాని కార్యక్రమాల పర్యవేక్షణ నోడల్ అధికారి వీరపాండ్యన్ ప్రజెంటేషన్ ద్వారా పర్యటన ఏర్పాట్లను వివరిస్తూ ప్రధాని షెడ్యూల్‌ను ప్రకటించారు. రెండు గంటల పాటు సాగే ప్రధాని పర్యటనకు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## అధికారుల అరెస్ట్‌లపై వైఎస్సార్సీపీ ఆత్మవిమర్శ చేసుకోవాలి

మొదటి పేజి తరువాయి



అమరావతి : టీడీపీ ప్రభుత్వంలో ఏ అధికారి ఇబ్బంది పడలేదని హోం మంత్రి అనిత పేర్కొన్నారు. తాము కూడా చాలా సందర్భాల్లో ప్రతిపక్షంలో ఉన్నామని అప్పుడు కూడా తమపై కేసులు నమోదయ్యాయని చెప్పారు. తమవల్ల ఏ ఆఫీసర్ కూడా ఇబ్బంది పడిన పరిస్థితి లేదన్నారు. తప్పుడు పనులు చేయడం వల్ల అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్ నేపథ్యంలో విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రజావేదిక కూల్చినప్పటి నుంచి విధ్వంసం మొదలుపెట్టారని అనిత తెలిపారు. తమ పార్టీ నేతలందరిపై అక్రమ కేసులు పెట్టారని గుర్తుచేశారు. టీడీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేశారని, మహిళలని కూడా చూడకుండా బెదిరింపులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. టీడీపీ నాయకులపై వేధింపులకే సీఐడీని వినియోగించిన వ్యక్తి జగన్ అని ఆరోపించారు. అడ్డగోలుగా నిబంధనలు ఉల్లంఘిస్తే ఎవరైనా పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. సాక్ష్యాలన్నీ సేకరించాకే చర్యలు మొదలుపెట్టారని అనిత వెల్లడించారు. "తప్పుచేసిన వారికి శిక్షపడాలనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. సాక్ష్యాలు లేకుండా పోలీసులు ఏ కేసులోనూ ముందుకెళ్లడం లేదు. వారిని పారదర్శకంగానే శిక్షిస్తున్నాం. గత ముఖ్యమంత్రితో శభాష్ అనిపించుకోవటానికి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించిన అధికారులు ఇప్పుడు న్యాయస్థానాన్ని ఎదుర్కోవాల్సిందే. గత ప్రభుత్వంలో తప్పుచేసిన వారి పట్ల చట్టపరంగానే వెళ్తున్నాం. వారి సర్కార్?లో పనిచేసిన ఆఫీసర్?ల అరెస్ట్?లపై వైఎస్సార్సీపీ ఆత్మవిమర్శ చేసుకోవాలి. జగన్ వల్ల గతంలో శ్రీలక్ష్మి వంటి అధికారులు జైలుకు కూడా వెళ్లారు." – అనిత, హోం మంత్రి : టీడీపీ సర్కార్?లో పనిచేసిన అధికారులు ఏనాడూ ఇబ్బంది పడలేదని అనిత వివరించారు. అక్రమ కేసులతో నాయకులు బలయ్యారేకానీ అధికారుల అరెస్ట్ జరగలేదని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం తప్పుచేయలేదనడానికి ఇదే నిదర్శనమని వ్యాఖ్యానించారు. జగన్ నాలుగు గోడల మధ్య కాకుండా జనంలోకి వచ్చి అక్రమ కేసులు లాంటి మాటలు మాట్లాడితే ప్రజలే సరైన సమాధానం చెప్తారన్నారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల విజ్ఞాపన మేరకే డోర్ డెలివరీ హత్య కేసులో పునర్? విచారణ జరుగుతోందని అనిత స్పష్టం చేశారు.

## అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత పర్యటన


మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇరు దేశాల మధ్య ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంపై చర్చల విధివిధానాలు ఖరారయ్యాయని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రకటించారు. తన భారత పర్యటనలో భాగంగా జైపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీల దార్శనికతను సాకారం చేయడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని పేర్కొన్నారు. అమెరికా, భారత్ రెండూ అభివృద్ధి చెందాలని ట్రంప్ కోరుకుంటున్నారని వాన్స్ స్పష్టం చేశారు. భారత్‌తో న్యాయమైన వాణిజ్య భాగస్వామ్యాన్ని ట్రంప్ ప్రభుత్వం కోరుకుంటుందని, భాగస్వామ్య దేశాలతో మంచి ఒప్పందాలు చేసుకోవడానికి అమెరికా సిద్ధంగా ఉందని వాన్స్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. భారత్‌కు అమెరికా ఇంధనంతో పాటు, అత్యాధునిక ఎఫ్35 యుద్ధ విమానాలను విక్రయించడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు ఆయన సూచనప్రాయంగా తెలిపారు. సోమవారం రాత్రి ఢిల్లీ నుంచి జైపూర్ చేరుకున్న జేడీ వాన్స్, ఆయన సతీమణి ఉషా వాన్స్, వారి ముగ్గురు పిల్లలు ఇవాన్, వివేక్, మిరాబెల్‌లకు రాజస్థాన్ ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది. మంగళవారం ఉదయం వారు చారిత్రక ఆమెర్ కోటను సందర్శించారు. ఈ సందర్భంగా రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, ఉప ముఖ్యమంత్రి దియా కుమారి వారికి స్వాగతం పలికారు. అలంకరించిన ఏనుగులు, రాజస్థానీ సంప్రదాయ నృత్యాలు, కళారూపాలతో వాన్స్ కుటుంబానికి ఆత్మీయ ఆహ్వానం లభించింది. వారి పర్యటన నేపథ్యంలో ఆమెర్ కోటను సందర్శకులకు 24 గంటల పాటు మూసివేశారు. అంతకుముందు ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో జేడీ వాన్స్ విస్తృత స్థాయి చర్చలు జరిపారు. రక్షణ సహకారం, ఇంధనం, ఆధునిక సాంకేతికతలు, వాణిజ్య సంబంధాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ఇరు దేశాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పరస్పర ప్రయోజనకరమైన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చల్లో గణనీయమైన పురోగతి సాధించడాన్ని ఇరువురు నేతలు స్వాగతించారు. భారత్‌కు తాము భాగస్వాములుగా వచ్చామని, సంబంధాలను బలోపేతం చేసుకోవడమే తమ లక్ష్యమని జైపూర్ ప్రసంగంలో వాన్స్ అన్నారు. "గతంలో కొన్నిసార్లు వాషింగ్టన్ ప్రధాని మోదీకి బోధించే వైఖరితో వ్యవహరించింది. మేము దానికోసం ఇక్కడకు రాలేదు," అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీకి ఉన్న ప్రజాదరణ అమోఘమని, ఆయన రేటింగ్‌లు తనకు అసూయ కలిగించేలా ఉన్నాయని తాను మోదీతో అన్నట్లు వాన్స్ తెలిపారు.

## జూన్ 14న గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం

## నామినేషన్ల పరిశీలన మొదలైంది

మొదటి పేజి తరువాయి



గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం ఉంటుందని తెలిపింది. ఈ మేరకు హైదరాబాద్ ప్రసాద్ ప్రివ్యూ థియేటర్‌లో నిర్వహించిన కర్టెన్ రైజర్ మీడియా సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, జ్యూరీ ఛైర్మన్ జయసుధ, ఐఅండ్ పీఆర్ ఎండీ హరీశ్‌లు హాజరై గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ఎంట్రీలను ఆవిష్కరించారు. డిప్యూటీ సీఎం చేతుల మీదుగా జ్యూరీ ఛైర్మన్ జయసుధకు అందజేశారు. పేరుతో ఫిల్మ్ అవార్డులు ఇవ్వడానికి అనేక కారణాలు : ఈ సందర్భంగా జ్యూరీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడిన భట్టి విక్రమార్క నిష్పక్షపాతంగా, పారదర్శకంగా అవార్డులను ఎంపిక చేయాలని సూచించారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమ దశాబ్దకాలంగా ఎలాంటి ప్రోత్సాహకాలు, అవార్డులకు నోచుకోలేదన్న డిప్యూటీ సీఎం ఇంకా నిర్లక్ష్యం చేయడం మంచి సంప్రదాయం కాదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం అవార్డులను ప్రకటించినట్లు తెలిపారు. గద్దర్ పేరుతో ఫిల్మ్ అవార్డులు ఇవ్వడానికి అనేక కారణాలున్నాయన్న విక్రమార్క తెలంగాణ ఉద్యమానికి తన పాటతో ఊపిరిపోసిన వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. అలాంటి వ్యక్తి పేరుతో అవార్డులు ఇవ్వడం సముచిత నిర్ణయమేనన్నారు. గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల పట్ల ప్రభుత్వానికి స్పష్టమైన విధానం ఉందని, ప్రతి ఒక్కరు గొప్పగా మాట్లాడుకునేలా అవార్డుల వేడుకలను నిర్వహిస్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గద్దర్ పేరుతో ఇచ్చే అవార్డులపై ఎన్ని విమర్శలు వచ్చిన ఆయన పేరుతోనే అవార్డులు ఇస్తామని సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. జూన్ 14న ఘనంగా వేడుకలు నిర్వహించి అవార్డులు ఇస్తామని, ఇకపై హైదరాబాద్‌లో తెలుగు సినీ పరిశ్రమను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారాన్ని అందిస్తుందన్నారు. "కాంగ్రెస్ ప్రభుత్వం తెలుగు, ఉర్దూ చిత్రపరిశ్రమను ప్రోత్సహించాలని గద్దర్ ఫిల్మ్ అవార్డులు 24ను మొదలుపెట్టాం. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను తన కళ ద్వారా విశ్వవ్యాప్తం చేసింది గద్దర్. జరిగే ప్రక్రియలో రాగద్వేషాలకు, భవబంధాలకు అతీతంగా జ్యూరీ సభ్యులు విజేతలను సెలక్ట్ చేస్తారు." – భట్టి విక్రమార్క, డిప్యూటీ సీఎం గద్దర్ ఫిల్మ్ అవార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న సినిమాలను జ్యూరీ సభ్యులు మంగళవారం నుంచి చూస్తారని, మే నెలాఖరు కల్లా వాటిని పూర్తి చేసి జ్యూరీ కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తారని ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు తెలిపారు. సీఎం సూచనలతో ఘనంగా వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. జ్యూరీ ఛైర్మన్‌గా తనను నియమించడం పట్ల నటి జయసుధ ఆనందం వ్యక్తం చేశారు. అవార్డుల ప్రక్రియ తనకు ఎంతో సవాల్‌గా నిలుస్తుందన్న ఆమె జ్యూరీ సభ్యులతో కలిసి ఉత్తమ చిత్రాలను ఎంపిక చేస్తామని తెలిపారు. లోగో ఆవిష్కరణ వాయిదా : పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల జ్యూరీ కమిటీ శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించింది. పోప్ ఫ్రాన్సిస్ మూడు రోజుల సంతాప దినాల కారణంగా గద్దర్ అవార్డుల లోగో ఆవిష్కరణ వాయిదా వేశారు. త్వరలోనే సీఎం చేతుల మీదుగా గద్దర్ అవార్డుల లోగోను ఆవిష్కరించనున్నారు. మీడియా సమావేశం అనంతరం గద్దర్ అవార్డుల ఎంట్రీకి వచ్చిన చిత్రాల్లోని 35 చిత్రాన్ని జ్యూరీ సభ్యులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి కోమటిరెడ్డి వీక్షించారు. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల కోసం 2024 సంవత్సరానికి గాను తెలుగు, ఉర్దూ భాషల్లో 11 కేటగిరిలో నామినేషన్లను ఆహ్వానించగా, 1248 నామినేషన్లు దాఖలయ్యాయి. వాటిని 15 మంది జ్యూరీ సభ్యులు పరిశీలించి ఉత్తమ చిత్రాలను అవార్డులకు ఎంపిక చేయనున్నారు. అలాగే 2014 నుంచి 2023 డిసెంబర్ 31 వరకు సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ పొందిన చిత్రాలకు ఏడాదికి ఒక్కో చిత్రాన్ని గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులకు ఎంపిక చేయనుండగా ఎన్టీఆర్, పైడి జయరాజ్, బీఎన్ రెడ్డి, నాగిరెడ్డి, చక్రపాణి, కాంతారావు, రఘుపతి వెంకయ్య పేర్లతో ప్రత్యేకంగా వ్యక్తిగత అవార్డులను ప్రదానం చేయనున్నారు.

## జమ్ముకశ్మీర్‌లో పర్యటకులపై ఉగ్రదాడి - ముగ్గురు మృతి

మొదటి పేజి తరువాయి

క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు ప్రకటించారు. కాల్పుల నేపథ్యంలో భద్రతా దళాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నాయి. గాయపడ్డ వారిలో ఒకరిని ఉగ్రవాదులు తలలో కాల్చినట్టు తెలుస్తోంది. కాల్పులు జరిగిన ప్రాంతంలో ఉగ్రవాదుల కోసం వేట కొనసాగుతోంది. మినీ స్విట్జర్లాండ్‌గా పేర్కొనే పహల్గామ్‌లోని బైసరన్ ప్రాంతాన్ని ముష్కరులు లక్ష్యంగా చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ముష్కరులు అతి సమీపం నుంచి పర్యాటకులపై కాల్పులకు పాల్పడ్డారని ప్రత్యక్ష సాక్షుల ద్వారా తెలిసిందని చెప్పారు. గాయపడ్డ వారిలో కొందరిని గుర్రాల ద్వారా కిందకు తీసుకొచ్చినట్టు తెలిపారు. సహాయక చర్యల కోసం ఓ హెలికాప్టర్‌ను రంగంలోకి దించారు. ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉందన్నారు. ఉగ్రదాడి నేపథ్యంలో ఆ ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. కశ్మీర్‌లో కొంత కాలంగా పర్యాటకుల తాకిడి పెరిగిన నేపథ్యంలో ఈ కాల్పులు జరుగుతున్నాయి. "నా భర్త తలకు గాయమైంది. ఈ దాడిలో అనేక మందికి గాయాలయ్యాయి" అని ఓ బాధిత మహిళ పీటీఐ వార్తా సంస్థకు ఫోన్‌లో తెలిపింది. సదరు మహిళ తన వివరాలు వెల్లడించనప్పటికీ, ఆసుపత్రికి తరలించాలని వేడుకుంది. అయితే, అంతకుముందు బైసరన్‌లో కాల్పుల శబ్దం వినిపించడంలో భద్రతా దళాలు వెంటనే అక్కడకు వెళ్లినట్లు సీనియర్ పోలీసు అధికారి తెలిపారు.

జమ్ముకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ ఈ దాడిని ఖండించారు. "పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన పిరికిపంద దాడిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇటువంటి హింస ఆమోదయోగ్యం కాదు." అని ఎక్స్‌లో పోస్టు పెట్టారు. " కశ్మీర్ ఎప్పుడూ పర్యటకులను హృదయపూర్వకంగా స్వాగతించింది. ఈ ఘటన పరిస్థితిని చాలా ఆందోళనకరంగా చేసింది. ఈ ఘటనపై క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలి. నేరస్థులను కఠినంగా శిక్షించాలి. సందర్శకుల భద్రతను నిర్ధరించడం చాలా ముఖ్యం. భవిష్యత్తులో దాడులను నివారించడానికి చర్యలు తీసుకోవాలి. బాధితులు, వారి కుటుంబాలతో మా ఆలోచనలు ఉన్నాయి." అని ముఫ్తీ పేర్కొన్నారు.

## ఒక్క పరీక్ష ఫలితం కోసం.. ముగ్గురు మంత్రులు..!

చిన్న పనిని కూడా సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించి ప్రచారం కల్పించుకోవడం పరిపాటిగా మారింది. తాజాగా ఇంటర్ పరీక్షల ఫలితాలను ముగ్గురు మంత్రులు కలిసి విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా విద్యాశాఖ మంత్రి ఇంటర్ ఫలితాలను విడుదల చేస్తారు. ఎడ్యుకేషన్ మినిస్టర్ అందుబాటులో లేని పక్షంలో.. ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి లేదా సంబంధింత ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఫలితాలను ప్రకటించడం ఆనవాయితీ. అయితే విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనలో ఉండటంతో ఇదే సందని కోతికి కొబ్బరి కాయ దొరికింది అన్న చందంగా కాంగ్రెస్ మంత్రులు తమ ప్రచార యావకు తెరతీశారు. డిప్యూటీ సీఎం, మరో ఇద్దరు మంత్రులు కలిసి ఫలితాలను విడుదల చేయడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ఇంటర్ పరీక్ష ఫలితాల కోసం ఇంత హంగామా అవసరమా అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిన్ననేమో డిప్యూటీ సీఎం ఫలితాలను విడుదల చేస్తారని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. అది కూడా సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు అని చెప్పారు. కానీ డిప్యూటీ సీఎంతో పాటు ఇద్దరు మంత్రులు రావడం.. ఫలితాలను అర గంట ఆలస్యంగా విడుదల చేయడం విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అయోమయానికి గురి చేసింది. దీంతో గుర్తింపు కోసం ఆ పార్టీలోని నాయకులు ఎంత తపన పడుతున్నారోనని ఇలాంటి సంఘటనలు రుజువు చేస్తున్నాయని ప్రజలు, మీడియా ప్రతినిధులు చర్చించుకుంటున్నారు. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇంటర్ పాసైన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మనస్పూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. భవిష్యత్‌లో కూడా విద్యార్థులంతా వారి ఉన్నత విద్య కోసం ఇంకా అడుగులు ముందుకు వేయాలని, వారి జీవితాల్లో అత్యున్నత స్థానాకలు ఎదగాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా జపాన్ పర్యటనలో ఉండి.. వారు నా ద్వారా ఈ సందేశాన్ని ఇవ్వాలని ప్రత్యేకంగా చెప్పారు. విద్యార్థులందరికీ సీఎం రేవంత్ తరపున అభినందనలు.. వారి భవిష్యత్ కోసం విద్యాశాఖ నిరంతరం పని చేస్తుందని సీఎం స్పష్టంగా తెలియజేయాలని కోరారు.

# భూ భారతి చట్టం రైతులకు చుట్టం

**రైతన్నల భూ హక్కులు కాపాడటానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది**

**రైతుల పెండింగ్లో ఉన్న సమస్యలు త్వరతగతిన పరిష్కరించాలి**

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ సేన) ఏప్రిల్ 22 :** రాష్ట్ర ప్రభుత్వం భూ యాజమాన్య హక్కులు కాపాడటానికి, రైతులకు భూమికి సంబంధించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడానికి, భూమికి సంబంధించిన రికార్డులు ఆన్లైన్ ఆఫ్ లైన్ ఉండటం కోసం ఆర్ఓఆర్ చట్టంలో దాదాపు 24 సవరణలు చేసి పారదర్శకంగా భూభారతి చట్టాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్ర మంత్రివర్గం తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు.బోథ్ మండలంలోని ధన్నూర్ బి గ్రామంలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా హాజరయ్యారు గ్రామస్తులు మేళతాళాలతో ఆహ్వానించగా విద్యార్థులు గౌరవ వందనం సమర్పిస్తూ వేదిక దగ్గరికి తీసుకు వచ్చారు అనంతరం జిల్లా అధికారులు, గ్రామస్తులు జాతీయ ఉత్తమ పరిపాలన అవార్డు అందుకున్న కలెక్టర్ ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పోర్టల్ తీర్చనిఅనేక సమస్యలకు భూభారతి చట్టం పరిష్కారం చేస్తుందని, జిల్లా లెవల్లో కూడా అప్పీల్ కు అవకాశాలు ఉన్నాయని, ల్యాండ్ ట్రిబ్యునల్స్ కూడా ఏర్పాటు చేసే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరికి భూదార్ కార్డులు అందిస్తామని, సాదాబయ్ నామ సమస్యలు, అసైన్డ్ భూముల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని గ్రామ పరిపాలన అధికారులు గ్రామాల్లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ధన్నూర్ గ్రామంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పొలంబాట కార్యక్రమంలో పంట పొలాలకు త్వరలోనే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్లు వేయిస్తామని, అటవీ రెవెన్యూ అధికారుల సంయుక్త సర్వే నిర్వహించి అర్హత కలిగిన రైతులకు పట్టాలు అందించే కృషి చేస్తామని తెలిపారు అనంతరం ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి అర్హతలు తెలుసుకున్నారు భూభారతి చట్టానికి సంబంధించి నాటిక వేసిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు వేసిన నాటకానికి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో టి వినోద్ కుమార్, బోథ్ మండల స్పెషల్ ఆఫీసర్ వాజిత్, మండల తహసిల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ విస్తీర్ణ అధికారి, ఏపీవో, ఏపీఎం, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 29వ రోజుకుచేరుకున్న రిలే నిరాహార దీక్షలో

**విప్లవ యోధుడు కామ్రేడ్ లేని లెనిన్ 150వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది**



**నర్సంపేట తెలంగాణ సేన :** దళితరత్న కల్లే పెల్లి ప్రణయ్ దీప్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ ప్రతినిధి నర్సంపేట టౌన్ 22/4/2025 మంగళవారం రోజున పాత తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో%మీరా-ఞూఞూూ% ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలునేటికీ29వరోజుకు చేరుకోవడం జరిగింది. లిదీక్షలకుసభాధ్యక్షులుగా జలగం రమేష్ %ఞూఞూణ%జిల్లాఅధ్యక్షులుగా నిర్వహించగా ముఖ్య అతిథులుగా దళిత లిరత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ ప్రతినిధి వరంగల్ జిల్లా అధ్యక్షులు . అందే రవి మాదిగ డిపిడిపిఎసజాతీయ వ్యవస్థాపకలిఅధ్యక్షులు దీక్షలను ప్రారంభించి అనంతరం విప్లవ యోధుడు కా లెనిన్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించుకుని అనంతరం మాట్లాడుతూ మాట్లాడుతూ విప్లవయోధుడు కామ్రేడ్ లెనిన్ విప్లవ సిద్ధాంతం గుర్తుకొస్తుంది. వారు చేసిన విప్లవ కార్యచరణ లిగుర్తుకొస్తుంది వారి విప్లవ ఆదర్శాలు గుర్తుకొస్తాయి. లెనిన్ మహనీయుడు ప్రజల లికన్నీళ్ళకుశ్రమదోపిడీకి గురి అవుతున్న ప్రజల పక్షాన నిలబడిన మహోన్నతమైన మానవుడు కామ్రేడ్ లెనిన్ వారి విప్లవ నేపథ్యమే నేడు వారి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించుకున్నాం.ఇటీవల ధర్మ యుద్ధ ప్రజాప్రదర్శన ర్యాలీ విజయవంతంగా జరుపుకున్నాం. జిల్లా లిఅదనపు కలెక్టర్ సంధ్యారాణి గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది అంబేద్కర్ నగర్ గరీబ్ బస్తికి లిమౌలిక సమస్యల పట్ల ప్రభుత్వ అధికారులైన నర్సంపేట ఆర్డిఓ గారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో అంబేద్కర్ నగర్ గరీబస్తి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాధికారులకువిజ్ఞప్తి చేస్తున్నాం.కరెంటు ఏర్పాటు చేయాలి ఇంటినెంబర్లు ఇవ్వాలి.రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలి.నీళ్ల సౌకర్యం కల్పించాలి.ప్రతి గుడిసె వాసుకి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి. లిఅంబేద్కర్ నగర్ గలీబస్తీగుడిసేవాసులకు పట్టాలు ఇవ్వాలి.గుంపుల మాలతి లత మల్లికాంబ. స్వరూప లిస్వప్న రవళి లావణ్య నిర్మలభూమమ్మకవిత కౌసల్య నీరజ స్వరూప విజయ సదానందం రత్నం సుధాకర రవి సారంగం ఉప్పన్నసాంబన్నరామ్ జిసాచారిరవి విజయ ప్రమీల నిర్మల రజిత స్వప్న విమల కవిత స్వప్న భూమమబాబు యాకోబు శ్రీకాంత్ సుధాకర్ వేణు చారి రవళి తిరుమల రాములు బాలురవితదితరలు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ఆదివాసి రైతులకు సోలార్ మరియు విద్యుత్ సౌకర్యం కల్పించాలి

**దనుసరి రాజేష్**



**కొత్తగూడ తెలంగాణ సేన :** మంగళవారం నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్ అత్యవసర సమావేశం కొతగూడ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగింది ఈ యొక్క సమావేశానికి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ దనుసరి రాజేష్ గారు పాల్గొని మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి పోడు వ్యవసాయం పై ఆధారపడి జీవనం సాగిస్తున్న నిరుపేద ఆదివాసి రైతులకు వర్షం ఆధారంగానే వ్యవసాయం సాగిస్తున్నారు దీనితో వర్షాలు సకాలంలో రాకపోవడం వలన పంటలు ఎండిపోయి కొంతమంది నిరుపేద ఆదివాసి రైతులు అప్పుల పాలవుతున్నారని వారన్నారు. వర్షాధారంపై పోడు వ్యవసాయం చేస్తూ నిరుపేద ఆదివాసి రైతులను ప్రభుత్వమే ఆ యొక్క రైతులకు వ్యవసాయ బోర్లు కరెంట్ లైన్ లేదా బోర్లు మోటార్లతోపాటు సోలార్లు మంజూరు చేసి ఈ యొక్క నిరుపేద ఆదివాసి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. లక్షలాది రూపాయలు వెచ్చించి కరెంటు తెచ్చుకోలేని సన్న కారు చిన్న కారు ఆదివాసి రైతులకు సోలార్ విద్యుత్ ద్వారా ఎంతో మేలు జరుగుతుందని వర్షాలు తక్కువ ఉన్నా కానీ బోరు మోటర్ సోలార్ ఉండటంతో దళారుల ఊబి నుండి బయటపడడమే కాకుండా వడ్డీలకు డబ్బులు తెచ్చుకోకుండా అప్పుల ఊబి నుండి వారిని వారు కాపాడుకోవడం కాకుండా వారి కుటుంబాన్ని పోషించుకోవడానికి జీవనాధారంగా మారుతుందని వారు సూచించారు.అంతేకాకుండా పోడు వ్యవసాయంపై జీవనం సాగిస్తున్న కొంతమంది నిరుపేద ఆదివాసి రైతులకు ఇప్పటివరకు హక్కు పత్రాలు అందకపోవడంతో ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారని అంతేకాకుండా హక్కు పత్రాలు వచ్చినకాని కొన్ని గ్రామపంచాయతీలలో కార్యదర్శిలు ఇవ్వకపోవడం వలన చాలామంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు అలాంటి నిరుపేద ఆదివాసి రైతులకు తక్షణమే హక్కు పత్రాలు మంజూరు చేయాలని అంతేకాకుండా ముద్రించిన అడవి హక్కు పత్రాలు ఆఫీసు బీరువాల్లో ఉంచుకుంటున్నారే తప్ప ఆ యొక్క రైతులకు చేరవేయడం లేదు ఇదిలా ఉంటే కొంతమంది దళారులు ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతర రైతులకు కూడా అటవీ హక్కు పత్రాలను మంజూరు చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి వాటిని పరిశీలించి రద్దు విధంగా చర్యలు తీసుకోవాలని ఇక నిరుపేద ఆదివాసి రైతులకు అటవీ హక్కు పత్రాలు మంజూరు చేసి ఆదివాసి రైతులకు ఇవ్వడంలో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ పర్యవేక్షణ లోపంతో పూర్తిగా విఫలమైనారని వారు ఆరోపించారు ఇలాంటి తప్పిదాలను మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ గారు గుర్తించి ఆ యొక్క అటవి హక్కు పత్రాలను ఆ రైతులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరినారు. ప్రభుత్వం మంజూరు చేసిన సోలార్ బోర్లులను 6 సంవత్సరాల వ్యవధి కాకుండా 1 సంవత్సరం లోపే సోలార్ బోర్డులను ఆదివాసి రైతులకు అందే విధంగా చూడాలని వారు అన్నారు అదేవిదంగా ఈ నెల 25న ఎన్నుకోబోయే నూతన మండల కమిటీకి మండలములోని ఆదివాసీ యువకులు హాజరుకగలరని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి జిల్లా అధ్యక్షులు తాటి సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు మంకిడి సురేష్ ,జిల్లా కోశాధికారి పూనెం జనార్దన్ మండల నాయకులు చుంచ అనిల్, చింత శ్రీకాంత్, పులుసం హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు కార్యకర్తలు ప్రజలు కదలిరావాలి



**నర్సంపేట తెలంగాణ సేన :** ఈ నెల 27 న ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ ను విజయవంతం చేయుటకై నర్సంపేట మున్సిపాలిటీ 16 %ు% 22 వ వార్డుల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసిన పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ జిల్లా సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ నల్ల మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ గారి నాయకత్వంలో జరగబోయే రజతోత్సవ మహాసభకు అందరూ గడప గడప నుంచి ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ మార్పు మార్పు అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని ఒక్కటి కూడా నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ పేద ప్రజలకు రైతులకు మహిళలకు ఇచ్చిన మాట నెరవేర్చకుండా మోసం చేస్తుంది కాబట్టి రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు.అన్ని వర్గాల ప్రజలను యువకులను, ఉద్యోగస్తులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు.బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారు తెచ్చిన నిధుల తోనే అభివృద్ధి పనులు జరుగుతున్నవి అది మా వల్లనే జరుగుతున్నవి అని ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు తేలేని కాంగ్రెస్ నాయకులు చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది.ఈ నెల 27 న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు 16 %ు% 22 వార్డులలో నుండి అధిక సంఖ్యలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తరలి వచ్చి సభను విజయ వంతం చేయాల్సిందిగా పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోనే యువరాజు, ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్ రెడ్డి మాజీ కౌన్సిలర్స్ బండి రమేష్, మండల శ్రీనివాస్, పెండెం వెంకటేశ్వర్లు, వాసం సాంబయ్య , పుల్లూరి స్వామి గౌడ్ 16 వార్డు అధ్యక్షుడు మడికొండ నరేందర్ పట్టణ నాయకులు రాయరాకుల సారంగం, కొమ్ముల కర్ణాకర్, మంద ప్రకాష్, మాదాసి సదానందం మహిళా నాయకురాలు స్వరూప, అశోక్, సంగేపు రాజేశ్వర్, సంగేపు సారంగం సంగేపు రమేష్ జన్ను సంజీవ, గోపి, శ్రీకాంత్, తాబేటి రాజేందర్, సుందరగిరి క్రాంతి, శివరాం,అరవింద్ రెండు వార్డుల నుండి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రభంజనం

**రాష్ట్రస్థాయి ర్యాంకుల తో పాటు జిల్లాలో మొదటి స్థానం**

**విద్యార్థులను అభినందించిన చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్**





**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 22 :** ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ మార్చి 2025 పరీక్ష ఫలితాలను మంగళవారం రోజు విడుదల చేసినారు. ఈ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులకు వరుసగా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ నందు జెల్ల నికిత 476/500 మరియు నిమిలే దేవి 456/500 రాష్ట్ర ర్యాంకులతో ముందున్నారు. ఎం పి హెచ్ డబ్ల్యు కోర్సు నందు శ్రీదివ్య 453/500 మరియు పల్లపు చిత్ర 450/500 మార్కులతో యాదాద్రి భువనగిరి జిల్లా ఫస్ట్ తో ముందంజలో ఉన్నారు. రెండవ సంవత్సరం విద్యార్థులకు ఎం పి హెచ్ డబ్ల్యు గంధమల్ల సునంద 965/1000, చాట్ల దీపిక 962/1000 రాష్ట్ర ర్యాంకుల తోపాటు మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ నందు బోదాసు నికిత 900/1000, సిరిపంగ మానస 899/1000, అశ్విని 896/1000 ఎలక్ట్రికల్ టెక్నాలజీ నందు వరికుప్పల కృష్ణ 939/1000 కందకట్ల రాజు 916/1000 రాష్ట్ర ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల రాష్ట్ర ర్యాంకులు సాధించడంలో ఎప్పుడూ ముందుంటుందని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా రాష్ట్ర ర్యాంకులు సాధించిందని గర్వంగా తెలియజేశారు. విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బర్ల బిక్షం మాట్లాడుతూ మా విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రతి సంవత్సరం మా రికార్డులను మేమే బ్రేక్ చేసుకుంటున్నాము అని అన్నారు. మాకు సాటి ఎవరూ లేరు మాకు పోటీ ఎవరూ కారు అంటూ ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ కొరటి కంటి శ్రీధర్ గౌడ్ తోపాటు వైస్ ప్రిన్సిపల్ కేతావత్ నరసింహ, అధ్యాపకులు చందా వెంకటేశ్వర్లు, నల్లమాస రాజు గౌడ్, బుగ్గ వెంకటేష్, నరేందర్ యాదవ్, మునుపటి చైతన్య పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## జూన్ 14న గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులు

**ఉపముఖ్యమంత్రి బట్టి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి**





**హైదరాబాద్ ,తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 22 :** గద్దర్ తెలంగాణ ఫిలిం అవార్డులు కార్యక్రమాన్ని జూన్ 14 రోజున నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లు వెల్లడించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చలనచిత్ర అవార్డుల కార్యక్రమం జరగలేదు అని తెలిపారు. సినిమా రంగాన్ని సినీ కళాకారులను ప్రోత్సహించే విధంగా రాష్ట్రంలోని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చర్యలు చేపట్టడం జరిగింది వివరించారు. అందులో భాగంగా ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన నంది అవార్డుల స్థానంలో గద్దర్ తెలంగాణ చలన చిత్ర అవార్డుల కార్యక్రమం నిర్వహించాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అని తెలిపారు.గద్దర్ తెలంగాణ ఫిలిం అవార్డులు' ఇవ్వడానికి ప్రముఖ సినీనటి జయసుధ అధ్యక్షతన 15 మందితో కూడిన జ్యూరీ కమిటిని ఏర్పాటు చేయడం జరిగింది ప్రకటించారు.2014 నుంచి 2023 వరకు సెన్సార్ బోర్డు నుండి సర్టిఫికేట్ పొందిన ఉత్తమ తెలుగు చలన చిత్రాలకు (సంవత్సరానికి ఒక చిత్రానికి) 'గద్దర్ తెలంగాణ ఫిలిం అవార్డులు' ఇవ్వడం జరుగుతుంది అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 14 సంవత్సరాల తరువాత 'గద్దర్ తెలంగాణ ఫిలిం అవార్డుల' కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరపాలని నిర్ణయించడం జరిగింది అన్నారు.ఈ 'గద్దర్ తెలంగాణ ఫిలిం అవార్డులు' కార్యక్రమాన్ని జూన్ 14 ,2025 రోజున నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది అని గద్దర్ తెలంగాణ చలన చిత్ర అవార్డుల కమిటీ జ్యూరీ సభ్యులతో సమావేశం అయిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,. రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఈ కార్యక్రమంలో.(టి జి ఎఫ్ డి సి) తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజ్ సీనియర్ నాయకురాలు జయసుధ ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

**తెలంగాణ సేన న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గం కాచారం (కైలాసపురం) రేణుకా ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో చైత్రమాసం చివరి మంగళవారం నవమి పురస్కరించుకొని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో దంతు సుబ్రహ్మణ్య శర్మ వీణ ఆధ్వర్యంలో విజయవాడ కనకదుర్గ అమ్మవారి అభిషేక కుంకుమ అమ్మవారి గాజులు లడ్డు ప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో రాజా మార్కండేయ సినిమా ప్రొడ్యూసర్ సామ శ్రీధర్ దంపతులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలోఅమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈరోజు అన్నదాత గౌరిశెట్టి బాలకృష్ణ గుప్తా ధర్మపత్ని అనురాధ సిద్దిపేట వాస్తవ్యులు వారిఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు,ఈ కార్యక్రమంలో సిద్దిపేట వాస్తవ్యులు కుకునూరు పల్లి గ్రామ నివాసి ఉమ్మడి కొండపాక మండల వాసవి క్లబ్ అధ్యక్షులు ఉప్పల రాజు, సీతారామచంద్రస్వామి దేవాలయ భజన మండలి కమిటీ కన్వీనర్ కొమురవెల్లి సంతోష్, మార్కండేయ కమిటీ సభ్యులు దుర్గం సంజీవులు, ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం పిఆర్ఓ ఉప్పలరాజు, మరియు రఘునాథ పుర వాస్తవ్యులు పాండురంగం దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో 67.92శాతం

**బాలికలదే పై చేయి 72.33శాతం, జిల్లా ఇంటర్ బోర్డు నోడల్ అధికారిని రమణ**

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 22 :** ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 67.92శాతం ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ నోడల్ అధికారి సి రమణ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ఫలితాలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఫలితాలలో 72.33 శాతం ఉత్తీర్ణత సాధించి బాలికలదే పై చేయగా నిలిచింది. జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 5330 మంది పరీక్షలు రాయగా 3756 మంది ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. జిల్లా ఇంటర్ ద్వితీయ సంవత్సరం 67.92 శాతం కాగా ,బాలురది 52.43శాతం, బాలికలది 72.33 శాతం గా వివరించారు.ఇంటర్ మొదటి సంవత్సరంలో 6208 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా అందులో 3634 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ,మొదటి సంవత్సరం 58.54 శాతం, అందులో బాలురు 48.88 శాతం బాలికల ది 67.92 శాతంగా తెలిపారు.

## రైతు మహోత్సవానికి తరలివెళ్లిన మండల నాయకులు



**ముధోల్:22ఏప్రిల్(తెలంగాణ సేన న్యూస్) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మూడు రోజుల పాటు జరుగుతున్న రైతు మ హోత్సవానికి మండల కాంగ్రెస్ పార్టీ అ ధ్యక్షులు రావుల గంగారెడ్డి ఆధ్వర్యం లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహ నంలో మంగళవారం కార్యకర్తలు భా రీ సంఖ్యలో తరలి వెళ్లారు.మండలం లోని ఎడ్ బిడ్ తో పాటు ఆయా గ్రా మాల నుండి రైతు మహోత్సవ కార్యక్ర మానికి అధిక సంఖ్యలో వెళ్లడం జరి గిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు మహో త్సవం కార్యక్రమానికి సంబంధించిన పనిముట్లు మరియు విత్తనాలు పాడి పశు పోషణ, స్టాల్స్ గురించి తదితర విషయాల గురించి తెలుసుకోవడం జరిగిందన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి - జుబేర్ పాషా



**తెలంగాణ సేన న్యూస్ :** వరంగల్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 27న జరగనున్న రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ యూత్ వింగ్ నాయకులు జుబేర్ పాషా అన్నారు మంగళవారం సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలో టిఆర్ఎస్ యూత్ వింగ్ నాయకుడు ఫౌండేషన్ చైర్మన్ జుబేర్ పాషా మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో జరగబోయే బి ఆర్ ఎస్ రజతోత్సవ సభకు పెద్ద రావాలని తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. 17 నెలల కాంగ్రెస్ పాలన పై ప్రజలు విశ్వాసం కోల్పోయారని, రేవంత్ పరిపాలనపై ప్రజలు విసుగు చెందారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ లేని లోటును ప్రజలు గుర్తించారని, రాష్ట్రంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తిగా రైతు రుణమాఫీ చేయలేదని, రైతు భరోసా ఇవ్వలేదని, కళ్యాణ లక్ష్మి తులం బంగారం అని చెప్పి ఎక్కడా కూడా ఇచ్చిన దాఖలాలు లేవని, నిరుద్యోగులకు క్యాలెండర్ అని చెప్పి ప్రస్తుతం ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా ప్రజా పాలన సమయాన్ని వృధా చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. గత పది సంవత్సరాల కెసిఆర్ పరిపాలనలో ప్రజలు రైతులు సుఖసంతోషాలతో ఉన్నారని అన్నారు. ప్రతినిత్యం ప్రజల కోసం, రైతుల కోసం ఆలోచించిన మనసున్న నాయకులు కెసిఆర్ మాత్రమేనని గుర్తు చేశారు వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరగబోయే బిఆర్ఎస్ రజతోత్సవ సభలో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

## కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

**ప్రపంచ ధరిత్రి దినోత్సవం పురస్కరించుకొని మొక్కలు నాటిన కలెక్టర్ హనుమంతరావు**




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 22 :** కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని కలెక్టర్ హనుమంతరావు సూచించారు.మంగళవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో కలెక్టర్ హనుమంత రావు మొక్కలు నాటారు.కలెక్టర్ తో పాటుగా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి, జెడ్పీ సిఈఓ శోభారాణి, చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, డిఆర్డిఓ నాగిరెడ్డి, ఎస్సి ఈడీ శ్యామ్ సుందర్, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ యాదయ్య, హౌసింగ్ పిడి శ్రీరాములు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి మొక్కలు నాటారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1970 ఏప్రిల్ 22న మొదటి ధరిత్రీ దినోత్సవం జరిగిందని ఆరోజు దేశంలోని ప్రజలంతా ధరిత్రిని రక్షించుకునేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రమాణాలు చేస్తారన్నారు. తొలుత అమెరికాలో ప్రారంభమైన ఈ ఉత్సవం ఆ తర్వాత ప్రపంచవ్యాపితమైందని ప్రజలలో మరింత అవగాహన కలిగించేందుకు ఎర్త్ డే నెట్వర్క్ ఏర్పడిందన్నారు.తద్వారా భూమి రక్షింపబడుతుందని వాయు కాలుష్యాన్ని తగ్గించే దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యత తో మొక్కలు నాటాలన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
బుధవారం 23 - 04 - 2025

# ప్రపంచ విప్లవ కార్మికోద్యమనేత అమరజీవి కామ్రేడ్ లెనిన్

### ఆ విప్లవ తపస్వీ నుండి స్ఫూర్తిని పొందుదాం!.
### గడ్డం సదానందం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** అజేయమైన కార్మిక వర్గ సిద్ధాంతం మార్క్సిజాన్ని రష్యా దేశ పరిస్థితికి సరిగ్గా అన్వయించి, ఆచరణలో నిగ్గు దేల్చి, రష్యాలో విప్లవాన్ని విజయవం తంచేసి, మానవ చరిత్రలో కనీ వినీ ఎరుగని రీతిలో నూతన మానవ సమాజం,సోషలిజాన్ని సిద్ధింపజేసి,ప్రపంచ కార్మిక వర్గానికి భవిష్యత్తు బాటలేసి, మార్క్సిజంను వృద్ధిచేసి, లెనినిజాన్ని అందించిన ప్రపంచ కార్మికో ద్యమనేత మహోపాధ్యాయుడు అమరుడు కామ్రేడ్ లెనిన్ . మార్క్స్,ఎంగెల్స్ లు తమ జీవితకాల మంతటిని వెచ్చిం చి,ప్రపంచ చరిత్ర గతినే మార్చే వర్గ పోరాటం,మహత్తర కార్మిక వర్గ సిద్ధాంతం మార్క్సిజాన్ని అందించారు. ఫ్రాన్స్, బెల్జియం, పోలండ్ తదితర దేశాల్లో తలెత్తి న శ్రామిక వర్గ పోరాటాలకు సారథ్యం వహించారు. పారిస్ లో విప్లవ రాజ్యా విష్కరణ సమయంలో దానికి సైద్ధాంతిక మార్గదర్శకులుగా వెలుగొందా రు.ఎంగెల్స్ విప్లవ యుద్ధ క్షేత్రాల్లో బారికేడ్ల వద్ద నిలిచి,తానే స్వయంగా సాయుధుడై పోరా డుతూ, వర్కర్స్ బ్రిగేడ్స్ ని గైడ్ చేసాడు. వాళ్లిద్దరూ శ్రామిక విప్లవ తాత్విక, సిద్ధాంత శాస్త్రా ల రూపశిల్పులు విప్లవాల ఆవష్కర్తలు.మార్క్సిజం సిద్ధాంతం మాత్రమేకాదు. ఆచరణకు మార్గదర్శి.-మార్క్స్.ఏంగిల్స్ ల ప్రియ శిష్యుడు కామ్రేడ్ లెనిన్లి రష్యాలో ఏకకాలంలో విప్లవ సిద్ధాంత,రాజకీయ ఆవిష్కర్తగా సమాంతర పాత్రను నిర్వహించి న కృషీ వలుడు.కామ్రేడ్ లెనిన్1924 జనవరిలో మరణించడానికి కొద్ది రోజుల ముందు వరకు (పక్షవాతం తిర గ బెట్టి మెదడు పని చేయలేని స్థితి ఏర్పడేంత వరకూ) అంటే దాదాపు 35 ఏళ్ళ రాజకీయ జీవితం లెనిన్ కి వుంది. నాడు కుహనా నాగరిక యూరోప్ ని దిగ్భ్రాంతికి గురిచేసిన సంఘ టనగా %ఒ% అట్టి యూరోప్ చేత అనాగరిక ఖండంగా పిలవబడే ఆసియా దేశాల రాజకీయ వ్యవస్థని కుదిపేసిన సంఘట నగా పేరొందిందే 1905 నాటి ప్రథమ రష్యన్ విప్లవం! ఆ విప్లవం నాటికి లెనిన్ వయ స్సు కేవలం 35 ఏళ్ళు! అప్పటికి ఆయన రాజకీయ జీవితకాలం 18 ఏళ్ళు. 1917 అక్టోబర్ విప్లవ ఆవిష్కర ణ నాటికి లెనిన్ వయస్సు 47 ఏళ్ళు! రాజకీయ జీవితం 30 ఏళ్ళు! మరణం నాటికి లెనిన్ వయస్సు 54 ఏళు ్ళ ఒకవైపు ప్రపంచ శ్రామికవర్గ విమోచనా తాత్విక సిద్ధాంత ఆవిష్కర్తగాబీ మరోవైపు రష్యా రాజకీయ విప్లవ ఆవిష్కర్తగా లెనిన్ ఏకకాలంలో ఎనలేని సమాంతర ద్విముఖ కృషిని సాగించాడు.అట్టి లిలెనిన్ స్మరణ,స్ఫూర్తి, ప్రేరణ నేడు శ్రామిక వర్గ సంస్థలకీ, శక్తుల కీ చారిత్రక అవశ్యకం!. అనతి కాలంలోనే రష్యాలో విప్లవాన్ని సాధించిన లెనిన్ నుండి నేర్చుకోవల్సినవి. 1) రష్యాదేశ భౌతిక నిర్దిష్ట స్థితి గతులనిఅధ్యయనం చేసి,నాడి పట్టుకొని చికిత్స చేసే వైద్యుడి లా మార్క్సిజాన్ని దేశరాజకీయ భౌతిక పరిస్థితులకు అను గుణంగా సిద్ధాంత సరిగ్గా అన్వయించి ఆచరించిన మహనీయుడు. 2).సరైన సమయంలో సరైన రాజకీయ ఎత్తుగడలు అనుస రించాడు. 3).నీళ్ళల్లో చేపలవలె జనంతో కమ్యూనిస్టు శక్తులు మమేకమైతేనే జనవిప్లవాల ఆవిష్కరణ జరుగు తుందని ఆచరణలో రుజువు పరిచాడు. 3).ఉక్కుక్రమశిక్షణతో కూడిన బోల్షెవిక్ పార్టీని సుశిక్షితంగా నిర్మించి.పార్టీ నిర్మాణ ప్రాధాన్య తను ఎత్తి పట్టాడు. 4).సరైన విప్లవ తాత్విక సిద్ధాం తాలను రూప కల్పన చేస్తేనే సరిపోదనీ, విప్లవ ఆదర్శాలతో కూడినకమ్యూనిస్టు జీవితాన్ని ఆచరిస్తూ, సామాన్య ప్రజలకు పార్టీ నాయకత్వాన్ని అందిం చాలనీ, తానుస్వయంగా ఆచ రించి బోధించాడు. 5).సోషలిజం వచ్చిన తర్వాత కూడా స్మోల్నీ భవన్ లో నిరా డంబరంగా జీవించాడు. 6).మొత్తం 14సామ్రాజ్యవాద రాజ్యాల ముట్టడిలో తొలి సోష లిస్టు రాజ్యం ఆర్థికంగా చితికిన కాలంలో దేశప్రజలతో పాటు నాసిరకం రేషన్ తిండితో సరి పెట్టుకొని బ్రతికిన కుటుంబం లెనిన్ ది. 7).రష్యా దేశ ప్రజలందరూ రొట్టె లతో బ్రతికే రోజుల్లో రష్యా సోష లిస్టు విప్లవరాజ్యాధినేతగా కేకు లు తినే నైతిక హక్కు తనకు లేదని వాటిని తోసిపుచ్చిన ఆదర్శ విప్లవ మూర్తి లెనిన్. ఒకవైపు లైన్ రీత్యా సిద్ధాంతా న్ని , మరోవైపు లైఫ్ రీత్యా జీవితాచరణతో ప్రజల నాడిని పట్టుకొని, ప్రజల హృదయాల్ని గెలుచుకుని తిరుగులేని నాయ కుడిగా ఎదిగీ,చారిత్రక, రాజ కీయ గుణపాఠాలకీ చిరునా మా ఐన లెనిన్ విశిష్ట విప్లవ జీవితం నుండి మనం నేర్చుకుందాం!. అందుకై లెనిన్ 155వ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుని,విప్లవ స్ఫూర్తిని పొందుదాం.లెనిన్ విప్లవ కార్మిక వర్గ రాజకీయా లను సరిగ్గా అన్వయించు కొంటూ ముందుకేగుదాం !. ్నఅమర్ రహే! కామ్రేడ్ లెనిన్. కా,లెనిన్ జీవితకథ.:-వోల్గానది తీరాన సింబిర్స్క్ నగరంలో మరియా-ఇల్యానికో లాయెవిచ్ దంపతులకు 1870 ఏప్రిల్ 22న లెనిన్ (వ్లదిమిర్ ఇల్యానొవ్) మూడవ సంతానం గా జన్మించాడు. లెనిన్ తల్లి మరియా : తన ఆరుగురు పిల్లల (అన్నా,సాష, లెనిన్, ఓల్యా, మీత్యా,మరి యా) కోసం అస్తమానం కుట్టు మిషన్ పనిలో బట్టలు కుడు తూనే ఉండేది.తన కూతుళ్ళకు కూడా బట్టలు కుట్టడం నేర్పిం చింది.ఆమె ఇతర వేరువేరు భాషలు కూడాతెలుసు కోవాల నే అభిప్రాయం కలిగి ఉండేది.తండ్రి ఇల్యానికో లాయె విచ్ : మండల పాఠశాలల డైరెక్టర్. రైతు కొడుక్కి (పిల్లల కు)తాను చదువు చెబుతున్నా నని,ప్రజలకు మేలు చేసేందుకు జీవించాలని,విప్లవకారులు ప్రజల రక్షకులు అని అతను ఎంతో సంతోషంగా చెప్పేవారు, ప్రజలకోసం ఆయన ఎంత గానో



పనిచేసేవారని,ప్రజల్లో ఆయనకు ఒక మహాపురుషుడు అనే పేరుండేదని బహోత్నికోవ్ లెనిన్ తో చెప్పారు. లెనిన్ చిన్నతనంలో తన సోదరీ.సోదరులు,తండ్రితో జరిపిన సంభాషణ:-1).ఈ భూమ్మీద జీవకోటి ఎలా ఆరంబ మయ్యింది. మనమిక్కడ ఎందుకున్నాము?. మన ప్రయోజనం ఏమిటీ. మనజీవితాలకు అర్థం ఏమిటని ఆలోచించి సమాదానాలు కనుగొనడం. కష్టించి పని చేయడంలో ఎంతో ఆసక్తిని కన బరిచేవాడు. 2).దొబ్రొల్యూబొవ్.పీసరేవ్.బెలిన్ స్కీ. గేర్ త్సెన్ లాంటీ విప్లవ ప్రజాస్వామిక వాదుల గ్రందాలు చదివి. పాఠశాలలో ఎన్నడూ నేర్చుకోజాలని విషయాలను తెలుసుకున్నాడు.అవి ఆనాటి సామా జిక వ్యవస్థలోని అన్యాయాలను గురించి లెనిన్ కళ్ళు తెరిపించాయి. 3).లెనిన్ తో అతని తండ్రి నేను ఇప్పు డే స్టెప్పిలోని ఒక గ్రామం నుంచి వచ్చా నంటూ ఆ గ్రామ పెద్ద ఆ గ్రామాన్నంత టిని తన కాళి చెప్పు కింద పెట్టుకున్నాడని, గ్రామ రైతులెవరూ అతనితో ముఖాముఖి మాట్లాడడానికి సాహసించరనీ, ఎందుకంటే వారికి సొంత భూమి కొద్దిగానే ఉంటుంది. భూమి అంతా జమీందార్లదే,జనవరి నెల వచ్చేసరికి పేదకుటుంబాలకు ధాన్యం మిగులదు, దాంతో ఆ గ్రామ పెద్ద పాఠశాల టీచర్ అతనితో ఇచ్చకాలాడటం లేదని, ఆమె అంటేనే అతనికి గిట్టడంలేదు. అందుకే ఆ టీచర్ను సతాయిస్తున్నాడు. ఎలాగంటే అత్యంత నిర్మానుష్యమైన ప్రదేశంలో,స్కూల్ భవనం ఉన్నది. ఈదురుగాలు ల కు గురిఅవుతూ ఉంటుంది,టీచర్ కోసం చిన్నగది ఉంటుంది కానీ, ఆమె చదువుకోవడానికి వార్తా పత్రికలు గానీ, పుస్తకాలు గాని లేవు.చలి కాలంలో చలిమంట వేసుకో వడానికీ వంటచెరుకు లేదు.ఇక ఊహించుకోండి.. అని చెప్పగానే లెనిన్ తన 9ఏండ్ల చిరుప్రాయంలోనే తనతండ్రిపై నీవు వెంటనే టీచర్ను సమర్థించి ఉండాల్సిందని బిగ్గరగా అరిచి ఒక మహిళపై జరిగిన వేధింపుల పట్ల తీవ్రంగా స్పందించాడు. 4). తన తండ్రి చెప్పిన విప్లవకారులు ప్రజల రక్షకులు,ప్రజలకు మేలు చేసేందుకు జీవించాలీ,అనే విషయాల గురించి ఎక్కువగా ఆలోచించడం మొదలు పెట్టాడు.వాటిపట్ల అవగాహన ఏర్పడి నప్పటికీ విప్లవాత్మక కార్యకళాపం అంటే ఏమిటో లెనిన్ కు మొదట తెలి యదు. ధనికులు సోమరిపోతుల్లా ఉన్నారు. కానీ వారే అన్ని సౌఖ్యాలు పొందుతారు. పేదలు ఎముకలు విరిగేటట్లు పనిచేస్తున్నారు. అయినా వారికి కనీస సౌకర్యాలులేవు. దేవుడు అంటే నమ్మకం లేదు.జార్ చక్రవర్తి అంటే అయిష్టం. కానీ దీని కంతటికీ వ్యతిరకంగా పోరాటం సాగించడం ఎలాగో తెలియదు.జీవితంలో జరిగే అన్యాయాల గురించి ఎంతగానో ఆలోచించేవాడు. ఈ క్రమంలోనే 1887 మార్చి 1వ తేదీన ఒక విద్యార్థి బృందం మూడవ జార్ చక్రవర్తి (అలెక్సాండ్ర్) హత్యకు ప్రయత్నించారని,ఆహత్యా ప్రయత్నంలో పాల్గొన్న ఐదుగురు విద్యార్థులు ఉరితీయ బడ్డారు. అనే బహిరంగ ప్రకటనను చదివాడు. పట్ట ణమంతా పోస్టర్స్ ను అతికించారు. వాటిల్లో ప్రభుత్వ పాఠశాలల మండల డైరెక్టర్ గారి తెంపరైన కుమారుడు కూడా ఉన్నాడని అందులోవ్రాసి ఉంది. దానిలో సెకండరీ స్కూల్ లో బంగారు పథకం తో ఉత్తీర్ణుడై సెంట్ పీటర్స్ బర్గ్ విశ్వ విద్యాలయంలో చేరిన తన అన్న "సాష" కూడా ఉన్నాడని లెనిన్ గ్రహించాడు. సాషని ఉరి తియ్యటంతో లెనిన్ తల్లిని ఎవ్వరూ పలుకరించటం కూడా లేదు, పలుకరించ కుండా ఉండేందుకే లెనిన్ తల్లి కనబడగానే రోడ్డుకి అవతలి వైపుగా తొందర, తొంద రగా వెళ్లి పోయేవారు.ఆమెతనకొడుకు జార్ ను చంపేందుకు జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నాడని, అందువల్లనే తన కొడుకును జారు ప్రభుత్వం ఉరితీసి చంపివేసిం దని తెలిసినా, ఏనాడు కూడా ఆమె నామోషిగా బాద పడలేదు.ఆమె మనోభావాన్ని, ఆత్మగౌరవాన్నిఏమాత్రం తగ్గించుకోలేదు. అంతేగాక ఆమె తలపైకెత్తి సగర్వంగా నడిచి వెళ్ళేది. 6).లెనిన్ జామెట్రీలోనూ, ట్రిగ్నామెట్రీ లోనూ ప్రథమ స్థానం విద్యార్థి,ఈ సమయంలోనే లెనిన్ కూడా చదువులో ఉత్తమశ్రేణిలో ఉత్తీర్ణుడై నాడు, అందుకు అతనికి వచ్చిన బంగారు పతకాన్ని ఇవ్వడానికి కూడా ఉరితీయ బడిన అతని తమ్ముడనీ, ఆ పతకాన్ని ఇవ్వాలా! వద్దా!.అని చాలా ఆలోచించా రు. చివరికి ఇచ్చారు. 7). లెనిన్ తన అన్న గురించి: సాష నువ్వు జారును ద్వేషించినావు సరే, అతన్ని చంపాలనుకున్నావు, చంపడం వల్ల దేశంలోని పరిస్థితులు మారిపోతా యని,అది ప్రజలకు ఇంత కంటే మంచి జీవితాలను ప్రసాదిస్తుందని అనుకు న్నావు.ఆరు సంవత్సరాల క్రితమే విప్లవ కారులు రెండవ అలెక్సాండ్ర్ ను హత్యచేసారు.పరిస్తితి ఏమైనా మెరుగైందా?.ఏమి కాలేదు. పాత జార్ స్థానాన్ని కొత్త జార్ తీసుకున్నాడు. రెండవ అలెక్సాండ్ర్ పరిపాలన క్రింద కంటే మూడవ అలెక్సాండ్ర్ క్రింద పరిస్థితులు ఏమైనా మెరుగయ్యా యా అంటే "పిసరు" కూడా కాలేదు.అంటే నీ పోరాట పద్ధతి సరైనది కాదన్నమాట!. మరో మార్గం ఉండితీరాలని అనుకొంటూ అటువైపుగా ఆలోచనా చేయసా గాడు లెనిన్. 8).కజాన్ విశ్వవిద్యాలయంలో "లా" కోర్సు లో చేరాడు. సీంభీర్స్ సెకండరీ పాఠశాలలో విద్యార్థిగా ఉన్నప్పటికంటే ఇక్కడ ఎక్కువ స్వేచ్ఛ ఉంటుందని అనుకున్నాడు.కానీ అతడు పొర బడ్డాడు.ఇక్కడి విశ్వ విద్యాలయ సూపర్ వైజర్లు ప్రతీ విద్యార్థి కార్యకళా పాల గురించి,మాటలు గురించి ఎల్లప్పుడూ తెలుసుకుంటూ ఉంటారు. ఎవరైనా జార్ కు గాని,జార్ ప్రభుత్వానికి గాని వ్యతిరేకంగా మాట్లాడుతు న్నారేమోననీ జాగ్రత్తగా కని పెడుతూ ఉంటారు. పేద విద్యార్థుల విషయంలో చదువు చెప్పడానికి తీసుకునే రుసుము అనేక సార్లు పెంచబడినందు వలన వాళ్ళు చదువు కోవడం కష్టం అయ్యింది. కజాన్ విశ్వ విద్యాలయంలో జీవితం జీవితఖైదులో ఉన్నంత కఠినంగా ఉండేది. 9).లెనిన్ తన 18వ ఏటనే 1887 డిసెంబర్ 4న జరిగిన విద్యార్థి తిరుగుబాటులో పాల్గొన్నందుకు లెనిన్ ను విశ్వ విద్యాల యం నుండి వెళ్ళగొట్ట బడ్డాడు. అదే రోజు రాత్రి పోలీసులు లెనిన్ ఇంటికి వచ్చి విప్లవ రాజకీయా ల్లో పాల్గొన్నాడనే నెపంతో అరెస్టు చేశారు. కొద్ది రోజుల తర్వాత కొకుష్కినో గ్రామానికి వెల్లగొట్ట బడ్డాడు. అక్కడ లెనిన్ నిరంతరం పోలీసు నిఘా క్రిందే గడుపాల్సి వచ్చింది. ఈ సమయాన్నే విప్లవ మార్గాన్ని ఎంచుకున్నాడు.ప్రతి దినంలోనూ ఎక్కువ సమయం పుస్తకాలు చదవడంతోనే గడిపేవాడు. 10).లెనిన్ అభిమాన రచయిత చెర్నిషేవ్ స్కీ :-రష్యాలో ఆనాటి సాంఘిక వ్యవస్థ ను అత్యంత స్పష్టంగా వివేచన చేశాడు. జార్ ఉన్నతాధికారులు, ప్యాక్టరీ యాజమానులు, భూస్వాములు, రష్యా దేశాన్ని పరిపాలించే వారు. మరోవైపున కార్మికులు,కర్షకులు నికృష్ట మైన జీవితాలను గడిపేవారు.చెర్నిషేవ్ ఈ దురన్యాయాలను తూర్పార పట్టా డు. దీనికి పరిష్కారం వర్గ పోరాటం, విప్లవం మాత్రమేనని రుజువు పరిచా డు. ఆయన రచనలను వొలోద్య పదేపదే చదివేవాడు,చదివిన ప్రతీసారి ఏదో ఒక కొత్త విషయాన్ని కనిపెడుతూ ఉండేవాడు.చెర్నిషేవ్ రచనలు, ఉప న్యాసాలు,విప్లవ బావాలు లెనిన్ భావనను ఉద్రిక్త పరిచాయి. 11).లెనిన్(వొలోద్య)కు చాలా ఆలోచ నలున్నాయి.అతని పతకాలు కూడా అంతే.12). లక్ష్యం. విప్లవ పోరాటమే లెనిన్ జీవితలక్ష్యం. అతను తన జీవితాన్ని ప్రజలకు స్వాతంత్రాన్ని,సౌఖ్యాన్ని చేకూ ర్చేందు కు గాను జార్ కు, ధనికులకు వ్యతి రేకంగా సాగే పోరాటానికి తన జీవితాన్ని అర్పించ దలుచుకున్నాడు. అతని జీవిత లక్ష్యం విప్లవ పోరాటం కానీ జీవనం గడిపేందుకు ఏదో సాధనం ఉండాలి కదా. అందుకని అతను తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేసి ఏదో ఒక వృత్తిని అవలంబించాల్సివచ్చింది. 13).నిజమైన తన జీవిత కృషిని, విప్లవం కోసం కృషిని ఆయన ఇక్కడే ప్రారంభించాడు. న్యాయవాద పరీక్ష పాసై తన సోదరి (చెల్లెలు ఓల్యా)వద్దకు వెళ్ళాడు.ఆమె జ్వరంతో ఉంది.ఆమె పరిస్థితి క్షీణించింది.ఆమె1891 మే 8న సాష ఉరితీయబడిన తర్వాత సరిగ్గా నాలు గు సంవత్సరాలకు మరణించింది. ఓల్యాను సమాధి చేసిన అనంతరం అతని తల్లీ ప్రస్తుతం తమ మిగతా కుటుంబం ఉంటున్న సమారకు తిరిగి వెళ్ళాడు. ఆయన సమారలో గడిపిన పది సంవత్సరాలు చాలా ముఖ్యమైనవి. తన న్యాయవాద పరీక్షకు అక్కడే సిద్ధమయ్యాడు.కారల్ మార్క్స్ రచన ల అధ్యయనం ప్రారంభించాడు. 14).మార్క్స్ క్యాపిటల్ చదివినప్పుడు దిగ్భ్రాంతి చెందాడు. మార్క్స్ ఉప దేశాలలోని సత్యం,సుస్పష్టం ఇందులో (కాపిటల్ లో) మార్క్స్ పెట్టుబడిదారు ల పై కార్మికవర్గం విజయం సాధించు తుందని, అధికారాన్నంతటినీ తన హస్తగతం చేసుకొని, ఈ భూగోళం మీద ఒక కొత్త, కమ్యూనిస్టు సమాజా న్ని నెలకొల్పుతుందని నిరూపించాడు. ఇక లెనిన్ కు తన మార్గం ఎంపిక అయింది. దాని నుండి ఇక తానెప్పు దూ వైదొలగలేదు. 15).మార్క్స్ అనుచరులను మార్కిస్టులని అంటారు. లెనిన్ మార్క్సిస్టు అయ్యాడు. సమారలోనీ ఒక రహస్య మార్క్సిస్టు అధ్యయన బృందంలో చేరాడు. ఆయన కార్య కలాపాలు బైటపడి ఉంటే అరెస్టు అయ్యేవాడు. సమార లో విచారణ న్యాయవాదిగా చాలా కేసులలో స్థానిక రైతుల తరుపున, పేద ప్రజల తరపున వాదించాడు. న్యాయవాదిగా పని చేస్తూనే తన రాజకీయ అధ్యయనాన్ని కొనసాగించాడు. 16).మార్క్స్ ఉపదేశాలను మనం కార్మికుల్లోకి తీసుకెళ్లాలి. మనం కార్మికు లతో ఏకమై విప్లవానికి సన్నాహాలు ఆరంభించాలి!.అని కార్మిక వర్గవిముక్తి పోరాట సంఘం ఏర్పడింది. 17)."రష్యన్ కార్మికుడు విజయవంత మైన కమ్యూనిస్టు విప్లవానికి బాహాట పు రాజకీయ పోరాటం అనే తిన్నని మార్గాన్ని అనుసరిస్తాడు" అని ఆయన రాసిన గ్రంథం కమ్యూనిస్టు విప్లవం కోసం ముందుకు సాగవలసిందిగా రష్యన్ కార్మికులకు విజ్ఞప్తి చేసింది. అంతకు ముందు ఎవ్వరూ కూడా రష్యన్ కార్మికులకు అంత ధైర్యంగా చెప్పలేదు. 18).కేవలం 24 ఏళ్ల వయసు లోనే నాలుగు కరపత్రాలు వ్రాశాడు. %ఖ%)బానిసత్వం నుంచి తమ్ము తామే విముక్తులను గావించు కోకపోతే ఇతరులెవరూ ఆ పనిచేయరు. దానికై %ఎ%)కార్మికులు నిర్మాణ యుతులు కావాలి. %ష%).వట్టి చేతులతో పోరాడటం సరికాదు. %ఒ%).మీరు మమ్మల్ని అణచలేరు. 18).1895 డిసెంబర్ 8న పోరాట సమితి సమావేశం జరిగింది. దానిలో "రహస్య పత్రిక"గురించి చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. అదే రోజు రాత్రి లెనిన్ తన రూంలో అరెస్టయ్యాడు. ఖైదీ కొట్టు నెం-193. అదే రోజు మరో 160 మంది అరెస్టు చేయబడ్డారు. జైలు నుంచి కరపత్రా లను (పాలతో వ్రాసి)పోరాట సమితికి పంపుతున్నాడు. పోరాట సమితి కార్యకలాపాలు సాగుతూనే ఉన్నాయి. సమ్మెలు,లాకౌట్ లు కొనసాగుతూనే ఉన్నాయి. 19).1898మే7న లెనిన్ తనకు కాబో యే భార్య నదేజ్దాకొన్ స్తంతినోన్నా ఏ నాద్యా కూడా విప్లవ కార్యకలాపాలలో బాగంగా అరెస్టు చేయ బడి సెయింట్ పీటర్స్ బర్గ్ జైళ్ళో నిర్బంధించబడింది. 20).మేడే దినోత్సవం ఘటనలు:- లెనిన్ ఇంటిపై దాడిచేసి, సోదా చేయడం జరిగింది. 21)."అగ్నికణం నుంచి మహా జ్వాల రగులుతుంది." ఇస్క్రా రహస్య పత్రిక అది ఎవరి వద్ద ఉన్న వారు అరెస్టు చేయబడతారు.22).లెనిన్ తన 35 ఏళ్ల వయసులో జర్మనీ వెళ్ళాడు అక్కడ ఇస్క్రా రహస్య పత్రికను ముద్రించాలని నిర్ణయించబడింది. ఇస్క్రా పత్రికా ముద్రణా కాగానే ఇప్పుడు మనకొక మన సొంత కార్మిక విప్లవ పత్రిక ఉందని అనుకున్నాడు. 23).ఇస్క్రా పత్రిక సంపాదకుడు లెనిన్:- ఈ వార్తా పత్రిక కార్మికుల, కర్షకుల పరిస్థితులలోనూ,జీవన పరిస్థితుల లోనూ జరిగే అన్యాయాల గురించి వారి కళ్ళు తెరిపించింది. వారిని దోచుకుంటూ ఉన్న జారిస్టు ప్రభుత్వా నికి,భూస్వాములకు,ఫ్యాక్టరీ యజమానులకు వ్యతిరేకంగా పోరాడ మని ఇస్క్రా బోధించింది. వారందరినీ ఒక రాజకీయ పార్టీగా ఐక్యమై,రానున్న విప్లవానికి సన్నద్ధులు కావాలని ఆ వార్త పత్రిక విజ్ఞప్తి చేసింది. 24).కార్మికుల వార్తాపత్రిక అయినా ఇస్క్రా చే ఉద్దీపింపజేయబడి ఒక మహత్తర మైన విప్లవోద్యమం రష్యా లో శక్తిని పుంజుకుంటున్నది.ప్యాక్టరీల నుంచి మిల్లులు నుంచి కార్మికులచే వ్యాసాలు పంపబడేవి వ్లాదిమిర్ ఇల్యీష్(లెనిన్)ఇస్క్రా కోసం వ్రాసే వ్యాసాలే గాక గ్రంథాలను కూడా వ్రాశాడు. 25).1901 డిసెంబర్ లో వ్లాదిమిర్ ఇల్యీష్ తన రచనల కింద లెనిన్ అనే పేరుతో సంతకాలు చేయనారంభించాడు. 26).బోల్షెవిక్ లుగా పరిణితి చెందిన ఇల్యీష్ దంపతులు మొదట సుందర మైన జెనీవా సరస్సు ఒడ్డున గల జెనీవా నగరంలో..మ్యూనీచ్ లో నివసించే వారు. మ్యూనీచ్ పోలీసులు త్వరలోనే ఇస్క్రా సంగతిని పసి గట్టా రు.అందుకని వారు వూరు విడిచి పెట్టి లండన్ కు వెళ్ళవలసివచ్చింది.ఒక సంవత్సరకాలం పాటు పత్రికను లండన్ నుండి నడిపారు.ఇంగ్లాండ్ లోకూడా ఉండటం ప్రమాదకరం అయ్యింది.తిరిగి జెనీవా సమీపంలోని సెషేరోన్ కు తీసుకువచ్చింది పత్రికా.27).1903 లో శ్రామిక వర్గ పార్టీ మేనిఫెస్టో, పార్టీని నిర్మించే విదానం గురించి వివరిస్తూ ఏం చేయాలి? అనే గ్రంథాన్ని రచించాడు. 28).1903జూలైలో రష్యన్ కామ్రేడ్స్ అధికంగా రావడంతో సషేరోన్ గ్రామం లో పెద్ద చర్చ అయింది.పార్టీ రెండవ మహాసభకు వస్తున్నారని ఆ గ్రామస్తు లకు తోచలేదు. ప్రతినిధులు బెల్జియం రాజధాని బ్రస్సెల్స్ లో పెద్ద పిండి గిడ్డంగిలో రహస్యంగా పార్టీ రెండవ మహాసభ జరిగింది. 29).ఈమధ్య కాలంలో 37 సమావేశాలు జరిగాయి.వాటిల్లో 120 సార్లు ప్రసంగించాడు.పోలీసులు రావడంతో మహాసభను మరో చోటికి మార్చవలసి వచ్చింది. లండన్ లో కొనసాగాయి. బోల్షి విక్కుల అండదండలతో లెనిన్ విజయం సాధించాడు. 30).1905 జనవరి 9న సెంట్ పీటర్స్ బర్గ్ లో వెయ్యి మంది కార్మికులు చంప బడ్డారు.మరో ఐదువేల మందికి పైగా గాయపడ్డారు. 31).మెన్షివిక్కులు ఇస్క్రా పత్రికను కైవసం చేసుకున్నతర్వాత"వ్ప్యోర్యేద్" (ముందడుగు)పత్రిక తెచ్చాడు.రష్యాలో అంతర్యుద్ధం మొదలైంది తిరుగుబాటు ప్రారంభ మైంది.32).సముద్రంపై ఎర్ర జెండా:-1905 జూన్ 14న జార్ జెండా స్థానంలో నావికులు స్వంత విప్లవ అరుణ పథకాన్ని ఎగరవేశారు. 11 రోజులు 11 రాత్రులు ధనికులను భయ పెట్టావు. విప్లవ పతాకం పట్ల నీవు విశ్వాసం చూపావు, నీ పేరు చరిత్రలోనిలిచేఉంటుంది , నీవు యుద్ధ నౌకవి అని లెనిన్ ను కొనియాడారు. 33).రహస్య సమావేశాలు, మాస్కో:- పీటర్ బూర్ ఎక్ ప్రెస్ లో ఈ సమ్మె మూలంగా లెనిన్ జెనీవా నుండి రష్యాకు వచ్చా డు.భార్యాభర్తలు ఇరువురూ పేర్లు మార్చుకొని రష్యాలోనే ఉన్నారు. 34).1905 డిసెంబర్ 7న మాస్కోలో మరో సమ్మెకు పిలుపునివ్వ బడింది. అప్పుడే కార్మిక సాయుధ కార్మిక దళాలు కా ర్యా చ ం ణ క ం పూనుకున్నాయి. కార్మికులు ఆయుధాలు చేతపట్టారు. సరైన పనేనని లెనిన్ నొక్కి చెప్పాడు. అక్టోబర్ విప్లవం విజయవంతమైంది. కార్మిక వర్గ నాయకత్వాన రష్యాలో ఎర్రజెండా రెపరెప లాడింది..విజయ వంతంగా యు.ఎస్. ఎస్.ఆర్ ఏర్పడింది.




గడ్డం.సదానందం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్
తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు
సెల్ నెం: 9398188064.

## ఇంటర్ సెకండ్ ఇయర్ లో ప్రతిభ కనబర్చిన చిత్తలూరు విద్యార్థిని రాగశ్రీ



**శాలిగౌరారం ఏప్రిల్ 22,తెలంగాణ సేన :** శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామానికి చెందిన మీసాల ఇందిర-యాదయ్య దంపతుల కుమార్తె రాగశ్రీ ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో ఎంపీసీ విభాగంలో 986 మార్కులు సాధించి రాష్ట్రంలోనే ప్రతిభ కనబర్చింది.చిన్నప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాల లో క్రమ శిక్షణ కష్టపడి చదువుతూ హైదరాబాద్ లోని సరూర్ నగర్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ కాలేజీ లో ఇంటర్ లో సీటు సాధించింది. మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో మీసాల రాగశ్రీ వెయ్యి మార్కులకు గాను 986 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా రాగశ్రీ ని పలువురు అభినందించారు.రాగశ్రీ జెఈఈ మెయిన్స్ లో కూడా అర్హత పొందింది.

## వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు ఘన సన్మానం



**తెలంగాణ సేన న్యూస్ :** కష్ట కాలంలో పార్టీకి వెన్నంటే ఉంటూ ఎన్ని అడ్డంకులు వచ్చినప్పటికి కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్నవాళ్లకు ఎప్పటికైనా పదవులు వస్తాయని కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్ అన్నారు.వంటిమామిడి డైరెక్టర్లుగా నియామకం అయిన ర్యాకం యాదగిరి,పత్తి నర్సింలు,శంకర్ గుప్తలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రమించారు,ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు పదవులు రావడం చాలా సంతోషకరం అని అన్నారు, పదవికి వన్నె తెచ్చే విధంగా ముందుకు సాగాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు అనంతరం వారికి అభినందనలు తెలిపారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్ గౌడ్,తాజా మాజీ సర్పంచ్ తిరుమలరెడ్డి, తిరుపతి రెడ్డి, కొండల్ రెడ్డి, నర్సింలు,స్వామి,మల్లేష్ నాగరాజు,రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిఘా వ్యవస్థ అంతా అస్తవ్యస్తంగా మారింది..!!

### నేల చూస్తున్న నిఘా నేత్రాలు....!!!
### సీసీ కెమెరాలున్నాయి.. కానీ పనిచేయవు....!!!
### నిద్రపోతున్న సీసీ కెమెరాలు....!!!!





**రిపోర్టర్ కుర్మతి రమేష్ ఏప్రిల్ 22:- తెలంగాణ సేన :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో చోరీలు.. నేరాల సంఖ్యను తగ్గించాలని ఏర్పాటు చేసిన నిఘా నేత్రాల నివ్వుకుండి పోయాయి. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలల్లో చాలా చోట్ల వీటిని ఏర్పాటు చేశారు. ప్రధానంగా పోలీసుల ప్రోద్బలంతో ఆయా మండలాల్లోని ప్రజా ప్రతినిధులు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ముందుకు రావడంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరాల వ్యవస్థ పూర్తిగా మూలన పడడంతో ప్రజా ప్రతినిధులు, కొందరు దాతలు చేసిన సహకారమంతా బూదిదలో పోసిన పన్నీరైంది. ఒక్కసీసీ కెమెరా వంద మంది పోలీసులకు సమానం అన్న సూక్తిని పలు సందర్భాల్లో పోలీసు అధికారులు వల్లించినా ఆచరణ లో సరైన పర్యవేక్షణ లేక పోవడంతో నిఘా వ్యవస్థ అంతా అస్తవ్యస్తంగా మారింది.మండల కేంద్రంలో అంతంత మాత్రమే మారుమూల గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల సంగతి అటుంచితే. మండల కేంద్రంలో ఏర్పాటు చేసినవి కూడా అంతంత మాత్రంగానే పని చేస్తున్నట్లు తెలుస్తున్నది. మండల వ్యాప్తంగా 137 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. మొదట్లో బాగానే పని చేసినా వాటి పర్యవేక్షణకు నిధులు, ప్రత్యేక సిబ్బంది లేక పోవడంతో ప్రస్తుతం చాలా గ్రామాల్లో సీసీ కెమెరాలు పని చేయడం లేదు. దీంతో ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఎటువంటి సాక్షాలు లభించక ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మొత్తం 73 కెమెరాల కోసం రూ. లక్షల్లో విరాళాలను సేకరించారు. అయితే అందులో 64 కెమెరాలే పని చేస్తుండడం గమనార్హం కానీ అప్పట్లో నాణ్యమైన కెమెరాలను ఏర్పాటు చేయలేదన్న విమర్శలు కూడా అప్పట్లో వెలువడ్డాయి. అందువల్లే కెమెరాలు సక్రమంగా పనిచేయడం లేదని, తక్కువ దూరంలోనే కెమెరాల్లో వీడియోలు నమోదు అవుతున్నట్లుగా గుర్తించారు. గ్రామాల్లోని కెమెరాలు పని చేయకపోయినా కనీసం మండల కేంద్రంలోనైనా నిఘా వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.సీసీ కెమెరాలున్నాయి.. కానీ పనిచేయవు!మండల పరిధిలోని కొన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. మరి కొన్ని గ్రామాల్లో అసలు సీసీ కెమెరాలే లేవు కొన్ని రోజుల క్రితం వ్యవసాయ బావుల దగ్గర, మోటార్ల దొంగతనం మరియు రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనాలు తాళం వేసి ఉన్న ఇండ్లలో దొంగతనాలకు ఇటీవలే మిట్ట మధ్యాహ్నం డబ్బులు దొంగతనాలు జరిగిన విషయం అందరికీ తెలిసిందే చివరికి పోలీసులు చాకచక్యంగా మోటార్ల దొంగతనం చేదించిన విషయం తెలిసినదే కానీ మిగతా వాటికి ఇప్పటి వరకు జాడ లేదని అనే అ గ్రామాల్లో నిఘా నేత్రాలుంటే దొంగలను పట్టడం సులువుగా అవుతుందేమోనని ప్రజలు. భావిస్తున్నారు. ప్రతి గ్రామాల్లోసిసి కెమెరాల ఏర్పాటు ఉంటే నేర నియంత్రణ కొంతమేరకు అయినా తగ్గించవచ్చు అని పోలీసు శాఖ ఇటు ప్రజలు భావిస్తున్నారు కాలం చెల్లిన సీసీ కెమెరాలను కొత్తవి అమర్చాలి. అధికారులు, పోలీసులు పట్టించుకుంటేనే ఇవన్నీ సాధ్యం, సీసీ కెమెరాల ఏర్పాటు వెనుక ఉన్న లక్ష్యం నెరవేరేదీ ఎప్పుడో నేది చూడాలి?సిసి కెమెరాలను పునరుద్ధరిస్తాం.మండల పరిధిలో అక్కడక్కడ సీసీ కెమెరాలు పని చేయడం లేదు వీటి నిర్వహణ, పునరుద్ధరణ కోసం ప్రయత్నం చేస్తాం. వ్యాపారస్తులు, ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి వీటి మరమ్మతు, నిర్వహణ అంశాలను చర్చిస్తాం. వీలైనంత త్వరగా సీసీ కెమెరాలు మరమ్మత్తులు చేయిస్తాం ఎవరైనా దాతలు ఉంటే ముందుకు రావాలని ఎస్. ఐ జగన్ ప్రజలను కోరారు. దొంగతనాల పై ప్రత్యేక నిఘా ఉందని తెలిపారు.సంస్థాన్ నారాయణపురం జె. జగన్, ఎస్ ఐ.

## బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ ల కు ఘన సన్మానం

### విశ్వకర్మ వడ్రంగి సంఘం అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు చిన్నోజు నరేంద్ర చారి ,పాములపర్తి లక్ష్మీనారాయణ



భువనగిరి ప్రతినిధి,తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 22 : బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ,ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ లను విశ్వకర్మ వడ్రంగి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం పట్టణంలోని ఎస్వీ హెూటల్లో జరిగిన కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిన్నోజు నరేంద్ర చారి ,పాములపర్తి లక్ష్మీనారాయణ లు ఒక ప్రకటనలో తెలిపారు. భువనగిరికి వచ్చిన సందర్భంగా పట్టణ విశ్వబ్రాహ్మణ బంధువులు సాధారణంగా హాహ్వానించి స్థానిక ఎస్ వి హెూటల్లో వారికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణ విశ్వకర్మ వడ్రంగి సంఘం , ఉపాధ్యక్షులు బాషపల్లి ఆంజనేయులు, , కోశాధికారి రాళ్ల బండి శ్రీధర్ చారి, జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు వడ్లకొండ ఉపేందర్ చారి, విశ్వకర్మ వడ్రంగి సంఘం గౌరవ అధ్యక్షులు చెన్నోజు బ్రాహ్మ చారి, జనగాం నర్సింహా చారి, కొల్లోజు వెంకటచారి, సహాయ కార్యదర్శులు బాషపల్లి లక్ష్మణా చారి, కాసోజు పాండురంగ చారి మరియు కలకొండ నాగార్జున చారి తదితరులుపాల్గొన్నారు.

తెలంగాణ సేన
బుధవారం 23 - 04 - 2025

# పాతికేండ్లలో రెండు పరివర్తనలు




తెలంగాణ భూమి తన పరివర్తన కోసం 18వ శతాబ్ది ఆరంభం నుంచి 20వ శతాబ్ది చివరి వరకు మూడు శతాబ్దాల పాటు పాలకులతో అనేక సాయుధ సంఘర్షణలు సాగించింది. ఈ సుదీర్ఘ కాలంలో ప్రజల పోరాటాలు సర్వాయి పాపన్న నుంచి నక్సలైట్ పోరాటం దాకా పలు సందర్భాలలో కనిపించాయి. కొన్ని మధ్యయుగాల రాచరిక ఫ్యూడల్ వ్యవస్థలతో కాగా, మరికొన్ని స్వాతంత్ర్యానంతరం ఆధునిక పార్లమెంటరీ ప్రజాస్వామ్య దశలో. స్థానిక ఫ్యూడల్ వర్గాలతో పాటు అంతర్గత వలస పాలకులతో. ఈ 300 ఏండ్ల దశ నుంచి తెలంగాణ పరివర్తనా ఆరాటం 21వ శతాబ్ది ఆరంభంలో బీఆర్ఎస్ స్థాపనతో నిరాయుధ శాంతియుత ఉద్యమ దశలోకి పరివర్తన చెందింది. 2014లో లక్ష్యాన్ని సాధించింది. గత పాతికేండ్లలో ఇది మొదటి పరివర్తన కాగా, స్వరాష్ట్ర సాధన తర్వాత నుంచి తన వర్తమానాన్ని, భవిష్యత్తును తాను తీర్చిదిద్దుకునే రెండవ పరివర్తనా దశలోకి ప్రవేశించింది. స్వల్పకాలంలోనే అనేక విజయాలు సాధించింది. గత పాతికేండ్ల ఈ రెండు పరివర్తనల నాయకత్వం కేసీఆర్ ఆధ్వర్యాన బీఆర్ఎస్‌దే. ఆ విధంగా గత కాలపు మూడు వందల సంవత్సరాల అనిశ్చిత దశ తిరుగులేని విధంగా ముగిసిపోయి, తెలంగాణ కోరుకున్న ఒక కొత్త దశ ఆరంభమైంది. తెలంగాణ పరివర్తనకు ఆ విధమైన నాయకత్వం వహించిన బీఆర్ఎస్ పార్టీ తన రజతోత్సవాన్ని (2001-25) ఈ నెల 27న ఈ గడ్డకు చారిత్రక కేంద్రమైన వరంగల్లులో జరుపుకోనున్నది. ఆ వివరాలలోకి వెళ్లటానికి ముందు, గతం గురించి కొంత క్లుప్తంగానైనా చెప్పుకోవటం అవసరం. దక్కన్ పీఠభూమిలో భాగమైన తెలంగాణ వర్షాభావాలు, రాతి నేలలు, కొన్ని ప్రాంతాలలో అడవులు, రెండు పెద్ద నదులున్నా అభివృద్ధి కాని సాగునీటి వనరులు, చెరువులూ బావుల కింద పరిమిత వ్యవసాయం వంటి సమస్యలు ఒకవైపు ఉండగా, స్థానిక ప్రభువులు, ఫ్యూడల్ వర్గాలు, బయటినుంచి వచ్చి చేరిన వ్యాపార బృందాలు మరొకవైపు మోహరించి తరతరాలుగా దోపిడీకి గురైంది. ఇందుకు వ్యతిరేకంగా, ప్రత్యామ్నాయ వ్యవస్థల నిర్మాణం కోసం సర్దార్ పాపన్న నుంచి రైతాంగ సాయుధ పోరాటం వరకు అనేక ఘర్షణలు దేశ స్వాతంత్ర్య కాలంవరకు సాగాయి. స్వాతంత్ర్యంతో ముగిసిపోవలసిన ఆ పీడన, స్థానిక భూస్వామ్య దోపిడీతో పాటు సీమాంధ్ర ధనిక వర్గాల అంతర్గత వలస పాలనగా కొనసాగి, ఆ కారణంగా ఒకవైపు ప్రత్యేక రాష్ట్ర ఆందోళనలు, మరొకవైపు నక్సలైట్ పోరాటాల వంటి మార్గాలలో ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటనలను ఎదుర్కొన్నది. ఈ నేపథ్యంలో దీర్ఘకాలం పాటు సామాన్యుల నిరసనలు, ప్రతిఘటనల సంప్రదాయం ఉన్నందువల్లనే తొలిదశల ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలలో హింస చోటుచేసుకున్నది. రెండవ వైపు నుంచి సీమాంధ్ర ధనిక పాలకులకు తెలంగాణపై పట్టు పోరాదు గనుక, వారి మోచేతి నీళ్లు తాగి బతుకుతుండిన ఇక్కడి కాంప్రడార్ క్లాస్‌కు ఎంగిలి మెతుకులు కావాలి గనుక, ఇరువురు కలిసి ఉద్యమకారులపై అంతకు అనేక రెట్ల హింసకు పాల్పడ్డారు. నక్సలైట్ ఉద్యమం విషయానికి వస్తే, అందులోని విప్లవ సిద్ధాంతం మాట ఎట్లున్నా, ప్రధానంగా వందల ఏండ్ల ఫ్యూడల్ పీడన పట్ల, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత అంతర్గత వలస దోపిడీ పట్ల ధిక్కారంతోనే ఇక్కడి ప్రజలు నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారు. తొలి దశ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాల వలెనే ఇది కూడా తీవ్ర అణచివేతకు గురైంది. రెండింటిని అణచివేసిందీ అవే శక్తులు. 18వ శతాబ్దం మొదట సర్వాయి పాపన్నతో ఆరంభమైన ఈ ప్రతిఘటనలు, అణచివేతల చరిత్ర ఆ విధంగా 20వ శతాబ్ది చివరివరకు కొనసాగింది. ఈ విధమైన 300 సంవత్సరాల ఎడతెగని చరిత్ర కారణంగానే తెలంగాణ పేరు ప్రపంచవ్యాప్తంగా వివిధ అధ్యయనాలలో నమోదైంది. తెలంగాణ అనే పేరు వినని అకడమీషియన్ అంటూ బహుశా ఎవరూ ఉండరు. ఆ విధంగా మూడు శతాబ్దాల పాటు కల్లోల పథంలో సాగివచ్చిన తెలంగాణ, 20వ శతాబ్దపు చివరి 10 సంవత్సరాలలోకి (సుమారు 1990 తర్వాత నుంచి) ప్రవేశించినప్పటి నుంచి ఒక సంధి దశను చూసింది. మౌలికంగా సమస్యలు, స్వరాష్ట్ర ఆకాంక్ష వెనుకటి వలెనే ఉన్నాయి. 1970ల నాటి ఉద్యమం మందగించింది. నక్సలైట్ ఉద్యమం బాగా బలహీనపడసాగింది. వెనుకబడిన వర్గాలను, పేదలను తగినంత ఆకర్షించిన ఎన్టీఆర్, చంద్రబాబు కుయుక్తుల వల్ల అధికారంతో పాటు ప్రాణాన్ని సైతం కోల్పోవటం, చంద్రబాబు పాలన తెలంగాణకు మరింత హానికరంగా పరిణమించటంతో ఇక్కడి సమస్యలు, ప్రయోజనాల దృక్కోణం నుంచి తిరిగి పెద్ద శూన్యం ఏర్పడటం మొదలైంది. ఈ వివిధ పరిస్థితుల మధ్య, 21వ శతాబ్ది సమీపిస్తున్నకొద్దీ స్వరాష్ట్ర సాధన తప్పనిరి అనే మాట నెమ్మదిగా తిరిగి వినరావటం మొదలైంది. క్షేత్రస్థాయిలో గమనించినపుడు, 1969-71 కాలం లో ఉండిన చదువులు, ఉద్యోగాలు.

## ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ భూ సమస్యలకు భూభారతి చట్టంతో పరిష్కారం

కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 22 :** ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని భూ సమస్యలకు భూ భారతి చట్టంతో పరిష్కారం లభించనున్నదని కలెక్టర్ హనుమంతరావు ప్రకటించారు.మంగళవారం చౌటుప్పల్ మండల కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూభారతి అవగాహన సదస్సు లో పాల్గొని మాట్లాడారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొని భూభారతి సదస్సులో మాట్లాడుతూ ఇకపై భూ సమస్యలు ఉండవని అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి ప్రవేశపెట్టి ఆరో ఓ ఆర్ చట్టం తో సమస్యలకు చెక్ పెట్టనున్నది అన్నారు.ధరణిలో పరిష్కారం కానీ సమస్యలన్నీ భూభారతిలో అప్పిలు వ్యవస్థ ఉన్నందున పరిష్కారం అవుతాయన్నారు.భూ రక్షణ కొరకు ఇకపై సర్వే నెంబర్ తో పాటుగా హద్దులతో మ్యాప్ ను రూపొందించి పాస్ బుక్ లో ఉంచుతామన్నారు.కబ్జాలు, ఆక్రమణలు జరగవని, భూమికి మరింత భద్రత లభించనున్నదని తెలియజేశారు.కలెక్టర్ వెంట చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు భూమియే జీవనాధారం

పర్యావరణ వేత్త రాజశేఖర్



**నర్సంపేట తెలంగాణ సేన :** నేడు రాజుపేట గ్రామం లోని బాయ్స్ హైస్కూల్లో ప్రపంచ ధరిత్రి దినోత్సవం' సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మంగ్యా నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పర్యావరణవేత్త ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత ఎర్రబోయిన రాజశేఖర్, హెడ్మాస్టర్ మంగ్య నాయక్ మాట్లాడుతూ సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి అనేది మనకు తెలిసిందే అని అన్నారు భూమిని రక్షించడానికి మనం తీసుకోవాల్సిన చర్యల్లో భాగంగా పెరుగుతున్న భూతాపం, మానవ మనుగడ, పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి భూమిపై నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న సమస్త మానవాళికి భూమిని రక్షించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు..బి భూమిపై ఎండ తీవ్రత పడకుండా ఉండటానికి మొక్కలు నాటడం, కాలుష్యాన్ని నియంత్రించడం, ప్లాస్టిక్ ను అరికట్టి మానవ మనుగడకు బిఎలాంటి ముప్పు ఉండకుండా ప్రతి ఒక్కరూ భాధ్యత తో చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సమ్మెట లిబిసురేష్,భిక్షపతి,నళిని,వీరన్న, సురేందర్, మరియు స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్ లు పాల్గొన్నారు.



## ప్రప్రథమ సోషలిస్టు నాయకుడు లెనిన్

లెనిన్ 155వ జయంతి



**పోచంపల్లి, తెలంగాణ సేన :** కమ్యూనిస్టు యోధుడు, కార్మిక వర్గ రాజ్య స్థాపకుడు కామ్రేడ్ లెనిన్ అని, ఆయన జయంతి రోజే ఈ దేశంలో సీపీఐ(ఎం-ఎల్) పార్టీ ఆవిర్భవించిందని పోచంపల్లి ప్రగతిశీల యువజన సంఘం కార్యదర్శి పగడాల శివ, మండల నాయకులు గోరుగంటి ముత్యాలు అన్నారు. లెనిన్ జయంతి మరియు సీపీఐ(ఎం-ఎల్) పార్టీ ఆవిర్భావం సందర్భంగా పోచంపల్లి మండలం దంతూరి గ్రామంలో లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివ,ముత్యాలు మాట్లాడుతూ 20వ శతాబ్దంలో వచ్చిన పెద్ద మార్పు రష్యా విప్లవమని, అందులో ప్రధాన పాత్రధారి లెనిన్ అని, 1917లో జరిగిన అక్టోబర్ విప్లవం ప్రధాన నాయకుడు. రష్యన్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్ లేదా 'బోల్షెవిస్ట్ రష్యా' దేశానికి మొదటి అధినేతగా సేవలందించిన వారు, రష్యా కార్మిక రంగాన్ని ఏకం చేసి, పట్టణ ప్రాంత ప్రజలను కదిలించాడనీ, ఆయన జయంతి రోజే భారత దేశంలో సీపీఐ(ఎం-ఎల్) పార్టీ ఆవిర్భావం జరిగిందని, రివిజనిజంతో తెగదెంపులు చేసుకొని ప్రతిఘటన పోరాట వెలుగులో ఈ దేశ విప్లవోద్యమాన్ని కొత్త పుంతలు తొక్కిందని, ఈ దేశంలో దోపిడీ, పీడన పోయినప్పుడే ఈ ప్రజలకు అసలైన స్వేచ్ఛ దొరికినప్పుడే భారత దేశానికి స్వాతంత్ర్యం అని, నక్సల్బరీలో మొదలైన పోరాటం శ్రీకాకుళం గోదావరి లోయలో విస్తరించిందని, దేశాలు స్వతంత్రాన్ని, ప్రజలు విప్లవాన్ని కోరుకున్ననాడే ఈ ప్రజల జీవితాలు మారుతాయని, ప్రజల్ని ఆ దిశగా సన్నద్ధం చేయడానికి ఎం-ఎల్ పార్టీలు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోతగాళ్ల నర్సింహులు, పాక లింగస్వామి, కొత్త యాదయ్య., గంగ దారి అంజయ్య, డాక్టర్ సైదులు,సిద్ధగోని మల్లయ్య, కొత్త సత్తయ్య, పగడాల సతీష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



శ్రావణ నక్షత్రం సందర్భంగా భువనగిరి పట్టణంలోని స్వర్ణగిరి క్షేత్రంలో మంగళవారం వేకువ జామున గిరి ప్రదక్షణ సాయంత్రం తిరువీధులలో శ్రీ వేంకటేశ్వర స్వామి రథోత్సవ సేవ

## సీఎంఆర్ఎఫ్ నిధులను దుర్వినియోగం చేసిన ఆసుపత్రులను సీజ్ చేసిన అధికారులు







**తెలంగాణ సేన :** సరూర్ నగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఎంఆర్ఎఫ్ నిధులు దుర్వినియోగం చేసిన ఆరు ఆసుపత్రులను సీజ్ చేసినట్లు రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి.వెంకటేశ్వర్లు తెలిపారు. హస్తినాపురం డివిజన్లోని డెల్టా హాస్పిటల్, బిఎన్ రెడ్డి నగర్ డివిజన్ బిడి రెడ్డి గార్డెన్స్ రోడ్డులోని శ్రీ రక్షా హాస్పిటల్, సాగర్ రింగ్ రోడ్ దగ్గర్లోని హిరణ్య హాస్పిటల్, బైరామల్ గూడ లోని మోహన్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్, సాయి తిరుమల హాస్పిటల్,సరూర్ నగర్ లోని ఎంఎంవి ఇందిరా హాస్పిటల్,సాయి ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ లలో నిబంధనలకు విరుద్ధంగా సిఎంఆర్ఎఫ్ నిధుల కోసం నకిలీ సర్టిఫికెట్స్ సృష్టించి ప్రభుత్వానికి దరఖాస్తు చేసినట్టు సాధారణ పరిపాలన విభాగం అధికారులు,సిఐడి విభాగం అధికారుల విచారణలో నిధులు దుర్వినియోగం చేసిన విషయం బట్టబయలయింది. వీరి సూచన మేరకు డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డిఎంహెచ్ఓ గీత తన సిబ్బందితో కలిసి శనివారం హాస్పిటల్స్ ను సీజ్ చేసారు. ఇందులో హిరణ్య హాస్పిటల్, ఎం ఎం వి ఇందిరా హాస్పిటల్స్ ను సీజ్ చేయగా మిగిలిన నాలుగు హాస్పిటల్స్ ఇప్పటికే మూసివేశారు. ఫిర్యాదులు వస్తె తప్పకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.తాము ఆర్ఎంపి వ్యవస్థకు వ్యతిరేకం కాదని డాక్టర్ పేరు లేకుండా వైద్యం చేసుకోవచ్చునని తెలిపారు.నకిలీ వైద్యం చేసేవారిని నివారించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ బి.వెంకటేశ్వర్లు, డిప్యూటీ డిఎంహెచ్ఓ గీత, ప్రోగ్రాం ఆఫీసర్ జిహెచ్ఎంసి డాక్టర్ పూనం, మెడికల్ ఆఫీసర్, సరూర్నగర్ డాక్టర్ అర్చన, జిల్లా మీడియా ఆఫీసర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కోర్టు నిర్మాణ స్థలం కేటాయింపు కై కలెక్టర్ దృష్టి కి ప్రిన్సిపల్ సీనియర్ జిల్లా జడ్జి జయరాజ్

జడ్జ్ ను ఘనంగా సన్మానించి న యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సూదగాని శ్రీహరి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 22 :** కోర్టు నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయింపు కై కలెక్టర్ దృష్టికి తీసుక వచ్చినట్లు ,ప్రిన్సిపల్ సీనియర్ జిల్లా జడ్జి జయరాజ్ తెలిపారు. మంగళవారం యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ ఘనంగా సన్మానించింది. నూతన బార్ అసోసియేషన్ అధ్యక్ష ,కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా జడ్జి జయరాజ్ ను శాలువ తో సన్మానం చేశారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ , కోర్టు భవన నిర్మాణానికి స్థలం కై జిల్లా కలెక్టర్ కు లెటర్ పంపించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గుడ్ల, స్వామి ,సీనియర్ అడ్వకేట్ ఎం. రాజిరెడ్డి,గుట్ట అధ్యక్షుడు సుధాగాని శ్రీహరి, ఉపాధ్యక్షుడు పెంట రమేష్ ,జనరల్ సెక్రెటరీ ఐరేని కృష్ణ , ట్రెజరర్ దండబోయిన గణేష్ యాదవ్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సభ్యులు బి.రేణుక తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన కనకయ్య గౌడ్



**తెలంగాణ సేన న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు ఎంతో మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని ఎర్రవల్లి గ్రామానికి చెందిన చెనరాజ్ నాగవ్వకు 60 వేల రూపాయల చెక్కును స్థానిక తాజా మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లేశం గౌడ్, వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యాకం యాదగిరి, నాయకులు రఘుపతి రెడ్డి, రామచంద్రారెడ్డి, భాస్కర్, తిరుపతి రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భూభారతిపై రైతులకు అవగాహన



**ముధోల్: 22 ఏప్రిల్ (తెలంగాణ సేన న్యూస్) :** మండల కేంద్రమైన ముధోల్ లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం భూభారతి చట్టంపై తాసిల్దార్ శ్రీకాంత్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూధరణి పోర్టల్ కంటే భూ భారతిలో అన్ని సమస్యలను పరిష్క రించడం జరుగుతు ందన్నారు.ఈచ ట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం శా శ్వతంగా జరుగుతు ందన్నారు. రైతు లు గత కొన్ని సంవత్సరాలుగా ఎ దుర్కొంటున్న సమస్యలను భూభా ర తి ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. పెండింగ్ లో ఉన్న సాదా బైనామాలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. దీం తో రైతులకు పవర్ ప్రజెంటేషన్ ద్వా రా భూభారతి చట్టంపై తెలియజేశారు అనంతరం రైతులు అడిగిన సమస్య లను తహసీల్దార్ నివృతి చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో శివకుమార్, ఆర్ఐ సరస్వతి,ఏఈఓ సందేశ్,ఈవో అన్వర్,నాయకులు దేవోజి భూమేష్, ఎజాజ్ పాటు రైతులు తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

రిప్పల స్వామి ముదిరాజ్



**తెలంగాణ సేన న్యూస్ :** ఈ నెల 27న వరంగల్లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని కుకునూరుపల్లి మండలం ముద్దాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రిప్పల స్వామి ముదిరాజ్ అన్నారు.గజ్వేల్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు అధికారంలో కేసీఆర్ లేని లోటును ప్రస్తుతం గుర్తించారని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల ప్రభుత్వమని చెప్పి ప్రజలను మోసం చేయడం జరుగుతుందని అన్నారు. ఇప్పటి వరకు పూర్తిగా రైతు రుణమాఫీ కాలేదని, రైతు భరోసా ఇవ్వలేదని, కళ్యాణ లక్ష్మి తులం బంగారం అని చెప్పి రాష్ట్ర లో ఎక్కడా కూడా ఇచ్చిన దాఖలాలు లేవని, నిరుద్యోగులకు క్యాలెండర్ అని చెప్పి ప్రస్తుతం ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా ప్రజా పాలన సమయాన్ని వృధా చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. గత పది సంవత్సరాల కెసిఆర్ పరిపాలనలో ప్రతినిత్యం ప్రజల కోసం, రైతుల కోసం ఆలోచించిన మనసున్న నాయకులు కెసిఆర్ మాత్రమేనని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకం పోయిందని, రేవంత్ ప్రభుత్వం పై ప్రజలు విసుకు చెందారని అన్నారు.

## ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు



**తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ ఇంటర్ బోర్డు మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం ఫలితాలలో జగదేవపూర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కాట స్లీవరాజు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో పెర్ల భవ్యశ్రీ (957), బైపిసి లో వెంగలదాస్ స్రవంతి(935), సీఈసీ లో కుమ్మరి మేఘన (922), ఎంఈసి లో భోగ వైష్ణవి(877), ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ లో కలకుంట్ల కావ్య(404) , బైపేసీ లో దేవునూరి యశ్వీత(393),సీఈసీ లో అల్వాల వైష్ణవి(440) మార్కులతో సత్తాచాటరు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు అందరిని కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం అభినందించారు.

## ప్రపంచ ధరిత్రి దినోత్సవం



**నర్సంపేట తెలంగాణ సేన :** ఈరోజు నర్సంపేట పట్టణం లోని స్వయంకృషి సంస్థ కార్యాలయం లో "ప్రపంచ ధరిత్రీ దినోత్సవం, ఏప్రిల్ - 22" సందర్బంగా స్వయంకృషి సంస్థ నిర్వాహకులు "బెజ్జంకి ప్రభాకర్" మాట్లాడుచు ధరిత్రి (భూమి) పరిరక్షణ కొరకు సమాజం లోని ప్రతీ ఒక్కరు సామాజిక భాద్యత తో శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ప్రపంచ ధరిత్రి దినోత్సవం 1970 సంవత్సరం నుండి ప్రపంచ వ్యాప్తంగా 190 కంటే ఎక్కువ దేశాలలో ఏప్రిల్, 22 న జరుపుకుంటారు.భూమి తో మానవాళి కి ఉన్న సంబంధాన్ని తెలియజేయడమే ఈరోజు ప్రాధాన్యత అని తెలిపారు.2025 ధరిత్రి దినోత్సవం యొక్క థిమ్ "మన శక్తి - మన గ్రహం".వాతావరణ కాలుష్యం వల్ల ఓజోన్ పొర దెబ్బతిని, అడవులు తగ్గి పోయి వేడి గాలులు పెరిగి పోయినవి. అందుకే విపరీతమైన ఎండలు సంభవిస్తున్నవి.భూమి ఉమ్మడి ఆస్తి. కాబట్టి దీన్ని రక్షించుకోవడానికి అందరూ గట్టి ప్రయత్నం చేయాలి.లేనిచో మానవ మనుగడకు పెను ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.వాతావరణ కాలుష్యాన్ని అరికట్టి, నీటి వృధాని అరికట్టి, వీలైనన్ని మొక్కలు నాటి, జీవజాతులను రక్షించి, పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని తెలియజేశారు.

# నారాయణబాబు కవిత్వ ఆల్కెమీ

"కవిత్వం ఒక ఆల్కెమీ, దాని రహస్యం కవికే తెలుసును" అని దేవరకొండ బాల గంగాధర తిలక్ ప్రకటిస్తూ ఓ నలుగురు కవుల పేర్లు ఇచ్చాడు. కానీ కవిత్వాన్ని ఆల్కెమీ (రసచర్య) చేయగల తెలుగుకవి శ్రీరంగం నారాయణబాబు మాత్రమే! తన కాలం నాటి భావకవులు రాత్రి ఆకాశాన్ని పూలతోటగాను, నక్షత్రాలను పూలుగాను వర్ణన చేశారు. నారాయణబాబు "నల్లని త్రాచుకోరలు/ తెల్లని మశూచి కుండలు/ గగనమ్మున చుక్కలు" అని రాయగలిగాడు. తానూ, శ్రీశ్రీ తొలినాళ్లలో భావకవిత్వాన్ని రాశామని, అనంతర కాలంలో దానిని తామే విసిరికొట్టామని నారాయణబాబు అన్నాడు. పురిపండా అన్నట్లు "తొలిదినాల్లో నారాయణబాబు అచ్చమైన భావకవి. కట్టుబడిలో, జుత్తులో, వేషంలో కూడా!" కవిత్వంపై నారాయణబాబు తన అభిప్రాయాన్ని ఇలా ప్రకటించాడు: "కవిత్వమంటే అతి మృదులమైనదీ, బహుసరళమైనదీ, మందుగుండులాంటిదీ. జాగ్రత్త! ఖబడ్దార్! సాంద్రతరమైన నిబిడమైన భాషావిపిన విటపీ వీథుల గంభీరత కాదుబీ గుబురులు గుబురులుగా గుమిగూడిన పాదపశ్యామల పత్రాళిలో అలముకొంటున్న నీరవ నీరంధ్ర భయదాంధకార జీమూతాళి!" 1930-%50 సంవత్సరాల నడుమ నారాయణబాబు రాసిన నలభై కవితల్ని ఆరుద్ర 1972లో 'రుధిరజ్యోతి' కవితా సంపుటిగా ముద్రించాడు. 47 ఏళ్ళ తరువాత 2019లో ఈ పుస్తకాన్ని విజయనగరం నుండి ఎన్. కె. బాబు పునర్ముద్రించాడు. 'కపాలమోక్షం' కవితలో శివుని తపస్సును ఉగ్రంగా, స్వభావసిద్ధంగా వర్ణిస్తాడు నారాయణబాబు. మునులూ, ప్రాణులూ శివుడిని తపస్సు వీడమని ప్రార్థిస్తారు. కళ్ళు తెరిచేసరికి చేతి లోని బ్రహ్మకపాలం నశించిపోతుంది. భిక్షాపాత్రగా కపాలం కావాలని "పటపట పళ్ళు కొరికినాడు" శివుడు. "తురకల గోరీలందున/ క్రైస్తవుల సమాధులందున/ హిందూ శ్మశానవాటుల/ కపాలములు వికవిక నవ్వినవి" అంటాడు. ఔను! మతం మానవులకే గాని, కపాలాలకు లేదు కదా! అదే సమయంలో భగత్ సింగ్‌ను ఉరితీస్తారు. "భారతవీరుని/ కపాల మొక్కటి/ కపర్ది చేతిని/ లివ్వున వాలింది" అని రాస్తాడు నారాయణబాబు, భగత్ సింగ్ పేరు చెప్పకుండానే! శివుని కంటి మంటకు చేతిలోని బ్రహ్మకపాలం నశిస్తే దాని స్థానంలో దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ పుఱ్ఱె చేరిందట. దేశభక్తుని పుఱ్ఱె బ్రహ్మకపాలం కంటే గొప్పదని ధ్వనిస్తోంది కదూ! పౌరాణిక ఇతివృత్తాన్ని నేరుగా తీసుకొని, ఆధునిక సంఘటనకు ముడిపెట్టి గొప్ప ఫలితాన్ని సాధిస్తాడు. ఈ కవిత చదివిన రోణంకి అప్పలస్వామి "నారాయణబాబు కవనం మన్ను నుంచి మానవులను సృష్టిస్తుంది," అన్నాడు. "వెయ్యేళ్ళ తెలుగు కవితా భవనానికి నారాయణబాబు ఈ 'కపాలమోక్షం' ద్వారా ఒక ఆధునిక కవితా గవాక్షాన్ని ఆవిష్కరించాడు" అని విశ్లేషిస్తాడు సోమసుందర్. 'ఊరవతల' కవితలోని ఈ పంక్తులను చూడండి: "పోయిన ఆ యేటి నవ్వే/ పుక్కిట నెమరేసుకుంటు/ గండశిల నీడ లోన/ కనుమోడ్చెను/ గార్దభస్వామి" %-% ఇక్కడ కవి ఎండిన సెలయేరును వర్ణిస్తున్నాడు. కెరటాల పొంగును ఏటి నవ్వుగా ఉత్ప్రేక్షించాడు. ప్రస్తుతం ఏరు ఎండిపోయింది. ఆ పొంగును గాడిద తన నోటి నురుగుగా నది గతకాలపు ఉచ్ఛ స్థితిని నెమరు వేసుకుంటుందట. "బ్రహ్మజెముడు కంచె మధ్య/ పూర్ణిమ సంధ్యల్లోన/ గడియైనా ఉదయాద్రిని/ రుధిరజ్యోతై వెలిగే జాబిల్లి/ మృతశరీర ఆక్రమణ/ ఘటాకాశ అరుణారుణ/ రక్తసిక్త మోముతోడ.. గాజుకళ్ళ పురిటి పిల్ల!" తల్లిచే పారేయబడ్డ రక్తసిక్త పురిటిపిల్లను రుధిరజ్యోతై వెలిగే జాబిల్లిగా ఊహ చేయడం నారాయణబాబుకే తెలిసిన విద్య. "శ్రీశ్రీ కవిత ఛందస్సుల జలపాత వేగంతో ఉరకలిడి బాహ్యస్వరూపంతో పాఠకుణ్ణి లోగొంటే, నారాయణబాబు కవిత సెలయేటి మార్దవంతో పఠిత హృదయంలో చేరి అనంత భావజాలాన్ని ప్రేరేపుతుంది," అని సోమసుందర్ తీర్పునిస్తాడు. "రుధిర జ్యోతిర్/ జ్వలనా లలనా/ ప్రియుండ!/ విప్లవ ఋషిని/ విద్రోహ కవిని," అని రాస్తాడు నారాయణబాబు. రుధిరజ్యోతిర్జ్వలనాన్ని లలనతోను, ఋషిని విప్లవంతోనూ సంపర్కం చేయించి, కొత్తదైన రసాయన చర్యను కలిగిస్తాడు. పాఠకుల మనసుల్లో భావాన్ని గింగిర్లు కొట్టిస్తాడు. 'విద్రోహం' అనే పదం నజ్రుల్ ఇస్లాం ప్రభావంలో నారాయణబాబు రాశాడు. 1930ల్లో బంగ్లా మహాకవి నజ్రుల్ ఇస్లాం, హరీంద్రనాథ ఛటోపాధ్యాయల ప్రభావం దేశమంతటా ప్రసరించింది. "భారతీయ సంప్రదాయం ఇతని కవితలో చక్కగా జాలు వారుతూ ఉంటుందిబీ అధివాస్తవికత ఉందంటారే గాని నారాయణబాబు సర్రియలిస్టు కాదు. చివరికి 'మౌన శంఖం' అనే ఒక్క సర్రియలిస్టు కవిత రాశాడు. అంతే!" అని రోణంకి అప్పలస్వామి చెప్పిన మాటలు అక్షరసత్యాలు. ప్రాచీన సాహిత్యంలో శ్రీకృష్ణదేవరాయల వారి 'ఆముక్తమాల్యద' కావ్యం ఎలాంటిదో, ఆధునిక సాహిత్యంలో నారాయణ బాబు 'రుధిరజ్యోతి' అలాంటిది. "పలికితుత్ప్రేక్షోపమలు" అని కంఠోక్తిగా చెప్పుకున్న రాయలవారు ఉత్ప్రేక్షాలంకారాన్ని చాలాచోట్ల తన కావ్యంలో వాడుకున్నారు. నారాయణబాబు కూడ 'రుధిరజ్యోతి'లోని కవితల్ని గొప్ప ఊహాశాలిత్వంతో రాశారు. 'ఆముక్తమాల్యద' ఆసాంతం రసవంతంగా ఉంటుంది. మనుచరిత్ర వరూధినీ ప్రవరుల ఘట్టం తరువాత చప్పగా ఉంటుంది. శ్రీశ్రీ కవిత్వం పెద్దన మనుచరిత్ర లాంటిది. మహాప్రస్థానం, ప్రాసక్రీడలు వదిలేస్తే ఇతర రచనలేవీ అంతగా చదవాలనిపించవు. శ్రీరంగం నారాయణ బాబు, శ్రీశ్రీ తాతాసహోదరులు. వీరికి దగ్గరి బంధువు ఆరుద్ర. ముగ్గురూ సమకాలికులై, పొయ్యి పొక్కిళ్ళ లాంటి సాహిత్యమిత్రులు. 1906లో శ్రీమంతుల ఇంట జన్మించాడు నారాయణబాబు. వైవాహిక జీవితం సుఖమయం కాకపోగా, విదుషీమణి అయిన బాలవితంతువుతో ప్రేమలో పడ్డాడు. ప్రేమ పరిణయంగా మారకముందే ఆమె మరణించింది. "చూడలేని పాపిష్టి తుఫాను ఊడపీకె లతను/ మోడైపోయి మామిడి చెట్టు మొహము వేలవేసె" అని భగ్నహృదయంతో భావగీతాలను ఆలపించాడు.

# సుప్రీం తీర్పు- కొన్ని కీలక ప్రశ్నలు



తమిళనాడు గవర్నర్ వ్యవహార శైలి మీద కొద్దీ రోజుల కిందట సుప్రీం కోర్టు ఒక నిర్దిష్టమైన తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. రాజ్యాంగంలో ఉన్న సందిగ్ధతకు తెరదించిన తీర్పు ఇది. అందుకే ఇది విశిష్టమైనదంటున్నారు అందరూ. ఈ తీర్పు మీద దుమారం రేగిన సంగతి తెలిసిందే. ఈ దుమారం రేపింది ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కఢ్. ఉప రాష్ట్రపతి రాజ్యాంగబద్ధమైన పదవి. అంటే అది క్రియాశీల రాజకీయాలకు అతీతమైనది. రాజ్యాంగ బద్ధమైన పదవులలో ఉన్నవారు ఇలా కోర్టుల మీద విరుచుకు పడటం దురదృష్టకర పరిణామం. అయితే ఇది మొదటిసారి కాదు. గతంలో పీఏ సంగ్మా లోక్‌సభ స్పీకర్‌గా ఉన్నప్పుడు న్యాయ క్రియాశీలత మీద విరుచుకుపడ్డారు. అనవసరమైన విషయాల మీద మాట్లాడటం వల్ల ఏమైనా ఇబ్బంది వస్తే వీరు చేపట్టిన రాజ్యాంగ బద్ధమైన పదవులు కాపాడుతాయని నమ్మకం. పెద్దలు లోపాయకారిగా వీరి చేత మాట్లాడించటం మరొక కారణం. అయితే, రాజకీయ పదవుల్లో ఉన్న ఎంపీల వంటివారు కూడా అడ్డూఅదుపు లేకుండా న్యాయ వ్యవస్థ మీద దూకుడుగా మాట్లాడటం సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో మనం మొదటిసారి చూస్తున్నాం. బీజేపీకి చెందిన నిషికాంత్ దుబే తీరు ఇందుకు నిదర్శనం. దుబే వ్యాఖ్యలతో పార్టీకి సంబంధం లేదని బీజేపీ ప్రకటించినప్పటికీ, అది నమ్మశక్యంగా లేదు. గతంలో అప్పటి తెలంగాణ గవర్నర్ తమిళిసై వ్యవహారశైలి మీద కూడా కేసీఆర్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లిందిబీ శాసనసభ రూపొందించిన బిల్లులను గవర్నర్ ఆమోదించకుండా కూర్చున్న విషయం మీద. ఇప్పుడు తమిళనాడు గవర్నర్ చేసిన తప్పే అప్పటి తెలంగాణ గవర్నర్ తమిళిసై కూడా చేశారు. ఆ విషయాన్ని మనం ఈ వేదికలో చర్చించుకున్న సంగతి 'నమస్తే తెలంగాణ' పాఠకులకు గుర్తుండే ఉంటుంది. అప్పుడు కోర్టు తగిన రీతిలో స్పందించలేదు. ఇప్పుడైనా స్పందించినందుకు న్యాయవ్యవస్థను అభినందించాలి. అయితే, ఎందుకోగానీ తమిళనాడు గవర్నర్‌ను కోర్టు అభిశంసించటానికి వెనుకాడింది. ఆయన స్టాలిన్ ప్రభుత్వంతో చేస్తున్న పోరాటాన్ని చూసీ చూడనట్టు ఊరుకుంది కానీ, గవర్నర్ దురుద్దేశాన్ని కోర్టు ఎండగట్టలేకపోయింది. కేంద్రంలో అధికారంలో ఉన్న రాజకీయపార్టీకి ప్రతికూల పార్టీలు రాష్ట్రాల్లో నడుపుతున్న ప్రభుత్వాలకు గవర్నర్ ద్వారా ఇబ్బంది కలిగించటం ఈ నాటిది కాదు. కాంగ్రెస్ పార్టీ దీనికి తెరలేపింది. బీజేపీ ఈ చోద్యాన్ని ఒక కళగా మార్చింది. తెలంగాణ, కేరళ, తమిళనాడుల్లో జరుగుతున్నది మనం చూస్తున్నాం కదా. ఎవరిని గవర్నర్‌గా నియమించాలనే దానిమీద స్పష్టత లేకపోవటం ఒక బలమైన కారణం ఈ చోద్యానికి. గవర్నర్ వ్యవస్థను సంస్కరించటానికి ఏ పార్టీ ముందుకురావటం లేదు. ఈ వ్యవస్థతో ఇబ్బందులు పడిన తెలుగుదేశంతో సహా! మన రాజ్యాంగంలో కొన్ని సందిగ్ధమైన మాటలున్న సంగతి వాస్తవం. ఉదాహరణకు వీలైనంత త్వరగా, సరైన రీతిలో లాంటివి. గవర్నర్ విషయంలో ఈ సందిగ్ధ పదాలు బాగా ప్రస్ఫుటంగా కనపడుతాయి. రాజ్యాంగంలోని 200 అధికరణం ప్రకారం శాసనసభ ఒక బిల్లును రూపొందించిన తర్వాత ఆ బిల్లును గవర్నర్ ఆమోదం కోసం పంపాలి. తన వద్దకు వచ్చిన బిల్లు మీద గవర్నర్ మూడు విధాలుగా స్పందించవచ్చు. ఒకటి ఆమోదాన్ని తెలపటం, రెండు ఆమోదించటం లేదని తెలపటం, మూడు రాష్ట్రపతి పరిశీలనకు పంపుతానని తెలపటం, ఆమోదం తెలుపని పక్షంలో బిల్లును శాసన సభకు 'వీలైనంత త్వరగా వెనక్కి పంపాలి తనకున్న అనుమానాలు, సందేహాలను తెలుపుతూ. 'వీలైనంత త్వరగా' అంటే ఎప్పుడు? కొందరు మూడు నెలలు తీసుకోవచ్చు, కొందరు మూడేండ్లు తీసుకోవచ్చు. ఇక్కడ రాజ్యాంగం స్పష్టంగా చెప్పలేదు. ఇది మన రాజ్యాంగంలోని బలహీనత. మన రాజ్యాంగ నిర్మాతలు భావితరాల రాజకీయం ఏ రూపం దాల్చుతుందో ఆలోచించలేకపోయారు. రాజ్యాంగ నిర్మాతల్లో ఎక్కువమంది దేశభక్తి, దృఢచిత్తం మూర్తీభవించిన స్వాతంత్ర్య సమరయోధులు. కుటిల రాజకీయాలను వారు ఊహించలేకపోయారు. ఏ దేశ రాజ్యాంగమైనా ఒక ప్రాథమిక చట్టం. రాజ్యవ్యవస్థ ఏ విధంగా సాగాలనే దాని మీద కొన్ని విశాలమైన సూత్రాలను పొందుపరుచుతుందేకానీ, రోజువారీ వ్యవహారాలు ఎలా నడపాలనేది ఏ రాజ్యాంగమూ చెప్పదు. అది ప్రభుత్వాన్ని నడిపేవారు నిర్ణయించవలసిన పని. రాజ్యాంగ నిర్మాతల ఉన్నత ఆలోచనే ఇప్పుడు ఏకు మేకై కూర్చున్నది. నేటి రాజకీయ నేతలు చట్టాన్ని చాలా సంకుచిత కోణంలో, మరీ ముఖ్యంగా రాజకీయంగా ప్రయోజనం లభించే కోణంలో చూస్తున్నారు. అది గవర్నర్లు కానివ్వండి, శాసనసభ స్పీకరు కానివ్వండి. ఉపరాష్ట్రపతి కూడా ఈ కోవలోకి రావటం దురదృష్టం.సుప్రీంకోర్టు 2025, ఏప్రిల్ 8వ తేదీ తీర్పులో ఈ సందిగ్ధానికి తెరదించే ప్రయత్నం చేసింది. శాసనసభ ఆమోదించిన బిల్లులకు గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదం తెలిపే విషయంలో నిర్ణయం తీసుకోవటానికి కాలపరిమితి విధించింది. ఇష్టం వచ్చినంత సేపు బిల్లు మీద కూర్చోవటం కాదు, ఏ విషయమైనా నిర్దిష్ట కాలంలో నిర్ణయించాలని చెప్పింది సుప్రీంకోర్టు. రాజకీయ ప్రయోజనాల కోసం గవర్నర్, రాష్ట్రపతి కాలయాపన చేసే పనికి స్వస్తి పలికింది కోర్టు. ఇది శాసన సభాపతికి కూడా అన్వయిస్తుందనటంలో ఎటువంటి సందేహం అవసరం లేదు. గవర్నర్ కన్నా పై స్థానంలో లేదు కదా స్పీకర్ పదవి. నిర్ణయం తీసుకోవటంలో గవర్నర్‌కు, రాష్ట్రపతికి కాలపరిమితి ఉన్నప్పుడు, స్పీకర్లకు కూడా సహజంగానే కాలపరిమితి ఉంటుంది కదా! మరి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎందుకు దుమారం లేపారు ఈ విషయం మీద? అది ఆయనకు సంబంధించిన విషయం కాదు. ఒకవేళ గవర్నరు లేక రాష్ట్రపతి స్పందించినా అర్థం చేసుకోవచ్చు. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి నిశ్శబ్దంగా ఉన్నాడు. రాష్ట్రపతి భవనం కూడా నిశ్శబ్దంగానే ఉన్నది. మరి ఈ ధన్‌ఖఢ్ గారికి వచ్చిన సమస్య ఏమిటి? ఆయన ఎందుకు ఢమరుకం మోగించారు? రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు, రాజకీయం చెయ్యవద్దు అని కోర్టు చెప్పటాన్ని రాజకీయ నేతలు సహించలేకపోతున్నారు. వారు నేరుగా బయటపడలేక, బయటపడితే అది మరో దుమారానికి దారితీస్తుంది. కాబట్టి, మరొకరి భుజం మీద తుపాకీ పెట్టి పేల్చటం లాంటిది ఇది. కఱ్ఱ విరగకూడదు, పాము చావ కూడదు! కానీ, కొడుతూనే ఉండాలి. మరి వీరు ఎందుకు తమ బాజాలను అరువు ఇస్తున్నారు. భవిష్యత్తు రాజకీయ ప్రయోజనం కోసం. ఏం సందేహం లేదు! జగదీప్ ధన్‌ఖఢ్ గనుక కోర్టులు కూడా కేసులు పరిష్కరించటంలో కాలయాపన చేస్తున్నవి కదా, మరి కేసులు పరిష్కరించే విషయంలో కాలపరిమితి ఎందుకు విధించటం లేదని అడిగినట్లయితే గొప్ప హీరో అయ్యేవాడు. కానీ, తనది కాని పనిని నెత్తిన వేసుకొని అభాసు పాలయ్యాడు. మరి అన్ని హద్దులూ దాటి కోర్టును దూషించిన నిషికాంత్ దుబే పరిస్థితి ఏమిటి? కోర్టు తీర్పులు అరాచకానికి దారితీస్తాయన్నాడు, కోర్టు మత విద్వేషాలను రెచ్చగొడుతుందన్నాడు. మరి ఆయన మీద ఏం చర్యలుండవా? అదే సామాన్య మనిషి అంటే కంటెంప్ట్ కింద కోర్టు కటకటాల వెనక్కి నెట్టదా? ఎంపీకి ఒక నిబంధన? ఎంపీని ఎన్నుకునే వారికి మరొక నిబంధనా? ఇదేనా చట్టం అందరికీ సమానం అంటే? దుబేని కోర్టు ఎందుకు ఉపేక్షిస్తుంది? ఇక తమిళనాడు గవర్నర్ విషయానికి వస్తే కోర్టు ఆయన్ని అభిశంసించక పోయినా తప్పుపట్టిన విషయం అందరికీ తెలుసు ఒక్క ఆయనకు తప్ప. ఆయన వ్యవహారశైలి 'మాల ఫైడ్' అని అనకపోయినా 'బోనఫైడ్' కాదూ అని కోర్టు స్పష్టంగా చెప్పింది. అయినా ఆయన పదవి నుంచి వైదొలగలేదు. కేంద్రంలో బీజేపీ పెద్దలు కూడా ఆయన్ని వైదొలగమని చెప్పలేదు. కనీసం రాష్ట్రపతి అన్నా ఆయన్ని పదవినుంచి తప్పుకోమని చెప్పాలి కదా! అదీ లేదు. ఈ పరిస్థితిలో సామాన్య మనిషికి రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారి పట్ల ఏం గౌరవం ఉంటుంది? రాజ్యాంగం పట్ల కూడా గౌరవం సన్నగిల్లే ప్రమాదం ఉన్నది కదా! ఇవే ఈ వ్యాసం లేవనెత్తుతున్న కీలక ప్రశ్నలు. ఇవి కీలక ప్రశ్నలే కదా! కాదంటారా?

# పార్లమెంటే సుప్రీం.. ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్



సుప్రీంకోర్టుపై ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధంఖర్ చేసిన వ్యాఖ్యలు మరువక ముందే మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ పరమైన అంశాల్లో సుప్రీంకోర్టుకు ఉన్న అధికారాలపై మరోసారి ప్రశ్న లేవనెత్తారు. ఈ అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే 'అల్టిమేట్ మాస్టర్స్' అని ధంకర్ పేర్కొన్నారు. 'రాజ్యాంగ కార్యకర్త (తనను తాను ప్రస్తావిస్తూ) మాట్లాడే ప్రతి మాట అత్యున్నత జాతీయ ప్రయోజనాలకే మార్గనిర్దేశం చేస్తారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులు జవాబుదారీతనంగా ఉండాలి. ఎమర్జెన్సీ విధించిన ప్రధాని అయినా సరే. ప్రజలకు రక్షణ కల్పించేందుకే ప్రజాస్వామ్యం. ఒక సందర్భంలో సుప్రీంకోర్టు ప్రవేశిక రాజ్యాంగంలో భాగం కాదని చెబుతుంది. మరో సందర్భంలో అందులో భాగంగానే ఉందని చెబుతోంది. కానీ రాజ్యాంగం గురించి ఎటువంటి సందేహం లేదు. రాజ్యాంగపరమైన అంశాల్లో ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్. పార్లమెంట్ కంటే అత్యుత్తమమైనది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదు. పార్లమెంటే సుప్రీం' అని ధంఖర్ అన్నారు. ఈ సందర్భంగా మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయం గురించి కూడా ప్రస్తావించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందన్నారు. పెండింగ్ బిల్లులపై రాష్ట్రపతికి గడువు విధిస్తూ ఇటీవలే సుప్రీంకోర్టు (%బాబజూతీవఎవ జశీబతీ%) ఇచ్చిన తీర్పు చర్చనీయాంశంగా మారింది. దీనిపైనే ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ (%ఎఅఎవ-ూతీవంఱఎవత్ జీూస్త్రఎవవజూ ఐష్ట్రుఅన్ష్రుతీ%) కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయస్థానాలు రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఉండకూడదని వ్యాఖ్యానించారు. అలాంటి ఆదేశం దేశ అత్యున్నత కార్యాలయ రాజ్యాంగ విధిని దెబ్బతీస్తుందని అన్నారు. ఆర్టికల్ 145(3) కింద చట్టాన్ని అర్థం చేసుకునే అధికారాన్ని న్యాయవ్యవస్థకు ఇస్తుందని, కానీ కోర్టులు రాష్ట్రపతికి ఆదేశాలు జారీ చేయడానికి అధికారం ఇవ్వలేదని ఆయన అన్నారు. "రాజ్యాంగం ప్రకారం మీకు ఉన్న ఏకైక హక్కు ఆర్టికల్ 145(3) కింద రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడం. అక్కడ ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది జడ్జిలు ఉండాలి" అని ధంఖర్ అన్నారు. మరోవైపు, ఇదే అంశంపై భాజపా ఎంపీ నిషికాంత్ దూబే చేసిన వ్యాఖ్యలు మరింత చర్చనీయాంశంగా మారాయి. "ఒకవేళ సుప్రీంకోర్టు చట్టాలు చేస్తే గనుక.. పార్లమెంట్ భవనాన్ని మూసివేయాలి" అని ఎంపీ వ్యాఖ్యానించారు. అయితే బీజేపీ నేతల వ్యాఖ్యలను ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

# కవిత్వం కావాలి

ప్రపంచ సాహిత్య చరిత్రను ఒకసారి పరిశీలిస్తే ప్రతి భాషలోనూ కొన్ని యుగాలు, మహత్తరమైన జీవశక్తితో, అపరిమిత వేగంతో కదిలి, తావులన్నింటినీ కదిలించి పరవశింపజేశాయి. ప్రవహించిన కాలానికి ఇవి ప్రతినిధులై నిలిచాయి. మరికొన్ని యుగాలు ఆ కవితా ప్రవాహంలో క్షీణించి కొన్ని వేల పిల్ల కాలువలై చివరకు మురికికి ఆలవాలమై, ఆ నీరు కూడా

నిలువక ఆవిరై ఏమీ మిగలకుండా పోయే క్షీణదశకు ప్రతీకలుగా నిలిచాయి.'తెలుగులో ప్రస్తుతం కవిత్వం ఎలా ఉంటున్నది? దానికి స్థానం ఎటువంటిది?'అని సాహిత్యాభిరుచి ఉన్న తెలుగువాడు ప్రశ్నించుకుంటే దానికి సమాధానమేమిటి? 'నా మాతృభాషలో వెలువడుతున్న ఉత్తమ కవనం ఇది' అని గర్వంగా చెప్పుకోదగిన స్థితిలో కవిత్వం ఉన్నదా? లేక 'ఇది కవిత్వమేనా' అని ఆధునిక విమర్శకుడు లేక పాఠకుల్ని సందిగ్ధావస్థలో పడేసే రీతిలో ఉన్నదా? కవిత్వ తత్త్వాన్ని కొంచెం లోతుగా పరికిస్తే ఈ ప్రశ్నలకు సమాధానాలు అసాధ్యం కాదని తెలుస్తుంది.సాహిత్య ప్రక్రియలన్నింటిలోనూ కవిత్వానిదే అగ్రతాంబూలం అన్న ది నిర్వివాదాంశం. సూటిగా గుండెలకు హత్తుకునే రీతిగా సౌందర్య పరిమళంతో,

సూక్ష్మరూపంలో భావాన్ని వ్యక్తం చేయగలిగింది కవిత్వం మాత్రమే. ఇక్కడ కవిత్వం అనే మాట రామాయణ, మహాభారత మహాకావ్యాల నుంచి నేటి వచన కవిత, ప్రతిఘటన కవిత, మినీ కవిత, స్త్రీ వాద, దళితవాద, ముస్లింవాద కవితా ఖండికల వరకు అనువర్తిస్తుంది.సాహిత్యంలోని విభిన్న రూపాలకు సంక్షిప్త రూపాలుగా నేడు కవితలు, కథానికలు, వ్యాసాలు, స్కెచ్‌లు, ఏకాంకికలు, అవధాన కవిత్వం, భావకవిత్వం, దేశభక్తి కవిత్వం, అమలిన శృంగార కవిత్వం, అభ్యుదయ కవిత్వం, వచన కవిత్వం, దిగంబర కవిత్వం, ప్రతిఘటనా కవిత్వం, విప్లవ కవిత్వం, మినీ కవిత్వం, తిరుగబడు కవిత్వం, స్త్రీ వాద, దళితవాద, ముస్లిం వాద కవిత్వం అనేవి ఆధునిక తెలుగు కవిత్వంలో నేటి వరకు జరిగిన పరిణామాన్ని సూచించే కవిత్వోద్యమాలు. ఇందులో నేటి తెలుగు కవిత్వం పేరిట అపరిమితంగా ప్రచురితమవుతున్న వచన కవిత్వానికి అధికంగా వర్తిస్తుంది. కవిత్వాన్ని సూచించే కవిత్వోద్యమాలు. కవిత్వాన్ని, జనసామాన్యానికి అందించే పత్రికలు విరివిగా నెలకొల్పడం, అసంఖ్యాకులైన కవులు ఉత్సాహంతో కవిత్వాన్ని రచించడం చాలా ముదావహమైన విషయం. శక్తి, ఉత్సాహం, ప్రతిభ సంకుచిత మార్గాలు పట్టకుండా తమకు తామే ఇనుప గోడల్ని నిర్మించుకోకుండా జాగ్రత్త పడాలి. తెలుగువాడికి దురదృష్టవశాత్తు నేడు అప్రమత్తత లోపించింది. కవులు, రచయితలు తాము ఫలానా వర్గానికి చెందినవారమని,

తమ కవిత్వానికి ఫలానా సిద్ధాంతం ప్రాతిపదిక చేస్తామని రొమ్ము విరుచుకోవడం, ప్రతిభ లేకుండానే పరనిందకు పూనుకోవడం అలవాటైపోయింది. రమణీయమైన శిల్ప నిర్మాణంలో అనుభవ వ్యక్తీకరణ ఉండాలి.ఏది ఉత్తమమైనది? ఏది ఆచరణ యోగ్యం? అనేది ఈ వ్యాసంలో చర్చనీయాంశం కాదు. కవిత్వంపై రాజకీయ సిద్ధాంతాల ప్రభావమై, ఆ సిద్ధాంతాలు నిర్ణయించిన పరిధిలోనే గుడుగుడు గుంజాల

అనే ప్రలోభం కవిత్వాన్ని క్రమంగా ఎలా హత్య చేస్తుందో చెప్పడం ముఖ్య ఉద్దేశం.'నేను ఫలానా వర్గానికి చెందిన కవి'ననుకొని కవిత్వం రాయడం, అలా అందరూ రాయాలని బాకా ఊదడం, ఆత్మహత్య కన్నా ఘోరమైన నేరం. సమర్థుడైన కవి రూపంతో గాని, ఒక ప్రత్యేక రాజకీయ సిద్ధాంతంతో గాని నిమిత్తం లేకుండా ఉజ్వలమైన కవిత్వాన్ని సృష్టించగలడు. అది పద్యమైనా, వచనమైనా, కవిత్వమైనా ప్రతిఘటన అయినా, మినీ కవిత అయినా ఒకటే.కవిత్వంలో ప్రాచీన రీతులను దుయ్యబట్టడమూ లేక ఆధునిక మార్గాన్ని విమర్శించడమూ అసమర్థతను మాత్రమే తెలియజేస్తుంది. చదివినప్పుడు గాని అధికారాన్ని బట్టి కాదు. శ్రీశ్రీ అనగానే స్ఫురించేది నయాగరా జలపాతం వంటి ఆయన కవిత్వం. మహోన్నత శిఖరాలను అందుకున్నది మహాప్రస్థానం. అలాగే విశ్వనాథ సత్యనారాయణ కవి అంటున్నామంటే అది ఆయనకు గల సనాతన ధర్మ పాండిత్య పక్షపాతం వల్ల కాదు. విశ్వనాథ అనగానే మెరుపువలె ఆలోచనలో మెరిసేవి ఆయన కిన్నెరసాని పాటలు. అంటే శ్రీశ్రీ, విశ్వనాథలు మార్క్సిస్టు, సనాతన భావ గ్రంథికి ప్రతినిధులుగా కాక మానవ జీవితాన్ని రమణీయ

కావ్యాలుగా మలచిన శిల్పులుగా, కవులుగా మనకు గుర్తుకొస్తారు.ఇక్కడ చిన్న విషయం మరువకూడదు. ఈ కాలపు కవికి వివిధ రంగాలతో పరిచయం ఉండి ఒకే ప్రత్యేమైన రంగంలో చెప్పుకోదగిన ప్రవేశమూ, ప్రజ్ఞ ఉంటే.. అది అతని కవిత్వ స్వభావానికి మెరుగుగా భాసించవచ్చు. ప్రవేశమూ, ప్రజ్ఞ లేనంత మాత్రాన అతని కవిత్వం అంతరించదు. అతడు కవిగా రాణించడం ఆగదు. బంగారం ఉత్పన్నం చేయబోయి కనీసం స్వచ్ఛమైన ఇనుమునైనా కవులు అందించలేకపోతున్నారు. రచనలో కవిత్వం ఎంతమాత్రం వెల్లివిరుస్తుందో మనం

గమనిస్తూనే ఉన్నాం.అంటే, ఒక కవికి గీటురాయి అతడు మార్క్సిస్టా, నక్సలిస్టా, ఫెమినిస్టా, మరొక ఇస్టా కాదన్నమాట. సిసలైన కవిత్వం హృదయ సంబంధియే కానీ, విజ్ఞాన సంబంధి కాదు. ఒక కవికి రసాయన శాస్త్ర సమీకరణ గురించి, ఐన్‌స్టీన్ సాపేక్ష సిద్ధాంతం గురించి తెలియనంత మాత్రాన అతనిని కవి కాదనడం ఎంత అసందర్భమో, మార్క్సిజం సిద్ధాంతం తెలియనంత మాత్రాన అతనిని కవి కాదనడం కూడా అలాంటిదే. కవికి తన ప్రతిభతో పాటు శాస్త్ర విజ్ఞానం కూడా ఉంటే సంతోషమే. కానీ, శాస్త్ర విజ్ఞానముంటేనే అతడు రాసింది కవిత్వం అవుతుందనటం కేవలం కవిత్వం తెలియని వారనవలసిన మాట. స్వర్గీయ తిలక్ అన్నట్టు కవిత్వం ఒక ఆల్కెమీ.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
బుధవారం 23 - 04 - 2025

## ఆల్‌టైమ్ రికార్డ్.. రూ.లక్ష దాటిన బంగారం ధరలు



ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి కారణంగా బంగారం ధరలు రాకెట్ వేగంతో దూసుకెళ్తున్నాయి. సంపన్నులకే దడ పుట్టించేలా ప్రస్తుతం బంగారం రేట్లు పెరుగుతూపోతున్నాయి. తాజాగా బంగారం ధరలు ఆల్‌టైమ్ హైకి తాకాయి. మంగళవారం దేశీయంగా 24 క్యారెట్ 10 గ్రాముల పుత్తడి ధర ఏకంగా రూ.లక్ష దాటింది. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై సహా అన్ని ప్రధాన నగరాల్లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన ఒక గ్రాము బంగారం ధర రూ.10,000 పైనే పలుకుతోంది. అత్యధికంగా దేశరాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన పది గ్రాముల బంగారం ధర రూ.1,02,160కు చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన గ్రాము బంగారం ధర రూ.10,150గా ఉంది. నోయిడా, గురుగ్రామ్, ముంబై, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా నగరాల్లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన గ్రాము బంగారం ధర రూ.10,135గా ఉంది. రానున్న రోజుల్లో తులం బంగారం ధర రూ.1.50 లక్షలకు చేరుకునే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కరెన్సీ మార్కెట్‌లో అమెరికన్ డాలర్ బలహీనపడటం, అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం కొనసాగుతుండటం.. గోల్డ్ మార్కెట్‌ను షేక్ చేస్తున్నది. స్టాక్ మార్కెట్లలో ఒడిదుడుకులు నెలకొనడంతో మదుపరులు తమ పెట్టుబడులను పసిడి వైపునకు మళ్లిస్తున్నారు. ఇక బహిరంగ మార్కెట్‌లో ధరల పెరుగుదలతో కొనుగోలుదారుల నుంచి పెద్దగా గిరాకీ లేకున్నా.. జ్యుయెల్లర్స్, రిటైలర్స్ నుంచి డిమాండ్ కనిపిస్తున్నది. ఈ క్రమంలోనే మార్కెట్‌లో పుత్తడి ధరలు దౌడు తీస్తున్నాయని మెజారిటీ నిపుణుల విశ్లేషణ. కాగా, అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ ప్రతీకార సుంకాల ప్రభావం చైనా మినహా మిగతా దేశాలపై ఆగినా.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మాత్రం ఆ సెగ తగులుతూనే ఉన్నది. ఈ క్రమంలో ఆయా దేశాలతో జరుగుతున్న అమెరికా ట్రేడ్ డీల్స్‌నుబట్టి భవిష్యత్తులో బంగారం రేట్ల పెరుగుదలలో వేగం ఉంటుందని అంచనా వేస్తున్నారు.

## సమ్మర్ స్పెషల్ డీల్.. కొనకుండానే చల్లటి కూలర్లతో వేసవి ఎంజాయ్ చేయండి..!



ఎండాకాలం వచ్చేసింది! వేడి నుంచి రిలీఫ్ కోసం అందరూ కూలర్లు, ఏసీల కోసం చూస్తున్నారు. ఈ సీజన్‌లో జేబుకు చిల్లుపడకుండా చల్లగా ఉండే ఓ కొత్త ఆఫర్ వెలుగులోకి వచ్చింది. కూలర్ల అద్దె సేవ! ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో లభిస్తున్న ఈ సర్వీస్ జనాలను ఎంతగా ఆకట్టుకుంటోందంటే, ఇది ఇప్పుడు హాట్ టాపిక్ అయిపోయింది. ఎండాకాలం వచ్చేసింది! వేడి నుంచి రిలీఫ్ కోసం అందరూ కూలర్లు, ఏసీల కోసం చూస్తున్నారు. ఈ సీజన్‌లో జేబుకు చిల్లుపడకుండా చల్లగా ఉండే ఓ కొత్త ఆఫర్ వెలుగులోకి వచ్చింది. కూలర్ల అద్దె సేవ! ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో లభిస్తున్న ఈ సర్వీస్ జనాలను ఎంతగా ఆకట్టుకుంటోందంటే, ఇది ఇప్పుడు హాట్ టాపిక్ అయిపోయింది. ఈ అద్దె సర్వీస్ ఎందుకు ఇంత పాపులర్ అయిందంటే, ఇది సూపర్ సౌకర్యవంతం! కొత్త కూలర్ కొనడానికి వేల రూపాయలు ఖర్చు చేయాల్సిన పనిలేదు. కేవలం నెలకు కొన్ని వందల రూపాయలతో అద్దెకు పొందవచ్చు. వేసవి అయిపోయాక, కూలర్‌ను తిరిగి ఇచ్చేస్తే సరి, ఇంట్లో దాచుకోవాల్సిన ఇబ్బంది ఉండదు. చిన్న గదుల కూలర్ల నుంచి పెద్ద డెసర్ట్ కూలర్ల వరకు అన్ని రకాలూ దొరుకుతున్నాయి. ఈ సదుపాయం చూసి యూత్, స్టూడెంట్స్, చిన్న ఫ్యామిలీస్ ఈ ఆఫర్‌ను ఎగబడి మరీ తీసుకుంటున్నాయి.

### ఆన్‌లైన్ బుకింగ్ ఎలా?

ఆన్‌లైన్‌లో కూలర్లు అద్దెకు అందుబాటులో ఉన్నాయి. లాంటి వెబ్‌సైట్లలో ఈ సర్వీస్ అందుబాటులో ఉంది. సైట్‌లోకి వెళ్లి, మీ సిటీ సెలెక్ట్ చేసి, కూలర్ టైప్, అద్దె టైమ్ ఎంచుకోండి. అంతే! డెలివరీ, సెటప్‌ను కంపెనీ సిబ్బందే పట్టించుకుంటారు. ధరలు కూలర్ సైజు, బ్రాండ్ బట్టి నెలకు రూ.300 నుంచి రూ.1000 వరకు ఉంటాయి. ఈ సింపుల్ ప్రాసెస్ వల్ల ఆన్‌లైన్ బుకింగ్‌కు డిమాండ్ ఆకాశాన్ని తాకుతోంది.

### ఆఫ్‌లైన్‌లో ఎక్కడ?

స్థానిక ఎలక్ట్రికల్ షాపులు, అద్దె సర్వీస్ స్టోర్లలో కూడా కూలర్లు అద్దెకు దొరుకుతున్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖలో కొన్ని స్టోర్లు "సమ్మర్ కూల్ ఆఫర్" అంటూ నెలకు రూ.500 నుంచి డీల్స్ ఇస్తున్నాయి. కొన్ని షాపులు ఫ్రీ ఇన్‌స్టాలేషన్, మెయింటెనెన్స్ సర్వీస్ కూడా అందిస్తున్నాయి. ఆఫ్‌లైన్‌లో వెళ్లి కూలర్‌ను స్వయంగా చూసి ఎంచుకోవడం కొందరికి బెటర్ ఆప్షన్‌గా ఉంది. జనాల్లో ఫుల్ జోష్ ఈ సమ్మర్ ఆఫర్ జనాలను ఊపేస్తోంది! సోషల్ మీడియాలో ఈ డీల్స్ గురించి రీల్స్, పోస్టులు హల్‌చల్ చేస్తున్నాయి. "కొనడం కంటే అద్దె తీసుకోవడం చీప్ అండ్ ఈజీ," అంటూ విజయవాడకు చెందిన ఓ యువకుడు హ్యాపీగా చెప్పాడు. కొన్ని ఏరియాల్లో డిమాండ్ ఎక్కువై, స్టాక్ త్వరగా ఖాళీ అవుతోందని షాప్ ఓనర్లు చెబుతున్నారు. ఈ జోష్ చూస్తే, కూలర్ అద్దె సర్వీస్ ఈ సమ్మర్‌లో నెంబర్ వన్ ట్రెండ్ అని ఫిక్స్!

# ఎకోరెన్‌పై అనుమానాలెన్నో!

**రూ.27వేల కోట్లతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ఎంవోయూ**

**బాబు డైరెక్షన్‌లో ఈ సంస్థ తెలంగాణకు వచ్చినట్టు ప్రచారం**

**పదేండ్ల క్రితం మొదలైన సంస్థ భారీ పెట్టుబడి పెట్టగలదా?**

**ఎకోరెన్ ప్రమోటర్ లక్ష్మీప్రసాద్ బాబు అనుచరుడి బంధువే!**

రాష్ట్రంలో సోలార్ ప్లాంట్లు పెట్టేందుకు ఎకోరెన్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఏకంగా రూ.27 వేల కోట్లతో రేవంత్ సర్కారుతో ఒప్పందం కుదుర్చుకున్నది. పదేండ్ల క్రితమే మొదలైన ఈ సంస్థకు ఇంత భారీ పెట్టుబడులు పెట్టే సత్తావున్నదా? లేక షెల్ కంపెనీయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏపీ సీఎం బాబు డైరెక్షన్‌లోనే ఒప్పందం కుదిరినట్టు తెలుస్తున్నది.



రాష్ట్రంలో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ఇటీవల కుదుర్చుకున్న అవగాహన ఒప్పందంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఎకోరెన్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఏకంగా రూ.27 వేల కోట్ల పెట్టుబడుల పెట్టేందుకు ముందుకొచ్చింది. అసలీ ఈ కంపెనీ తెలంగాణకు ఎలా వచ్చింది? ఇంతటి భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టే సత్తావున్నదా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ సంబంధాలతో అడుగుపెట్టిందా..? లేక నిజంగానే ఈ కంపెనీకు అంత ఆర్థిక సత్తా ఉందా? ఇదేమైనా డొల్ల కంపెనీయా..? అని విద్యుత్తు రంగ నిపుణులు చర్చించుకుంటున్నారు. రాష్ట్రంలో రూ.27 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఇటీవలే ఎకోరెన్ ఇండియా ఎనర్జీ లిమిటెడ్.. టీజీ రెడ్‌కోతో ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 3,279 మెగావాట్ల విండ్ %-% సోలార్ హైబ్రిడ్ ప్రాజెక్ట్‌తోపాటు 1,650 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్ట్స్, 650 మెగావాట్ల గ్రౌండ్ మౌంటెడ్ సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

### బాబు డైరెక్షన్‌లోనేనా.

ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం కొలువుదీరగానే ఎకోరెన్ ఎనర్జీ సంస్థ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు జెట్ స్పీడ్‌తో ఆగమేఘాల మీద అనుమతులొచ్చాయి. శ్రీ సత్యసాయి అనంతపురం జిల్లాల్లో రూ.1,600 కోట్లకు పైగా పెట్టుబడులకు ఏపీ సర్కారు గ్రీన్ సిగ్నలిచ్చింది. ఈ కంపెనీ ప్రమోటర్ అయిన యెర్నేని లక్ష్మీప్రసాద్ డైరెక్టర్‌గా ఉన్న అనంతపూర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్‌కు కూడా ప్రభుత్వం రూ.970 కోట్ల పెట్టుబడులకు రెడ్‌కార్పెట్ పరిచింది. ఆ వెంటనే ఇదే సంస్థ రూ.27వేల కోట్లను పెట్టుబడి పెడతామని తెలంగాణకు వచ్చింది. వాస్తవానికి ఈ సంస్థ 2010లో ఏర్పాటైనట్టు తెలుస్తున్నది. ఇంత తక్కువ వ్యవధిలో అంత టర్నోవర్ ఎలా సాధించిందన్న దానిపై అనుమానాలొస్తున్నాయి. ఎకోరెన్ అనుబంధ సంస్థ అయిన బోరియాస్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మధ్య తలెత్తిన వివాదం సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ వద్దకు చేరింది. కర్ణాటకలోని బళ్లారిలో 175 మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్లను ఏర్పాటుచేసిన సంస్థ రూ.2.77కు యూనిట్ చొప్పున సరఫరా చేస్తామన్నది. 2020 డిసెంబర్ వరకు పూర్తిచేయాల్సి ఉండగా, నిర్మాణం పూర్తికాలేదు. దీంతో వివాదానికి దారితీసింది.

### పొలిటికల్ లింకుతోనేనా..

ఏకోరెన్ ఎనర్జీ ఇండియా సంస్థ వ్యవస్థాపకులైన యెర్నేని లక్ష్మీప్రసాద్ చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడైన లింగమనేని రమేశ్‌కు సమీప బంధువుట. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి ఏపీ సీఎం చంద్రబాబుకున్న పొలిటికల్ లింకులతోనే ఎకోరెన్ తెలంగాణలో పెట్టుబడులు పెడుతున్నదా? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. అంటే బాబు డైరెక్షన్‌లోనే ఈ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులు పెడుతున్నట్టు, తెలంగాణ సర్కారు బాబు డైరెక్షన్‌లోనే అనుమతులిచ్చినట్టు ప్రచారం జరుగుతున్నది. ఇటీవలి కాలంలో కొందరు రాజకీయ నేతలు తమ అవినీతి సొమ్మును కంపెనీల పేరుతో తరలిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఇటీవలే ఉర్సా క్లస్టర్స్ పెట్టుబడుల వ్యవహారం అటు ఏపీలో ఇటు తెలంగాణలో దుమారం రేపుతున్న తరుణంలో అందరి దృష్టి ఎకోరెన్ కంపెనీపై పడింది. ఈ కంపెనీకి అంత పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టే సత్తా ఉందా.. లేక ఈ 27వేల కోట్ల పెట్టుబడుల తెర వెనుక ఎవరైనా ఉన్నారా అన్న చర్చలు నడుస్తున్నాయి.

### అన్ని పరిశీలించే ఎంవోయూ కుదుర్చుకున్నాం

ఎకోరెన్ సంస్థ గత చరిత్ర, టర్నోవర్‌లను పరిశీలంచే ఎంఓయూ కుదుర్చుకున్నాం. అన్ని కోణాల్లో పరిశీలించాం. ఈ కంపెనీలకు కొత్తగా ఎలాంటి రాయితీలివ్వడం లేదు. గ్రీన్ ఎనర్జీ పాలసీలో ప్రకటించిన రాయితీలే వర్తిస్తాయి. స్థలాలను ఆయా కంపెనీలే సేకరించుకోవాలి. ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు నీటిపారుదల శాఖ అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది.

# కల్తీ పెట్రోల్, డీజిల్‌ను చెక్ చేయడం ఎలా? వాహనానికి ప్రమాదం ఏంటి?



అనేక ఇంధన బంకులలో లాభాల కోసం పెట్రోల్, డీజిల్‌ను కల్తీ చేస్తున్నారు. దీనివల్ల వినియోగదారులకు నష్టం వాటిల్లుతోంది. ఇంధన కేంద్రాలు చౌకైన, సులభంగా లభించే ద్రవాన్ని కలిపి పెట్రోల్, డీజిల్ పరిమాణాన్ని పెంచుతాయి. దీనితో పాటు. ఈ రోజుల్లో చాలా బంకుల్లో పెట్రోల్, డీజిల్ కల్తీ జరుగుతుంది. కల్తీపై వాహనదారులు ఆందోళనకు దిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఏదైనా వాహనం ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడానికి అనేక విషయాలను జాగ్రత్తగా చూసుకోవాలి. వీటిలో ఒకటి పెట్రోల్-డీజిల్. వాహనాలు పెట్రోల్, డీజిల్ శక్తితో మాత్రమే నడుస్తాయి. అందువల్ల మీరు మీ కారులో పెట్రోల్-డీజిల్ నింపినప్పుడల్లా మీరు కొన్ని విషయాలను తనిఖీ చేయడం ముఖ్యం. ఎందుకంటే పెట్రోల్, డీజిల్‌లో కల్తీ కేసులు చాలా వెలుగులోకి వచ్చాయి. మీరు మీ కారులో కల్తీ పెట్రోల్-డీజిల్ ఉపయోగిస్తే, ఇంజిన్ జీవితకాలం తగ్గిపోతుంది. ఇతర భాగాలు కూడా ప్రతికూలంగా ప్రభావితమవుతాయి. అందువల్ల ఇంధన బంకులో పెట్రోల్-డీజిల్ నింపేటప్పుడు కొన్ని విషయాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యమంటున్నారు టెక్ నిపుణులు. అనేక ఇంధన బంకులలో లాభాల కోసం పెట్రోల్, డీజిల్‌ను కల్తీ చేస్తున్నారు. దీనివల్ల వినియోగదారులకు నష్టం వాటిల్లుతోంది. ఇంధన కేంద్రాలు చౌకైన, సులభంగా లభించే ద్రవాన్ని కలిపి పెట్రోల్, డీజిల్ పరిమాణాన్ని పెంచుతాయి.

### పెట్రోల్లో ఏం కలుపుతారు?

సాధారణంగా నాఫ్తాను పెట్రోల్‌లో కలుపుతారు. నాఫ్తా ఒక పెట్రోకెమికల్, పెట్రోల్ లాగా కనిపిస్తుంది. అయితే, దాని ధర తక్కువగా ఉంటుంది. అందుకే దానిని పెట్రోల్‌లో కలిపి అమ్ముతారు. ఇది కాకుండా కిరోసిన్ నూనెను కూడా పెట్రోల్‌లో కలిపి అమ్ముతారు. ద్రావకాలు, పారిశ్రామిక ఆల్కహాల్ కూడా పెట్రోల్‌లో కలుపుతారు. ఇవన్నీ పెట్రోల్‌లో కలుపుతారు. మీరు మీ కారులో ఈ రకమైన పెట్రోల్ నింపితే అది ఇంజిన్‌పై చెడు ప్రభావాన్ని చూపుతుంది. దాని పనితీరు కూడా క్షీణిస్తుంది.

### డీజిల్‌లో ఏది కల్తీ అవుతుంది?

డీజిల్‌లో కూడా కిరోసిన్ నూనె కలుపుతారు. దీనితో పాటు తేలికపాటి హైడ్రోకార్బన్లు, పామాయిల్ లేదా వెజిటబుల్ ఆయిల్ వంటి పదార్థాలను కూడా డీజిల్‌లో కలుపుతారు. ఇది ఇంజిన్‌పై చెడు ప్రభావాన్ని చూపుతుంది.

### వాహనాలకు కల్తీ పెట్రోల్, డీజిల్ వల్ల కలిగే సమస్యలు ఏమిటి?

వాహనం మైలేజ్ తగ్గుతుంది.
ఇంజిన్ కుదుపులకు గురవుతుంది.
వాహనం స్టార్ట్ అవ్వదు.
ఇంజిన్‌లో కార్బన్ పేరుకుపోవడం ప్రారంభమవుతుంది.
ఇంజిన్ జీవితకాలం తగ్గడం ప్రారంభమవుతుంది.
వాహనం అకస్మాత్తుగా ఆగిపోతుంది.
సైలెన్సర్, స్పార్క్ ప్లగ్ దెబ్బతింటాయి.
వాహనం పికప్ తగ్గుతుంది.
ఇంధనం నింపేటప్పుడు ఈ విషయాలను గుర్తుంచుకోండి:

ఎల్లప్పుడూ గుర్తింపు పొందిన ఇంధన స్టేషన్ నుండి మాత్రమే పెట్రోల్ లేదా డీజిల్ వేసుకోండి. ఇంధనం నింపే ముందు మీటర్‌ను తనిఖీ చేయండి. ప్రిస్క్రిప్షన్ తీసుకోకుండా వెళ్లవద్దు.

పెట్రోల్, డీజిల్ సాంద్రతను ఎలా తనిఖీ చేయాలి?

శుభ్రమైన కంటైనర్‌లో ఇంధనాన్ని పోయాలి.

పెట్రోల్-డీజిల్ నమూనాలో హైడ్రోమీటర్‌ను చొప్పించండి.

పెట్రోల్ సాంద్రత 730 నుండి 800 మధ్య ఉంటుంది. అటువంటి ఇంధనాన్ని స్వచ్ఛమైనదిగా పరిగణిస్తారు.

డిస్నీటి సాంద్రత 730 కంటే తక్కువ, 800 కంటే ఎక్కువ ఉంటే, అటువంటి ఇంధనం కల్తీ కావచ్చు.

డీజిల్ సాంద్రత 830 నుండి 900 మధ్య ఉంటుంది.

### సర్వీస్ ఖర్చు పెరుగుతుంది:

కల్తీ పెట్రోల్, డీజిల్ కారు ఇంజిన్, ఇంధన వ్యవస్థకు నష్టం కలిగిస్తాయి. వాహనం పనితీరు క్షీణించడమే కాకుండా, ఇంజిన్ జీవితకాలం కూడా తగ్గుతుంది. అటువంటి పరిస్థితిలో వాహనాన్ని సర్వీసింగ్ చేయడానికి అయ్యే ఖర్చు పెరుగుతుంది. ఎందుకంటే మీరు ఈ పనిని మళ్లీ మళ్లీ చేయాల్సి ఉంటుంది.

# ఇంటి రీమోడలింగ్‌కు బ్యాంకు రుణం గమనించాల్సిన అంశాలు ఇవే..!



ప్రతి ఒక్కరి జీవితంలో సొంతింటికి ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. ఎంతో కష్టబడి, ప్రతి రూపాయికి కూడబెట్టి దాన్ని నిర్మించుకుని ఉంటారు. ఆ ఇంటిలో మీకు ఎన్నో తీపి గుర్తులు ఉంటాయి. పిల్లలు పుట్టడం, పెరగడం, వారి వివాహాలు.. ఇలా అనేక సందర్భాలకు ఇల్లు ప్రత్యక్ష సాక్షి అని చెప్పవచ్చు. అయితే మీరు కట్టుకున్న ఇల్లు కొంత కాలానికి పాతబడిపోతుంది. చుట్టు పక్కల మరిన్ని అందమైన భవనాలు వస్తాయి. దీంతో మీ ఇంటిని పునరుద్ధరించాల్సిన (రీ మోడలింగ్) చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. దీని కోసం పెట్టుబడిని సమకూర్చుకోవడానికి మీకు ఈ కింద తెలిపిన ఆర్థిక ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. ఇంటిని పునరుద్ధరించడం అంటే కేవలం అందాన్ని తీసుకురావడమే కాదు. దాన్ని విలువను మరింత పెంచడం అని చెప్పవచ్చు. ఇంటికి మరమ్మతులు చేయడం, కొత్త ఫ్లోరింగ్ వేయడం, మరుగుదొడ్లు పెంచడం, పైన అంతస్తు వేయడం, కుటుంబ సభ్యుల అవసరాలకు అనుగుణంగా గదులను విస్తరించడం.. ఇలా అనేక పనులు చేయవచ్చు. కొత్త ఇంటిని నిర్మించుకున్నప్పుడు ఇచ్చే రుణాల మాదిరిగానే, ఇంటి పునరుద్ధరణకు కూడా బ్యాంకులు రుణాలు అందజేస్తాయి. వాటిని ఈ కింద తెలిపిన విధానాల్లో పొందవచ్చు.

### బ్యాంకు రుణాలు

ఇంటి మరమ్మతులు, పునరుద్ధరణ పనుల కోసం వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ప్రత్యేక రుణాలను అందజేస్తాయి. సాధారణ వడ్డీ రేట్లు, నెలవారీ వాయిదా పద్ధతుల్లో ఇవి అందుబాటులో ఉంటాయి. వీటిని తీసుకుని ఇంటిని బాగుచేయించుకోవచ్చు.

### వ్యక్తిగత రుణాలు

కొందరు వ్యక్తిగత రుణాల కోసం బ్యాంకులకు దరఖాస్తు చేసుకుంటారు. వాటితో ఇంటికి మరమ్మతులు చేయించుకుంటారు. వీటిని ఎలాంటి పూచీకత్తు లేకుండా చాలా సులభంగా పొందవచ్చు. అయితే ఇంటి మరమ్మతు రుణాలతో పోల్చితే వీటికి వడ్డీ రేట్లు అధికంగా ఉంటాయి.

### ఆస్తిపై రుణం (ఎల్‌ఏపీ)

ఆస్తిపై రుణం తీసుకుని, ఆ సొమ్ములను మరమ్మతుల కోసం వినియోగించవచ్చు. వీటిని ఎల్‌ఏపీ రుణాలు అంటారు. వ్యక్తిగత రుణాలలో పోల్చితే వీటికి తక్కువ వడ్డీపై పెద్ద మొత్తంలో రుణాలను అందజేస్తారు. ఇప్పటికే హౌసింగ్ రుణం ఉంటే, మీరు టాప్ అప్ రుణం పొందవచ్చు. దీన్ని మీ ఇంటి పునరుద్ధరణతో సహా వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవచ్చు.

### పరిశీలించాల్సిన అంశాలు

రుణం తీసుకునే ముందు రుణ గ్రహీతలు కొన్ని అంశాలను పరిశీలించాలి. వాటిని గమనించి రుణం తీసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

ముందుగా ఇంటి పునరుద్ధరణ ప్రాజెక్టు ఖర్చును అంచనా వేయాలి. ఏఏ ప్రాంతాలను మార్పు చేయాలో గమనించి, బడ్జెట్ కు ప్రాధాన్యం ఇవ్వాలి.

వాస్తవంగా ఆ మార్పులకు ఎంత ఖర్చువుతుందో కచ్చితంగా అంచనా వేయాలి. అవసరమైతే అదనపు ఖర్చులను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

రుణదాతలు అందించే రుణాలకు సంబంధించిన వడ్డీరేట్లను తెలుసుకోవాలి. రుణ నిబంధనలు, ప్రాసెసింగ్ ఫీజులు, కస్టమర్ సేవ తదితర అంశాలను పరిగణించండి. మీకు అనుకూలంగా ఉండే రుణదాతను ఎంపిక చేసుకోండి.

రుణదాత నిర్దేశించిన అర్హతా ప్రమాణాలను తెలుసుకోండి. వాటిలో మీ ఆదాయం, క్రెడిట్ స్కోర్, ఉద్యోగ స్థితి, ఆస్తి తదితర అంశాలు ఉండవచ్చు.

రుణ ఒప్పందం, నిబంధనలు, షరతులను పూర్తిగా తెలుసుకోవాలి. వడ్డీ రేట్లు, తిరిగి చెల్లించే షెడ్యూల్, ముందస్తు చెల్లింపు జరిమానాలు, అదనపు చార్జీలను గమనించాలి.

# అందుకే సినిమాలకు దూరమయ్యాను: రంభ



కుటుంబం ప్రోత్సాహం వల్లే తిరిగి సినిమాల్లోకి రావాలని నిర్ణయించుకున్నట్లు రంభ తెలిపారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో నటనకు విరామం తీసుకోవడం గురించి మాట్లాడారు. ఇంటర్నెట్ డెస్క్: 1990ల్లో స్టార్ హీరోల సరసన నటించి మెప్పించారు నటి రంభ . ఈ హీరోయిన్ సినిమాలకు దూరమై 15 ఏళ్లు గడిచాయి. ప్రస్తుతం ఓ టీవీ రియాలిటీ షోకు న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. వివాహం అనంతరం కెనడాలో స్థిరపడినట్లు వెల్లడించారు. ఇప్పుడు మళ్లీ తెరపై కనిపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.

### నా కుటుంబం వల్లే రీఎంట్రీ..

నా పిల్లలకు ఒక వయసు వచ్చేవరకూ తల్లిగా పూర్తి బాధ్యత తీసుకున్నాను. వారిని దగ్గరుండి చూసుకున్నాను. ఇప్పుడు మా బాబుకు 6 ఏళ్లు. కుమార్తెలకు 14, 10 ఏళ్లు. వాళ్లు ఇప్పుడు ఎవరిపైనా ఆధారపడకుండా పనులు చేసుకుంటున్నారు. వాళ్లను చూసుకోవడం కోసమే నేను ఇన్నేళ్లు సినిమాలకు దూరమయ్యాను. కానీ, నాకు సినిమాలపై ఉన్న ఆసక్తి నా భర్తకు తెలుసు. ఆయన ప్రోత్సాహంతోనే ఈ షోకు న్యాయనిర్ణేతగా వ్యవహరించేందుకు అంగీకరించాను. ఈ షో కోసం నన్ను సంప్రదించినప్పుడు ఇందులో భాగం కావాలా, వద్దా అని ఆలోచించాను. నా కుటుంబం నన్ను పోత్సహించింది.

### ఏప్రిల్ చివరి వారం అలరించే చిత్రాలు.. ఆకట్టుకునే వెబ్‌సిరీస్‌లు

### ఎంతో భయపడ్డాను..

మొదటిసారి ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఎలా భయపడ్డానో ఇటీవల ఈ కార్యక్రమం కోసం డ్యాన్స్ వేసినప్పుడు అంతే భయపడ్డాను. వ్యాన్‌లో నుంచి కిందకు రావడానికి కూడా సంకోచించాను. కానీ, ఒక్కసారి స్టేజ్ మీద డ్యాన్స్ వేశాక అందరి చప్పట్లు నాలో భయాన్ని పోగొట్టాయి. 30 ఏళ్ల క్రితం మేజిక్ మరోసారి రిపీట్ అయిందన్నారు.

### నటన నా రక్తంలోనే ఉంది..

ఇటీవల ఒక ప్రారంభోత్సవానికి వచ్చాను. అక్కడి జనాలు నాపై ఎంతో ఆదరణ చూపారు. వారు నన్ను ఆదరించిన తీరు చూసిన తర్వాత నాకు సినిమాలపై మరోసారి ఆసక్తి కలిగింది. 15 ఏళ్లు దూరమైనప్పటికీ నటన నా రక్తంలోనే ఉంది. నాతో పాటు ఇండస్ట్రీకి వచ్చిన ఎంతోమంది నేటికీ నటిస్తూనే ఉన్నారు. అందుకే నేను కూడా మరోసారి వెండితెరపై కనిపించాలని నిర్ణయించుకున్నాను.

# భార్యలకి రోగాలు వస్తే, విడాకులు ఇస్తున్న భర్తలు..



నాగచైతన్య, సమంతలు ప్రేమించి పెళ్లి చేసుకొని టాలీవుడ్ బెస్ట్ పెయిర్స్‌లో ఒకరిగా నిలిచారు. ఎంతో అన్యోన్యంగా ఉండే ఈ జంట ఊహించని విధంగా కొన్ని సంవత్సరాలకే విడాకులు తీసుకున్నారు. నాగచైతన్య, సమంతలు ప్రేమించి పెళ్లి చేసుకొని టాలీవుడ్ బెస్ట్ పెయిర్స్‌లో ఒకరిగా నిలిచారు. ఎంతో అన్యోన్యంగా ఉండే ఈ జంట ఊహించని విధంగా కొన్ని సంవత్సరాలకే విడాకులు తీసుకున్నారు. ప్రస్తుతం ఎవరి జీవితాన్ని వారు కొనసాగిస్తున్నారు.అయితే విడాకుల ప్రకటన తర్వాత చై, సామ్ అభిమానులు రెండు వర్గాలుగా విడిపోయి.. సమంతది తప్పంటే.. లేదు లేదు నాగచైతన్యదే తప్పని సోషల్ మీడియా వేదికగా పెద్ద యుద్ధమే చేస్తున్నారు. ఒక్కోసారి సమంత.. నాగ చైతన్యది తప్పు అన్నట్టు ఇన్‌డైరెక్ట్ కామెంట్స్ చేసింది. తన సినిమాల విడుదల సమయంలో పరోక్షంగా విడాకులపై స్పందిస్తూ కామెంట్స్ చేస్తుంది. కాని నాగ చైతన్య ఎప్పుడు మాట్లాడింది లేదు. అయితే సమంత, నాగ చైతన్య విడాకులకి కారణం ఇప్పటి వరకు ఎవరికి తెలియదు. వీరిద్దరు విడిపోవడానికి ఖచ్చితమైన కారణాలు వెల్లడించకపోవడంతో అనేక ఊహాగానాలు నెట్టింట చక్కర్లు కొడుతూ ఉంటాయి. తాజాగా సమంత లైక్ వివాదం రగిల్చింది అనే చెప్పాలి. వైవాహిక బంధాలు విచ్ఛిన్నం కావడంపై వచ్చిన ఒక సోషల్‌మీడియా పోస్ట్‌ను సమంత లైక్ చేయడంతో ఇప్పుడు వారి విడాకుల విషయం హాట్ టాపిక్ అయింది. సమంత లైక్ చేసిన పోస్ట్ సారాంశం చూస్తే..అనారోగ్యంతో ఉన్న భార్యను వదిలించుకోవడానికే భర్తలు మొగ్గు చూపుతున్నారనేది ఆ పోస్ట్ కాన్సెప్ట్. జీవిత భాగస్వామి తీవ్ర అనారోగ్యానికి గురైతే, ఆ భర్త భార్యను వదిలేయడానికి ఇష్టపడుతున్నాడు. అయితే, మహిళలు మాత్రం భర్త ఆరోగ్యం బాగోకపోయినా అతడిని విడిచిపెట్టాలని ఏ మాత్రం అనుకోవడం లేదు. సర్వే ప్రకారం కూడా ఇది రుజువైంది. భార్యతో ఎమోషనల్ అటాచ్‌మెంట్ లేకపోవడం వల్లే భర్త ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నాడని సర్వేలో తెలియజేయగా, ఆ పోస్ట్ ని సమంత లైక్ చేయడంతో సోషల్ మీడియాలో వారి విడాకుల విషయం చర్చనీయాంశం అయింది. కొందరు నెటిజన్స్.. సమంతకి మయోసైటిస్ అని తెలియడం వల్లనే నాగ చైతన్య విడాకులు ఇచ్చాడని, సమంత ఇప్పుడు దానిని ఇలా ఇన్‌డైరెక్ట్‌గా తెలిపిందని కామెంట్ చేస్తున్నారు.

# సమంత అంత మాట అనేసింది ఏంటి..



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. చూడ చక్కని అందం, ఆకట్టుకునే అభినయంతో స్టార్ హీరోయిన్‌గా మారింది. మొన్నటి వరకు కేవలం సౌత్ ఇండస్ట్రీ కి మాత్రమే పరిమితమైన ఈ అమ్మడు ఇప్పుడు పాన్ ఇండియా లెవెల్ లో కూడా సత్తా చాటుతుంది అవి చూస్తుంటే సిగ్గేస్తుందంటూ కామెంట్ టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. చూడ చక్కని అందం, ఆకట్టుకునే అభినయంతో స్టార్ హీరోయిన్‌గా మారింది. మొన్నటి వరకు కేవలం సౌత్ ఇండస్ట్రీ కి మాత్రమే పరిమితమైన ఈ అమ్మడు ఇప్పుడు పాన్ ఇండియా లెవెల్ లో కూడా సత్తా చాటుతుంది. తన జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన వాటన్నింటిని ఎదుర్కొంటూ ముందుకు సాగుతుంది. సమంత ఇప్పుడు నిర్మాతగా మారి 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' అనే బ్యానర్ ని స్థాపించింది. ఈ బ్యానర్ పై ఆమె కొత్త వాళ్ళతో శుభమ్ అనే చిత్రం చేస్తుంది.మే 9న విడుదల కానున్న ఈ చిత్రానికి సంబంధించి సమంత జోరుగా ప్రమోషన్ కార్యక్రమాలు చేస్తుంది. చిత్ర ప్రమోషన్‌లో భాగంగా సమంత రీసెంట్‌గా నెల్లూరు లోని %బాఎ% గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్‌లో నిర్వహించిన ఒక ఈవెంట్ లో పాల్గొంది. హీరోయిన్ గా తన కెరీర్ స్టార్ట్ చేసినప్పుడు నటన గురించి పెద్దగా తెలియదని, తాను నటించిన మొదటి రెండు సినిమాలు ఇప్పుడు చూస్తే సిగ్గుగా అనిపిస్తూ ఉంటుందని సమంత పేర్కొంది. ఆ సినిమాలలో సమంత అంత దారుణంగా ఉంటుందని, వాటిని చూసినప్పుడల్లా నేను ఇంకా బాగా యాక్ట్ చేస్తే బాగుండు అని అనిపిస్తూ ఉంటుంది అని సమంత స్పష్టం చేసింది. శుభమ్ చిత్రం లో అందరూ కొత్తవాళ్లే నటించారు. కానీ సినిమా చూస్తున్నంతసేపు వాళ్ళు కొత్త నటీనటులుగా ఏ మాత్రం అనిపించరు. వారి నటన నన్ను చాలా ఆకట్టుకుంది. ఎంతో అద్భుతంగా సినిమా ఉంటుంది. అందరి మనస్సులని హత్తుకునేలా ఈ చిత్రం ఉంటుంది. ఇందులో నటించిన నటీనటులు భవిష్యత్‌లో పెద్ద రేంజ్‌కి వెళతారు అని నేను రాసిస్తాను అంటూ సమంత జోస్యం చెప్పింది. ప్రస్తుతం సమంత చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారాయి. ఇక ఇదిలా ఉంటే ప్రవీణ్ కండ్రేగుల అనే నూతన దర్శకుడు శుభం చిత్రంతో ఇండస్ట్రీ కి పరిచయం కాబోతున్నాడు. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పెరి, శ్రీయా వంటి వారు ఈ చిత్రంలో ప్రధాన పాత్ర పోషించారు. ఇందులో నటీనటులతో పాటు సాంకేతిక నిపుణులు కూడా కొత్తవారే. టాలెంట్ ఉన్న వారిని సమంత ప్రోత్సహిస్తుండడం గొప్ప విషయం. జీవితంలో ఎదురయ్యే ఛాలెంజెస్ ను ఎదుర్కోవడం తనకు ఇష్టమని, అందుకే తాను నిర్మాతగా మారినట్టు సమంత పేర్కొంది.

# శివశక్తిగా తమన్నా మేజిక్ చేసిందా?




ఓదెల రైల్వేస్టేషన్‌కు సీక్వెల్‌గా రూపొందిన మరో సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'ఓదెల2'. సంపత్ నంది కథ అందించటం, తమన్నా కీలక పాత్ర పోషించడంతో ఈ సినిమాపై అంచనాలు పెరిగాయి. మరి ఈ మూవీ ఎలా ఉంది? ఎలాంటి థ్రిల్ పంచింది.

చిత్రం: ఓదెల2బీ నటీనటులు: తమన్నా, హెబ్బాపటేల్, వశిష్ఠ ఎన్.సింహా, మురళీ శర్మ, శరత్ లోహితాశ్వ, యువ, నాగ మహేశ్ తదితరులుబీ సంగీతం: బి.అజనీశ్ లోకనాథ్‌బీ సినిమాటోగ్రఫీ: సౌందరరాజన్‌బీ ఎడిటింగ్: అవినాశ్‌బీ నిర్మాత: డి. మధుబీ రచన: సంపత్ నందిబీ దర్శకత్వం: అశోక్ తేజబీ విడుదల: 17-04-2025 ఓటీటీలో విడుదలై మంచి ఆదరణ దక్కించుకున్న సినిమా 'ఓదెల రైల్వేస్టేషన్'. క్రైమ్ థ్రిల్లర్‌గా ముస్తాబైన ఈ చిత్రానికి కొనసాగింపుగా ఇప్పుడు సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్ నేపథ్యంతో 'ఓదెల 2'ను తీసుకొచ్చారు దర్శక, రచయిత సంపత్ నంది. తమన్నా కీలక పాత్ర పోషించిన ఈ చిత్రం ఎలాంటి అనుభూతి అందించింది? తొలి భాగంలాగే హిట్టు మాట వినిపించిందా?

### కథేంటంటే...

ఇది ఓదెల గ్రామంలో జరిగే కథ. ఆ ఊరిలో కొత్తగా పెళ్లైన అమ్మాయిల్ని అత్యాచారం చేసి చంపుతున్న తిరుపతి (వశిష్ఠ ఎన్ సింహా)ని అతని భార్య రాధ (హెబ్బా పటేల్) నరికి చంపి జైలుకు వెళ్తుంది. తిరుపతి పీడ విరగడైందని ప్రజలు ఆనందపడేలోపు అతని ఆత్మ.. ప్రేతాత్మగా మారి ఊరి ప్రజలపై పగ తీర్చుకోవడం మొదలు పెడుతుంది. ఊరిలో రెండు పెళ్లిళ్లు జరగ్గా.. తిరుపతి ప్రేతాత్మ వేరొకరి శరీరంలోకి ప్రవేశించి, ఆ నవ వధువుల్ని అత్యాచారం చేసి చంపేస్తుంది. దీంతో తిరుపతి భయంకర దుష్టశక్తిగా మారాడన్న విషయం ఓదెల వాసులకు తెలుస్తుంది. మరి ఆ తర్వాత ఏమైంది? తిరుపతి ప్రేతాత్మ ఓదెలలో ఇంకెన్ని ప్రాణాలు బలి తీసుకుంది? ఓదెలను కాపాడటానికి వచ్చిన నాగ సాధువు భైరవి (తమన్నా)కి.. తిరుపతి ప్రేతాత్మకు మధ్య ఎలాంటి పోరు నడిచింది?అన్నది చిత్ర కథ.

### ఎలా సాగిందంటే..

ఓదెల తొలి భాగం కథ ఎక్కడైతే ముగిసిందో.. అక్కడి నుంచే ఈ సీక్వెల్ కథ మొదలవుతుంది. అయితే అది పూర్తిగా క్రైమ్ థ్రిల్లర్ సినిమాగా సాగితే.. ఇది మాత్రం ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్‌గా ముస్తాబైంది. టీజర్, ట్రైలర్లు చూసినప్పుడే ఇది ఓ ప్రేతాత్మకు.. పరమాత్మకూ మధ్య జరిగే యుద్ధమని ప్రేక్షకులకు ఓ స్పష్టత వచ్చేసింది. నిజానికి ఈ లైన్ విన్నప్పుడు కథలో 'అరుంధతి' ఛాయలు.. కథానాయిక క్యారెక్టరైజేషన్ విషయంలో 'అఖండ' చిత్రం గుర్తు రాక మానవు. దర్శకుడు సంపత్ కథను రాసిన తీరు.. తెరపైకి తీసుకొచ్చిన విధానం చూస్తే ఈ రెండు హిట్ సినిమాల్ని మిక్సీలో వేసి బయటకు తీశాడేమో అన్న ఫీలింగే కలుగుతుంది. 'ఓదెల'లో తిరుపతి తలను పట్టుకుని రాధ పోలీస్‌స్టేషన్‌కు రావడంతో కథ మొదలవుతుంది. అచ్చం అలాగే ఈ రెండో భాగంలో రాధ తలను ఓ చిన్నపాప పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చే విజువల్‌తో ఆసక్తికరంగా మొదలవుతుంది. అక్కడి నుంచి ప్రేక్షకుల్ని కథలో వెనక్కి తీసుకెళ్లాడు దర్శకుడు. రాధ జైలుకు వెళ్లాక తిరుపతి శవానికి ఊరి ప్రజలు సమాధి శిక్ష విధించడం.. కట్ చేస్తే ఆ వెంటనే అతను ప్రేతాత్మగా పురుడు పోసుకోవడం.. సమాధి నుంచి బయటకొచ్చి నవవధువును అత్యాచారం చేసి హత్య చేయడం.. ఎలిమెంట్స్ అన్నీ థ్రిల్లింగ్‌గానే ఉంటాయి. కానీ, ఆ తర్వాత నుంచే కథంతా రొటీన్‌గా మారిపోతుంది. తిరుపతి ఆత్మ పదే పదే ఒకే రీతిలో సమాధిలో నుంచి బయటకొచ్చే తీరు.. నవవధువుల్ని బలి తీసుకునే విధానం అంతా రిపీట్ మోడ్‌లో చూస్తున్నట్లే ఉంటుంది. సన్నివేశాల్లో పెద్దగా కొత్తదనమూ కనిపించదు. ఇలా విరామ సన్నివేశాల వరకు కథనమంతా ఊహలకు తగ్గట్లుగానే సాగిపోతూ ఉంటుంది. సరిగ్గా విరామానికి ముందు భైరవి పాత్రను కథలోకి తీసుకొచ్చారు దర్శకుడు. దీనికోసం ఆవుల్ని కాపాడే యాక్షన్ సీక్వెన్స్‌తో ఆమెకు ఓ ఎలివేషన్‌ను ఏర్పాటు చేశారు. ఇక ద్వితీయార్ధం పూర్తిగా భైరవి తిరుపతి ప్రేతాత్మ నేపథ్యంలో సాగుతుంది. కానీ, వీళ్లిద్దరి మధ్య జరిగే పోరులో బలమైన సంఘర్షణ కనిపించదు. 'అరుంధతి'లో పశుపతి భీకర ప్రేతాత్మగా మారడానికి బలమైన బ్యాక్‌స్టోరీ ఉంటుంది. కానీ, దీంట్లో తిరుపతి అంతటి స్థాయి భీకర ప్రేతాత్మగా మారడాన్ని కన్విన్సింగా చూపించలేకపోయారు. అలాగే భైరవిగా తమన్నా పాత్రకు ఇచ్చిన ఎలివేషన్‌కు.. ఆ తర్వాత తిరుపతి ప్రేతాత్మతో జరిగే పోరులో ఆమె తలపడే విధానానికి అసలే మాత్రం పొంతన ఉండదు. ఓ మామూలు ప్రేతాత్మ ముందు శివశక్తి అయిన ఆమె పదే పదే నిలువలేకపోవడమన్నది సగటు ప్రేక్షకుడికి రుచించదు. ప్రీక్లైమాక్స్‌లో 'అరుంధతి' ఛాయలు కనిపిస్తాయి. పతాక సన్నివేశాల్లో భైరవి, తిరుపతి ప్రేతాత్మ మధ్య జరిగే ఓ భీకర పోరు, మాస్ మూమెంట్స్ ప్రేక్షకుల్ని కాస్త మెప్పిస్తాయి. చివరిలో ట్విస్ట్ ఇచ్చి మూడో భాగానికి బాటలు వేశాడు దర్శకుడు.

### ఎవరెలా చేశారంటే..

నాగసాధువుగా భైరవి పాత్రలో తమన్నా కనిపించిన తీరు ఆకట్టుకుంది. ముఖ్యంగా ఆమె గెటప్ చక్కగా కుదిరింది. కానీ, ఆ పాత్రకు తగ్గ గాంభీర్యం.. హీరోయిజం తన నటనలో కనిపించలేదు. పైగా ఆమె పాత్ర పూర్తిగా ద్వితీయార్ధానికే పరిమితమవ్వడం ప్రేక్షకుల్ని ఒకింత అసంతృప్తికి గురి చేస్తుంది. అయితే పతాక ఘట్టాల్లో ఆమె నటన కట్టిపడేస్తుంది. ఇక ప్రధాన ప్రతినాయకుడిగా తిరుపతి పాత్రలో వశిష్ఠ మరోసారి అలరించాడు. తను తెరపై కనిపించేది తక్కువ సేపే అయినా గంభీరమైన గొంతుతో ఆద్యంతం తన ప్రభావాన్ని చూపించాడు. రాధగా హెబ్బా పటేల్‌కు ఈ కథలో అంత ప్రాధాన్యమేమీ లేదు. మురళీ శర్మ, నాగ మహేశ్, శరత్ లోహితాశ్వ తదితరుల పాత్రలన్నీ పరిధి మేరకు ఉంటాయి. సంపత్ నంది రాసుకున్న కథలో బలమైన ఎలిమెంట్ లేదు. దర్శకుడు అశోక్ తనవంతు ప్రయత్నం బాగానే చేశాడు. గ్రాఫిక్స్ ఆకట్టుకుంటాయి. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం, సౌందర్ రాజన్ ఛాయాగ్రహణం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ. నిర్మాణ విలువలు కథకు తగ్గట్లుగా ఉన్నాయి.


# లోకల్ ట్రైన్‌లో ఆ హీరోయిన్‌కి చేదు అనుభవం..





సినీ సెలబ్రిటీలు కూడా కొన్ని సార్లు విచిత్ర పరిస్థితులు ఎదుర్కొంటూ ఉంటారు. సోషల్ మీడియా ద్వారానో లేదంటే పలు ఇంటర్వ్యూలలోనో తమకి ఎదురైన చేదు అనుభవాల గురించి వివరిస్తూ ఉంటారు. నటి మాళవిక మోహనన్‌కి కూడా విచిత్ర పరిస్థితి ఎదురైందట. మాళవిక మోహన్ హిందీ, కన్నడతో సహా పలు భాషల్లో నటించారు. సినీ సెలబ్రిటీలు కూడా కొన్ని సార్లు విచిత్ర పరిస్థితులు ఎదుర్కొంటూ ఉంటారు. సోషల్ మీడియా ద్వారానో లేదంటే పలు ఇంటర్వ్యూలలోనో తమకి ఎదురైన చేదు అనుభవాల గురించి వివరిస్తూ ఉంటారు. నటి మాళవిక మోహనన్‌కి కూడా విచిత్ర పరిస్థితి ఎదురైందట. మాళవిక మోహన్ హిందీ, కన్నడతో సహా పలు భాషల్లో నటించారు. ముంబైలో పుట్టి పెరిగిన మాళవిక మోహన్, దక్షిణ భారతంలోనే ఎక్కువ అవకాశాలు పొందారు. ఇటీవల ఈ అమ్మడు హాట్ కామెంట్స్ చేస్తూ వార్తలలో నిలుస్తూ ఉన్నారు. ఓ ఇంటర్వ్యూలో దక్షిణ భారత సినిమా దర్శక నిర్మాతల ఆసక్తి గురించి మాట్లాడుతూ వారు నాభిపై ఎక్కువ ఫోకస్ పెడతారని, నాభిని జూమ్ చేసి చూపిస్తారని, క్లోజప్ షాట్‌లు తీస్తారని అది చాలా ఇబ్బందిగా ఉంటుందని పేర్కొంది. అలానే తనతో, తన స్నేహితులతో ఇబ్బందికరంగా ప్రవర్తించడం గురించి ఓపెన్ అయింది. ముంబయిలో ఓ రోజు రాత్రి నా స్నేహితులతో కలిసి లోకల్ ట్రైన్‌లో జర్నీ చేస్తుండగా, ఆ సమయంలో మేము కాకుండా ఆ కంపార్ట్‌మెంట్‌లో ఎవరు లేరు ..ఆ టైంలో ఓ వ్యక్తి అందులోకి వచ్చేందుకు యత్నించాడు. కంపార్ట్‌మెంట్ వద్ద ఉన్న గ్లాస్ డోర్ నుంచి తొంగిచూస్తూ ముద్దిస్తావా అంటూ సైగలు చేయడంతో నేను, నా ఫ్రెండ్స్ భయపడ్డాం. మాకు ఏం చేయాలో అర్థం కాక వణికిపోయాం. దాదాపు 10 నిమిషాల తర్వాత వేరే స్టేషన్ రాగానే అక్కడ కొంతమంది ప్రయాణికులు మా కంపార్ట్‌మెంట్‌లో ఎక్కారు. అప్పుడు మేము ఊపిరి పీల్చుకున్నాం అని మాళవిక చెప్పుకొచ్చింది. 21 ఏళ్లకే హీరోయిన్‌గా కెరీర్ మొదలు పెట్టిన తాను ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో లుక్స్ పరంగా విమర్శలు ఎదుర్కొన్నట్లు చెప్పుకొచ్చింది. తన తొలి సినిమా రిలీజ్ అయ్యాక చాలా సన్నగా ఉన్నానని ఎంతో మంది ట్రోల్ చేశారట. 'ఫస్ట్ సినిమా తర్వాత నా శరీరాకృతి ఎంతో మారింది. కొంచెం బొద్దుగా మారిన తర్వాత కూడా విమర్శించారు. దక్షిణాది చిత్రాల్లో కనిపించాలంటే అమ్మాయి కాస్త బొద్దుగా ఉండాలి. హీరోయిన్స్ బొడ్డు మీదే ఎక్కువగా ఫోకస్ పెడతారు అంటూ కామెంట్స్ చేసింది.. హీరోయిన్స్ కూడా బొడ్డు కనిపించేలా దిగిన ఫొటోలని సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటారు అంటూ మాళవిక కామెంట్స్ చేసింది. మాళవిక ప్రభాస్ లేటెస్ట్ మూవీ 'ది రాజాసాబ్'తో తెలుగులోకి ఎంట్రీ ఇస్తున్నారు.

# ఈటీవీ విన్' ఈ వారం కథ: 'వెండి పట్టీలు' ఆకట్టుకుందా?



బాలాదిత్య, లతా రెడ్డి, బేబీ జైత్ర వరేణ్య ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'వెండి పట్టీలు'. 'ఈటీవీ విన్' కథాసుధ సిరీస్‌లో భాగంగా వచ్చిన ఈ కథేంటంటే? ప్రముఖ ఓటీటీ 'ఈటీవీ విన్' కథాసుధ సిరీస్‌లో భాగంగా ప్రతి ఆదివారం ఓ కథ ప్రేక్షకుల ముందుకొస్తున్న సంగతి తెలిసిందే. అలా ఈవారం వచ్చిన స్టోరీ 'వెండి పట్టీలు' . బాలాదిత్య , లతా రెడ్డి, బేబీ జైత్ర వరేణ్య ప్రధాన పాత్రల్లో సతీశ్ వేగేశ్న తెరకెక్కించారు. మరి, 'వెండి పట్టీలు' ద్వారా ఏం చెప్పారు? వీరబాబు (బాలాదిత్య) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంటాడు. భార్య సీత (లతా రెడ్డి), కుమార్తె బుజ్జమ్మ (బేబీ జైత్ర). ఓ రోజు ఆడుకుంటూ స్నేహితురాలి కాలి పట్టీలను ఆసక్తిగా చూస్తుంది బుజ్జమ్మ. 'ఒక్కసారి పెట్టుకుని ఇచ్చేస్తా' అని బుజ్జమ్మ అడగ్గా ఆ చిన్నారి ఇవ్వదు. మీ నాన్నను కొనమని అడుగు అని చెబుతుంది. దీంతో, అలిగిన బుజ్జమ్మ ఇంటికొచ్చి.. 'వెండి పట్టీలు కావాలి నాన్నా' అంటూ జరిగిన విషయం చెబుతుంది. కొన్ని రోజుల్లోనే పంట చేతికొచ్చేస్తుందని, డబ్బు అందగానే కొంటానని మాటిస్తాడు. కానీ, అకాల వర్షంతో పంట తడిసిపోతుంది. పెట్టుబడి కూడా దక్కని దుస్థితి. మరి, ఆశతో అడిగిన బుజ్జమ్మకు వీరబాబు పట్టీలు కొనిచ్చాడా? కుమార్తె ఆనందం కోసం సీత ఏం చేసింది?

### ఫ్రీగా స్ట్రీమ్ అవుతున్న 'ఈటీవీ విన్' కథలు: 'లైఫ్ పార్ట్‌నర్', 'ఉత్తరం'

### నేపథ్యమేంటంటే?

బాల్యంలో ఏదైనా వస్తువు కొనివ్వమని అడిగితే అమ్మానాన్న వద్దనడం, మనం మారాం చేస్తే ఇక తప్పదన్నట్టు వారు కొనడం.. మధ్యతరగతి కుటుంబాల్లో ఇది సాధారణం. అయితే, ఆ సమయంలో తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి మనకు తెలియదు. మరి, పెద్దయ్యాక ఎప్పుడైనా వాళ్ల కష్టాన్ని గుర్తించామా? ఈ మట్టికథ 'వెంటీ పట్టీలు' చిన్ననాటి జ్ఞాపకాలు, మన కోసం పేరెంట్స్ పడిన కష్టాల్ని గుర్తుచేస్తుంది. ఈ కథలో.. తాను అడిగిన దాన్ని కొనివ్వగలిగే ఆర్థిక స్తోమత కుటుంబానికి ఉందా, లేదా? అన్న కోణంలో ఆలోచించే వయసులో బుజ్జమ్మ లేదు. 'చిన్న పిల్లే కదా! అయినా ఎవరో పెట్టుకున్న పట్టీలు చూసి కొనిమని అడిగితే కొనాలా?' అని రెండు దెబ్బలు కొట్టే మనస్తత్వం వీరబాబుది కాదు. అలాంటి వ్యక్తి తన గారాలపట్టీ పట్టీలు కోసం చేసే ప్రయత్నం, కుమార్తె చిరు నవ్వులు చూసేందుకు తల్లి చేసే త్యాగం హృదయాన్ని హత్తుకుంటాయి. వీరబాబు పాత్ర ద్వారా రైతన్నల సమస్యలు తెరపైకి తీసుకొచ్చారు. పంటపై ఆశలు పెట్టుకున్న రైతు అకాల వర్షం కారణంగా ఎంత బాధను అనుభవించాల్సి వస్తుందో కళ్లకు కట్టినట్టు చూపించారు. 'రైతే రాజు అంటారు కదా. అంటే నేను రాణి' అంటూ సీత పాత్ర చెప్పే మాట ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. బాలాదిత్య, లత, బేబీ జైత్ర నటన, పల్లెటూరి వాతావరణం, నేపథ్య సంగీతం విశేషంగా ఆకట్టుకుంటాయి. నిడివి: 34 నిమిషాలు. గత ఆదివారం విడుదలైన 'లవ్ యూ నానమ్మ' కథ కోసం క్లిక్ చేయండి..

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332